ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16
కడప
బుధవారం 16 ఆగస్టు 2017

అక్రమార్కుల చెట్ట'పట్టా'ల్..!

- వాగు, చెరువు, ప్రభుత్వ భూములకు పట్టాలు
- అసైన్డ్ కమిటీ ఆమోదం లేకుండా వందల ఎకరాలు స్వాహా
- కాశినాయన, అట్లూరు మండలాల్లో మహా భూమాయ

6 లో

ఇది మహా భూమాయ... రెండు మండలాల్లో దర్జాగా భూదోపిడీ సాగింది. అక్రమార్కులకు అధికారులు రాచబాటవేశారు. అప్పటి రెవిన్యూ అధికారుల జేబులంతా కాసులతో నిండాయి. కాశినాయన, అట్లూరు మండలాల్లో జరిగిన భూ అక్రమాలన్నీ రాజకీయం మాటున జరిగిన దుశ్చర్య. నేతల అండ చూసుకొని బద్వేలు నియోజకవర్గ పరిధిలోని కాశినాయన మండలం అక్కెంగుండ్ల కొండల్లో, అట్లూరు మండలంలో కొంత మంది భూ ఆక్రమణలకు పాల్పడ్డారు. అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడంతో భారీస్థాయిలో భూమిని ఆక్రమించుకొని హద్దులు ఏర్పరుచుకొని దర్జాగా పంటలు సాగు చేసుకుంటున్నారు.



అక్కెంగుండ్లలో ప్రభుత్వభూమిలో సాగులో ఉన్న దానిమ్మ



14 లో

నా కుమారుణ్ని ఆస్పత్రి చైర్మన్‌గా చేసి తీరుతా

మంత్రి ఆదినారాయణరెడ్డి

ఎడారుల్లా నదులు

- పరీవాహక ప్రాంతంలోనూ తీవ్ర కరువు
- పెన్నా, కుందుల్లో కనిపించని చుక్కనీరు

పిలువని పేరంటంగా ఏటా అతివృష్టి రూపంలోనో, అనావృష్టి రూపంలోనో కడప గడప తొక్కి రైతును కుదేలుచేస్తున్న ప్రకృతి ఈ ఏడు కరువు రూపంలో ఇనుప గజ్జెల సవ్వడి చేస్తోంది. కొన్నేళ్లుగా కనిపించనంత కరువు ఈ ఏడాది జిల్లాలో నెలకొంది. వర్షాభావం ధాటికి జిల్లాలో నదులన్నీ ఎండిపోయి ఎడారుల్లా మారాయి. ఏ జిల్లాలో లేనన్ని నదులు కడప జిల్లాలో వున్నాయి. నదులతో పాటు సాగునీటి ప్రాజెక్టులు కూడా 90 టీఎంసీల సామర్థ్యంతో నిర్మాణమయ్యాయి. ఏర్లు ఎండిపోవడం, శ్రీశైలం నీరు రాకపోవడంతో ప్రాజెక్టులు అడుగంటిపోగా అంతోఇంతో ఆధారంగా వుండే నదులు ఎడారుల్లా మారాయి. ఈ పరిణామం జిల్లా వ్యాప్తంగా నెలకొంది. కరువు పరిస్థితుల్లోనూ నదీ పరీవాహక ప్రాంతాల్లో పంటలకు ఎంతోకొంత ఆధారం దొరికేది. బోరుబావులు, ఫిల్టర్ల ద్వారా నీరు పరీవాహక ప్రాంత పంటలకు ప్రాణాధారంగా వుండేది. అంతేకాదు పరీవాహక ప్రాంతాల్లో బోర్లలో కూడా నీరు పుష్కలంగా వుండేది. అయితే ఈ ఏడాది ఈ పరిస్థితి తిరగబడింది. ఒక్క నదిలో కూడా నీరు ప్రవహించడం లేదు. ఒక్క ఏరులో కూడా నీటి జాడ లేదు. దీంతో పరీవాహక ప్రాంతం కూడా కరువుకాటుకు గురవుతోంది.



ఆంధ్రజ్యోతి, కడప ప్రతినిధి కథనం 6లో

ఎండిపోయి ఇసుకదిబ్బలతో కనిపిస్తున్న చెయ్యేరు

జిల్లా సమగ్రాభివృద్ధే ధ్యేయం

- ప్రగతి పథంలో ప్రజల భాగస్వామ్యం
- సాగునీటితో సస్యశ్యామలం
- హార్టికల్చర్ హబ్‌గా కడప
- స్వాతంత్ర్య వేడుకల్లో ఇన్‌ ఛార్జి మంత్రి సోమిరెడ్డి

6 లో

జిల్లా సమగ్రాభివృద్ధే ధ్యేయం. సాగునీటితో జిల్లాను సస్యశ్యామలం చేసి జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తాం. ప్రజల భాగస్వామ్యంతో గణనీయమైన ప్రగతి సాధించి అభివృద్ధి, సంక్షేమంలో జిల్లాను అగ్రగామిగా నిలుపుదామని వ్యవసాయశాఖ, జిల్లా ఇన్‌ ఛార్జి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు. సాధారణ వర్షపాతం కంటే 16.8 శాతం తక్కువగా నమోదైనా అనేక పథకాల ద్వారా ప్రభుత్వం రైతులకు బాసటగా నిలుస్తున్నదని, ఈ ఏడాది ఖరీఫ్ రైతులకు రూ.3838 కోట్లు పంట రుణం లక్ష్యం కాగా ఇప్పటి వరకు రూ.2409 కోట్లు మంజూరు చేశామన్నారు. రుణమాఫీ కింద 3.54 లక్షల మంది రైతులకు రూ.668.46 కోట్లు వారి ఖాతాలో జమ చేశామని పేర్కొన్నారు. కడప పోలీసు పేరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 71వ స్వాతంత్ర్య వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి సందేశమిచ్చారు.

జాతీయపతాకానికి వందనం చేస్తున్న మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఆదినారాయణరెడ్డి, ఎంపీ సీఎం రమేష్, కలెక్టర్ బాబూరావునాయుడు, ఎస్పీ బాబూజీ అట్టాడ, ఎమ్మెల్సీ బీటెక్ రవి తదితరులు





చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

క్రీడా పాఠశాలకు పతకాలు



పతకాలు సాధించిన క్రీడాకారులు

కడప, స్పోర్ట్స్: అంతర్ జిల్లా జిమ్నాస్టిక్స్ పోటీల్లో డాక్టర్ వైఎస్ఆర్ క్రీడా పాఠశాలకు 6 బంగారు, 16 కాంస్య, 14 రజిత పతకాలు సాధించారు. ఈ నెల 11 నుంచి 13 వరకు కాకినాడలో జరిగిన రాష్ట్ర స్థాయి జిమ్నాస్టిక్ పోటీల్లో ప్రతిభ కనబరిచి 36 పతకాలు సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులను క్రీడా పాఠశాల ప్రత్యేకాధికారి నటరాజరావు, చీఫ్ కోచ్ వర్మప్రసాద్‌రెడ్డి, నౌషద్‌బాష అభినందించారు.

నిబంధనలు పాటించకపోతే...

బుక్ 'ఐ' పోతావ్

● రహదారులపై నిబంధనలు ● సాఫీగా ప్రయాణానికి మార్గాలు ● ఉల్లంఘనలకు జరిమానా, శిక్షలు

ధ్రువపత్రాలు లేకపోతే...

- చోదక అనుమతి పత్రం లేకుండా వాహనం నడిపితే మోటారు వాహన చట్టం 181 ప్రకారం రూ.500 జరిమానా.
- రిజిస్ట్రేషన్ లేకుండా వాహనం నడిపితే ఎంవీ చట్టం 192(1) ప్రకారం రూ.2 వేలు జరిమానా.
- పర్మిట్ లేకుండా వాహనం నడిపితే ఎంవీ చట్టం 192(1) ప్రకారం రూ.2 వేలు జరిమానా.
- బీమా లేకుండా వాహనం నడిపితే ఎంవీ చట్టం ప్రకారం రూ.500 లు జరిమానా ఉంటుంది.
- మైనర్లు వాహనం నడిపితే ఎంవీ చట్టం ప్రకారం రూ.500 వరకు జరిమానా. వాహనం ఇచ్చిన యజమానికి కూడా రూ.1000 వరకు జరిమానా ఉంటుంది.



ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేస్తే...

- రహదారులపై ఇతరులు వెళ్లకుండా వాహనాలు నిలపితే ఎంవీ చట్టం 177 ప్రకారం రూ.200 జరిమానా. వాహనాన్ని తీసుకెళ్లే క్రేన్ చార్జీలు అదనం రూ.150 నుంచి రూ.600 వరకు జరిమానా ఉంటుంది.
- నో పార్కింగ్ బోర్డుల వద్ద వాహనాలు ఉంచితే ఎంవీ చట్టం 122, 177 ప్రకారం రూ.1000లు జరిమానా.
- ప్రవేశం లేని మార్గంలో వెళ్తే ఎంవీ చట్టం 177 ప్రకారం రూ.200 జరిమానా.
- వన్‌వేలో వాహనం దూసుకెళ్తే ఎంవీ చట్టం 177 ప్రకారం రూ.200 జరిమానా.
- యూ టర్న్ లేకుండా వెళ్లినా, వాహనాల అనుమతి లేని ప్రదేశంలోకి వెళ్లినా ఎంవీ చట్టం 177 ప్రకారం రూ.200 జరిమానా విధిస్తారు.

కడప, కోటిరెడ్డిసర్కిల్: వాహనాల్లో యమ స్పీడుగా వెళ్లే ప్రయాణీకులకు నిబంధనల గురించి చెప్పినా, అవగాహన కల్పించినా వారు వినరని తెలిసి మోటారు వాహన చట్టం ప్రకారం శిక్షించి హెచ్చరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి ఉల్లంఘనకు జరిమానాతో పాటు జైలు శిక్ష వంటివి ప్రకటించింది. కాలానికి అనుగుణంగా చట్ట సవరణ చేస్తూ అమలు అధికారాన్ని ఆయా రాష్ట్రాలకు బదిలీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం చట్టం బాధ్యతను రవాణా శాఖకు, అమలుకు సంబంధించిన విధానం పోలీసుశాఖకు అప్పగించింది. రహదారులపై ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ఇటీవల సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడంతో కేంద్ర ప్రభుత్వం రహదారి భద్రత చట్టాన్ని దేశ వ్యాప్తంగా తీసుకొచ్చింది. ఈ చట్టం ప్రకారం జరిమానాలు భారీగా ఉన్నాయి. అమలైతే ఏ ఒక్క ఉల్లంఘనకు పాల్పడినా జైలుకు వెళ్లాల్సిందే..

రహదారి మార్కు నిబంధనలు...

- తెల్ల గీత దాటేసి దూసుకువెళితే ఎంవీ చట్టం 177 ప్రకారం రూ.200 జరిమానా
- స్టాప్‌లైన్ ఉన్నా సిగ్నల్ దాటుకుని వెళితే ఎంవీ చట్టం 177 ప్రకారం రూ.200 జరిమానా
- నెంబర్ ప్లేటు సక్రమంగా లేకుండా వాహనాలను అలాగే వేసుకెళ్తే ఎంవీ చట్టం 132 ప్రకారం రూ.200 జరిమానా

కూడళ్ల వద్ద ఉల్లంఘనలు...

- రెడ్ సిగ్నల్ ఉన్నా వేగంతో వాహనం దూసుకెళ్తే ఎంవీ చట్టం ప్రకారం రూ.1000 జరిమానా.
- సిగ్నల్ వద్ద పోలీసులు ఆపినా ఆగకుండా వెళితే ఎంవీ చట్టం 177 ప్రకారం రూ.200 జరిమానా.
- ఒకే ద్విచక్ర వాహనంపై ముగ్గురు వెళితే ఎంవీ చట్టం ప్రకారం రూ.1200 జరిమానాతో పాటు చట్టం 187 ప్రకారం కోర్టులో హాజరు కావాలి.
- ప్రమాదకర స్థితిలో వాహనాన్ని నడిపితే ఎంవీ చట్టం 190(ఐ) ప్రకారం న్యాయస్థానంలో హాజరుకావాలి.
- వాహన సామర్థ్యం కన్నా ఎక్కువ బరువును తీసుకెళ్తే ఎంవీ చట్టం 194 ప్రకారం రూ.1000 జరిమానా.
- అపసవ్య దిశలో వాహనం దూసుకెళ్తే ఎంవీ చట్టం ప్రకారం 119/177 ప్రకారం రూ.1100 వరకు జరిమానా విధిస్తారు.

డ్రైవింగ్ ఇలా చేస్తే.. జరిమానా...

- ప్రమాదకరంగా, వేగంగా, నిర్లక్ష్యంగా వాహనంపై దూసుకెళ్తే ఎంవీ చట్టం 184 ప్రకారం రూ.1000 జరిమానా విధిస్తారు.
- శిరస్త్రాణం (హెల్మెట్) లేకుండా ద్విచక్ర వాహనం నడిపితే ఎంవీ చట్టం 129/177 ప్రకారం రూ.200 జరిమానా.
- వేగంగా వెళ్తూ రహదారులపై ఉన్నవారిని ఢీ కొట్టినా, ప్రమాదానికి గురిచేసినా ఐపీసీ 279 సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచాలి.
- బస్సుల్లో వెళ్తూ ఫుట్‌బోర్డుపై నిలుచుకుని ప్రయాణం చేస్తే ఎంవీ చట్టం 123(1) ప్రకారం రూ.200, ఆర్టీసీ సంచార కోర్టులో హాజరు పరచాలి.
- మానసిక స్థితి సరిగా లేని వ్యక్తులు వాహనం నడిపితే ఎంవీ చట్టం 186 ప్రకారం రూ.200 జరిమానా.

ముమ్మరంగా తనిఖీలు..

జిల్లా కేంద్రమైన కడపతో పాటు అన్ని మండలాలు, పట్టణాల్లోనూ పోలీసులు ఇప్పటికే వాహనాల తనఖీలను ముమ్మరం చేశారు. పలుచోట్ల జరిమానాలు విధించడంతో పాటు కేసులు నమోదు చేస్తున్నారు. వాహనదారులు అప్రమత్తంగా ఉంటూ రోడ్డు భద్రతా నియమ నిబంధనలు పాటించి ఎలాంటి తప్పిదాలకు, పొరబాట్లకు తావు లేకుండా సురక్షితంగా గమ్యస్థానం చేరుకోవాలంటూ పోలీసు అధికార యంత్రాంగం కోరుతోంది.

ప్రతి పౌరుడు సమాజాభివృద్ధికి సహకరించాలి

● గాంధీ పార్క్ ప్రారంభోత్సవంలో మంత్రి సోమిరెడ్డి



గాంధీ పార్క్‌ను ప్రారంభిస్తున్న మంత్రి సోమిరెడ్డి, మేడా మల్లికార్జునరెడ్డి, వాసు

కడప, ఎర్రముక్కపల్లె: ప్రతి పౌరుడు సమాజాభివృద్ధికి సహకరించాలని జిల్లా ఇన్ చార్జ్ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. కడప ఐటీఐ సర్కిల్‌లో 44వ డివిజన్ టీడీపీ ఇన్ చార్జ్ సహకారంతో నిర్మించిన గాంధీపార్క్‌ను ఆయన ప్రారంభించారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజం కోసం ఆలోచన చేసే గుణం కలిగి ఉండడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ మేడా మల్లిఖార్జునరెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్, డీసీసీ బ్యాంకు చైర్మన్ అనిల్‌కుమార్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ పార్వతి, టీడీపీ ఇన్ చార్జి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్లు విశ్వనాథరెడ్డి, ఆదినారాయణ యాదవ్, జాకీర్, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

13 మందికి విశిష్ట పోలీస్ మెడల్స్

కడప, క్రైం: స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి వివిధ హోదాల్లో ఉన్న 13 మంది పోలీసు సిబ్బందికి విశిష్ట పోలీసు మెడల్స్ దక్కాయి. మెడల్స్ అందుకున్న వారిలో ఇన్ చార్జి ఓఎస్డీ (ఆపరేషన్) బి.శ్రీనివాసులు, ఎస్సీ, ఎస్టీ సెల్- 2 కడప, మహిళ పోలీసు స్టేషన్ లో ఎస్ఐగా పని చేస్తూ పదవీ విరమణ పొందిన ఇందిరా, ఆర్ఐ విజయకుమార్, ఏఆర్ ఎస్ఐ రామరాజు, ఏఆర్ఎస్ఐ రామస్వామిరాజు, వేంపల్లి పీఎస్‌లో ఎస్ఐగా ఉన్న వెంకటనారాయణ, రిటైర్డ్ ఎస్ఐ యల్లమ్‌రాజ్, హెడ్ కానిస్టేబుళ్లు ఖాదర్‌వల్లి, రాజరత్నం, నారాయణరాజు, ఏఆర్‌పీసీ అమీర్, అజామ్‌లు ఉన్నారు. కాగా వీరిలో వివిధ కారణాల వల్ల కొందరు హాజరుకాకపోవడంతో మిగిలిన వారికి మంత్రి సోమిరెడ్డి చేతుల మీదుగా మెడల్స్ స్వీకరించారు. అయితే హాజరు కాని సిబ్బంది పోలీసు ఉన్నతాధికారుల చేతుల మీదుగా మెడల్స్ అందుకోనున్నారు.

అయ్యో...! జడ్పీ

● ఉత్తమసేవా పురస్కారాల్లో అన్యాయం...?
● అసంతృప్తితో ఉద్యోగులు

కడప రూరల్: జిల్లా ప్రజాపరిషత్‌శాఖకు 2017 ఆగష్టు-15 ఉత్తమ సేవా పురస్కారాల్లో తీరని అన్యాయం జరిగింది. జిల్లా ప్రజాపరిషత్ శాఖలో సూపరింటెండెంట్లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టులు, రికార్డు అసిస్టెంట్లు, డ్రైవర్లు ఇలా పలు విభాగాల్లో దాదాపు 1000 మంది వరకు పనిచేస్తున్నారు. వీరిలో ఏ ఒక్కరు కూడా పురస్కారాల ఎంపికకు నోచుకోలేదు. దీంతో సదరు ఉద్యోగులు తీవ్రవేదనతో ఉన్నారు. తమ సేవలను పురస్కార ఎంపిక కమిటీ గుర్తించకపోవడం బాధాకరంగా ఉందని పలువురు ఆవేదన చెందుతున్నారు. ఉత్తమ సేవా పురస్కారాల్లో జడ్పీపై వివక్ష చూపారని పనిచేసే వారికి గుర్తింపు గౌరవం లేకపోతే ఎలా అంటూ జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్ గూడూరు రవికి మొరపెట్టుకున్నారు. దీంతో ఆయన కూడా జడ్పీ ఉద్యోగులకు జరిగిన అన్యాయంపై ఒకింత అసహనం వ్యక్తం చేసినా, మనస్తాపానికి గురై ఆగ్రహించినట్లు సమాచారం. ఈ మేరకు జడ్పీ సమావేశంలో జరిగిన అన్యాయంపై ప్రస్తావన తెస్తానని చెప్పినట్లు తెలిసింది. ఆగష్టు-15 పురస్కారాలకు సంబంధించి ఆయా ప్రభుత్వ శాఖల నుంచి ఉత్తమసేవలందించిన వారి వివరాల జాబితాను తయారుచేసి ఎంపిక కమిటీకి పంపారు. ఇదే ఈ ప్రక్రియ జడ్పీ నుంచి కూడా చేట్టి కమిటీకి పంపాల్సి ఉంది. అయితే ఈ ప్రక్రియ ఉన్నతాధికారులు చేపట్టనట్లు తెలిసింది...? ఈ కారణంగానే ఇక్కడి ఉద్యోగులకు తీరని అన్యాయం జరిగినట్లు తెలిసింది. పంచాయతీరాజ్ శాఖల్లో జిల్లా ప్రజాపరిషత్‌శాఖ కీలకంగా వ్యవహరిస్తూ పల్లె సీమల ప్రగతిలో ప్రముఖ పాత్రపోషిస్తోందని, ప్రజలకు అవసరమైన తాగునీరు, రోడ్లు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించడంలో అనుబంధ శాఖలతో కలిసి వడివడిగా అడుగులు వేస్తున్నామన్నారు. ఇలాంటి శాఖలో పనిచేసే తమ సేవలను ఎందుకు గుర్తించడంలేదని ఉద్యోగులు ఆవేధన చెందుతున్నారు. ఎంపీడీఓల విషయానికి వస్తే ఉత్తమ సేవలందించిన వారిని గతంలో జిల్లా ప్రజాపరిషత్ గుర్తించి వారి వివరాలను కమిటీకి పంపేది. కానీ ఈ ఏడాది ఉత్తమ సేవాపురస్కారాలకు మాత్రం డ్వామా శాఖ అరకొరగా గుర్తించి కమిటీకి పంపింది.

● తీరని అన్యాయం : జడ్పీ ఛైర్మన్

2017 ఆగష్టు 15 ప్రభుత్వం అందించే ఉత్తమ సేవా పురస్కారాల్లో జడ్పీ ఉద్యోగులకు తీరని అన్యాయం చేశారని జడ్పీ ఛైర్మన్ గూడూరు రవి ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులను ఎంపిక చేసి కమిటీకి పంపాలని సీఈఓకు సూచించామన్నారు. జడ్పీకి రెగ్యులర్ అధికారులు లేనందువలన వారు బాధ్యతను మరిచారన్నారు. ఏప్రిల్ 4న జరిగిన పంచాయతీరాజ్ దినోత్సవం కలెక్టరేట్‌లో చేయడం విడ్డూరమన్నారు.

సీఎం నుంచి పతకం అందుకున్న శర్మ



సీఎం చేతులమీదుగా మెడల్ అందుకుంటున్న శర్మ

కడప, క్రైం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తిరుపతిలో జరిగిన వేడుకల్లో సీఎం చంద్రబాబు నుంచి ఇండియన్ పోలీసు మెడల్‌ను జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు అగ్రహారం శ్రీనివాసశర్మ, ఏఆర్ఎస్ఐ కుళాయప్ప మంగళవారం అందుకున్నారు. 2016 జనవరి 26న శర్మ ఈ మెడల్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ ప్రతిభ గుర్తించి తనకు ఈ మెడల్ రావడానికి సహకరించిన పోలీసు ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

అర్బన్ హెల్త్ సెంటర్లలో ఎగరని జాతీయజెండా



కడప, అర్బన్: జిల్లాలోని అర్బన్ హెల్త్ సెంటర్లలో మొదటిసారిగా జాతీయ జెండా ఎగరలేదు. జిల్లాలో 11 అర్బన్ హెల్త్ సెంటర్లు వున్నాయి. కడప జిల్లా కేంద్రంలో 5, ప్రొద్దుటూరులో 6 వున్నాయి. ఏటా గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవ సమయాల్లో జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతం ఆలపించి వందన సమర్పణ చేసేవారు. అర్బన్ హెల్త్ సెంటర్లలో పనిచేసే డాక్టర్, సిబ్బంది, అంగన్ వాడీ కార్యకర్తలు సెంటర్ పరిధిలో వున్న ప్రజలు పాల్గొని చేసుకునేవారు. అర్బన్ హెల్త్ సెంటర్లకు ప్రస్తుతం సీఎం ఆరోగ్యకేంద్రాలుగా నామకరణం చేశారు. గతంలో ప్రభుత్వం ఈ హెల్త్‌సెంటర్లను నిర్వహించేది. ప్రస్తుతం అపోలో హాస్పిటల్స్ నిర్వహణ బాధ్యతలు చేపట్టింది. వారు చేపట్టి ఎనిమిది నెలలు కూడా కాలేదు. మొదటిసారి రాష్ట్రంలో అన్ని హెల్త్‌సెంటర్లకు సందేశం ద్వారా జాతీయజెండా ఆవిష్కరించవద్దని ఆదేశాలు పంపించారు. దీంతో ఆ సెంటర్లలో పనిచేస్తున్న డాక్టర్లు జెండా ఆవిష్కరణ కోసం అన్నీ సిద్ధం చేసినా చివరకు జెండా ఆవిష్కరణ విరమించారు. ఈ విషయమై కడప నకాష్ అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ మధు, కట్టకింద హరిజనవాడ సెంటర్ డాక్టర్ ఆయేషాను ఆంధ్రజ్యోతి ప్రశ్నించగా జాతీయ పతాకావిష్కరణ నిర్వహించకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలతో మమేకమై ఏటా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని చేయకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం కలెక్టర్, డీఎంహెచ్ ఓలు ఈ విషయమైదృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రపంచ విశ్వవిద్యాలయ టెన్నిస్‌పోటీలకు సాయిశరణ్‌రెడ్డి



కడప, స్పోర్ట్స్: ప్రపంచ విశ్వవిద్యాలయాల టెన్నిస్ పోటీలకు జమ్మలమడుగు మండలం పెద్ద ముడియం వాసి బైరెడ్డి సాయి శరణ్‌రెడ్డి ఎంపికయ్యారు. ఈ నెల 19 నుంచి సెప్టెంబరు 1వరకు చైనీస్ తైపీలో జరుగు పోటీల్లో పాల్గొననున్నాడు. ఈయన భారత విశ్వవిద్యాలయం తరపున కెప్టెన్ గా వ్యవహరిస్తున్నాడు. ఈయన ఆంధ్రప్రదేశ్ నుంచి కెప్టెన్ గా వ్యవహరించే మొదటి వ్యక్తి కావడం, అది మన జిల్లావాసి కావడం జిల్లాకే గర్వకారణం. ప్రపంచ విశ్వవిద్యాలయాల టెన్నిస్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొనేందుకు చైనాలోని చైనాతైపిక్‌కు సాయిశరణ్‌రెడ్డి బయలుదేరారు.

గాంధీజీ ఆశయసాధనకు పాటుపడాలి

స్వాతంత్ర్య వేడుకల్లో జడ్పీ ఛైర్మన్, జెసీ-2

కడప రూరల్: పల్లెసీమలే దేశానికి పట్టుగొమ్మలని అవి స్వయం సమృద్ధి సాధిస్తేనే దేశం ప్రగతి పథంలో పయనిస్తాయని గాంధీజీ చెప్పిన మాటలను ఆచరణ రూపంలోకి తెచ్చేందుకు అధికారులు శ్రమించాలని జడ్పీ ఛైర్మన్ గూడూరు రవి, జెసీ-2 శివారెడ్డి డిప్యూటీ సీఈఓ సయ్యద్ ఖాదర్‌బాషా పేర్కొన్నారు. జల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్మన్ గూడూరు రవి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఛైర్మన్ రవి, రెండవ అదనపు జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతిరాజ్‌శాకలలో జడ్పీ కీలకంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను బాధ్యతగా స్వీకరించి సమన్వయంతో వియవంతం చేయాలన్నారు. బీసీ కార్పొరేషన్ ఈడి రామచంద్రారెడ్డి, ఛైర్మన్ సీసీలు లంకామల్లేశ్వర్‌రెడ్డి, చాట్ల బాలరాజు, సూరింటెండెంట్స్ విజయలక్ష్మి, తాయారమ్మ, నరసింహులు, శ్రీనివాసులు, స్టెనో శ్రీనివాసులరెడ్డి, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

బాలికను మోసం చేసిన నిందితుడి అరెస్ట్ : డీఎస్పీ



విలేకరుల ఎదుట నిందితున్ని చూపిస్తున్న డీఎస్పీ

రాజంపేట టౌన్: బాలికను మోసం చేసిన నిందితుడు హరికృష్ణను అరెస్ట్ చేసినట్లు రాజంపేట డీఎస్పీ రాజేంద్ర తెలిపారు. డీఎస్పీ కార్యాలయంలో నిందితున్ని హాజరపరిచి డీఎస్పీ మాట్లాడుతూ అట్లూరు మండలానికి చెందిన ఓ బాలిక రాజంపేటలో బంధువుల ఇంట్లో ఉండి చదుతోంది. కాగా జులాయిగా తిరుగుతున్న హరికృష్ణ బాలికను నమ్మించి అమ్మాయిని కిడ్నాప్ చేశాడని పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైందని తెలిపారు. అయితే ఆ అమ్మాయిని ఫిబ్రవరి 14న తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడినట్లు తెలిపారు, గతంలో వారికి సాయం చేసిన ముగ్గురిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. అంతేకాకుండా హరికృష్ణ స్నేహితుగు సాయి వారికి కువైట్ నుంచి సాయం చేస్తున్నాడని, బాలికను నమ్మించి కిడ్నాప్ చేయడంపై మైనర్ బాలికపై అత్యాచారం, కిడ్నాప్ సెక్షన్ కింద కేసు నమోదు చేశామన్నారు.

ఎస్‌బీ డీఎస్పీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో చెన్నైలో నివాసమున్న వారిని పట్టుకున్నామన్నారు. బాలికలు జులాయిలా తిరిగే వారికి దూరంగా ఉండాలని ఆయన సూచించారు. టీజింగ్ చేసినా, మహిళలను, యువతులను ఏడిపించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌బీ డీఎస్పీ చంద్ర శేఖర్, సీఐలు మురళీనాయక్, బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, ఎస్ఐలు రాజగోపాల్, సత్యనారా యణ, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

కేఓఆర్ఎం, కేఎస్ఆర్ఎంలో బౌలర్స్ ఆధిపత్యం

కడప, స్పోర్ట్స్: వైఎస్ఆర్ఆర్, ఏసీఏ, కేఎస్ఆర్ఎం, కేఓఆర్ఎం క్రీడామైదానంలో జరిగే అండర్-16 అంతర్‌జిల్లా క్రికెట్ పోటీల్లో కేఓఆర్ఎం, కేఎస్ఆర్ఎం క్రీడా మైదానాల్లో మొదటిరోజు బౌలర్స్ పూర్తి మరోమ్యాచ్ లో బ్యాట్స్‌మెన్స ఆధిపత్యం కనిపించింది.

కేఎస్ఆర్ఎంలో...

విశాఖ-తూర్పుగోదావరి మ్యాచ్ లో తూర్పుగోదావరి టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. 32.1 ఓవర్లలో 64 పరుగులకుఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్ చేసిన విశాఖ 55 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 85 పరుగులు చేసింది.

కేఓఆర్ఎంలో...

క్రిష్ణ- పశ్చిమగోదావరి మ్యాచ్ లో క్రిష్ణ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. పశ్చిమగోదావరి 39.4 ఓవర్లలో 111 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్ చేసిన క్రిష్ణ 35.5 ఓవర్లలో 128 పరుగులకు ఆలౌట్ అయింది. రెండో ఇన్సింగ్స్‌లో పశ్చిమగోదావరి



84 పరుగులు చేసిన రేవంత్‌రెడ్డి

ప్రారంభించిన 11 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 14 పరుగులు చేసింది.

వైఎస్ఆర్ఆర్, ఏసీఏలో...

చిత్తూరు-నెల్లూరు జట్ల మధ్య చిత్తూరు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. నెల్లూరు 103 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 251 పరుగులు చేసింది. చిత్తూరు బౌలింగ్‌లో లిఖిత్ కుమార్, దీపక్ రామాంజులు చెరో రెండు వికెట్లు తీశారు.

స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు ఎంపీ రమేష్ ఆర్థికసాయం

ఒక్కో కుటుంబానికి ఒక ఉద్యోగమని ప్రకటించిన కలెక్టర్

కడప, సెవెన్‌రోడ్స్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీసు పేరెడ్ గ్రౌండ్‌కు వచ్చిన స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులతో రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఒక్కో కుటుంబానికి రూ.50వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. కాగా కలెక్టర్ బాబురావునాయుడు స్పందిస్తూ ఒక్కో కుటుంబం నుంచి ఒక్కో వ్యక్తికి ఉద్యోగావకాశం కల్పిస్తామని పేర్కొన్నారు.



స్వతంత్ర సమరయోధునితో మాట్లాడుతున్న ఎంపీ రమేష్

మహానుభావుల త్యాగనిరతే.. స్వాతంత్ర్యం



ఎంపీడీవో బాలమునిస్వామికి పతకం అందజేస్తున్న విప్ మేడా, ఆర్డీవో



ఏఈమోహన్‌కు ప్రశంసాపత్రాన్ని అందిస్తున్న విప్ మేడా, ఆర్డీవో



ఆర్డీవో దంపతులకు శాలువకప్పి సన్మానం చేస్తున్న విప్ మేడా



ఐసీడీఎస్ సీనియర్ అసిస్టెంట్ కవితకు అవార్డు అందిస్తున్న విప్

రాజంపేట : ఎందరో మహానుభావులు సాధించిన విజయమే స్వాతంత్ర్యమని ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో ఆర్డీవో వీరబ్రహ్మం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా విప్ మేడా మల్లికార్జున రెడ్డి, ఆర్డీవో వీరబ్రహ్మం జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవవందనం స్వీకరించారు. ఎనX సీసీ విద్యార్థులు విన్యాసాలు చేశారు. అనంతరం విప్ మేడా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా మూడేళ్ళలో రాజంపేట నియోజకవర్గంలో అనేకసంక్షేమ కార్యక్రమాలు చేశామన్నారు. 5.74కోట్లతో ఆసుపత్రిలో ట్రామా కేర్, క్యాజువాలిటీ, ఓపీ బ్లాక్ నిర్మాణం పనులు సోమశిల బ్యాక్ వాటర్ నందు 34.74కోట్లతో శ్రీరామ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయడం జరిగిందని, ఒంటిమిట్ట దేవాలయాన్ని రూ.100కోట్లతో రాజగోపురం, తిరుమాడవీధులు, రథం పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. స్టాల్స్‌ను ఎమ్మెల్యే, ఆర్డీవో పరిశీలించి ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం ఆర్డీవో దంపతులను విప్ మేడా మల్లికార్జునరెడ్డి ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, పోలీసులు, మహిళలు, విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



గౌరవవందనం స్వీకరిస్తున్న విప్ మేడా, ఆర్డీవో వీరబ్రహ్మం

అవార్డులు అందుకున్నవారు వీరే..

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పలు శాఖలలో ప్రతిభ కనబరిచిన వారికి అవార్డుల ప్రధాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, విప్ మేడా మల్లికార్జునరెడ్డి, ఆర్డీవో వీరబ్రహ్మం అందించారు. అందులో వ్యవసాయశాఖ ఏడీ డి.వి.సుబ్బారావు, డీడబ్ల్యూఎంపి ఏపీడీ జి.కృష్ణయ్య, ఏఓ వరహరికుమార్, సిద్దవటం ఏఓ సి.పద్మావతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కృష్ణవేణి, హార్టికల్చర్ అధికారి బి.రఘువరనX , వెలుగు ఏపీఎం సుబ్బలక్ష్మీ, రాజంపేట అగ్రికల్చర్ బీటీఎం బాలసుబ్రమణ్యం, రాజంపేట ఎంపీడీవో ఎం.బాలమునిస్వామి, ఒంటిమిట్ట ఎంపీడీవో శివప్రసాద్, సుండుపల్లె తహశీల్దార్ సుబ్రమణ్యం, బాకరాపేట వెటర్నరీ అధికారి డి.శివరామిరెడ్డి రాజంపేట అడిషనల్ పీఆర్‌వో ఎస్.మునిప్రసాద్, వెటర్నరీ శాఖ ఎం.వరదయ్య, ఐసీడీఎస్ నందలూరు సూపర్‌వైజర్ సరోజినీదేవి, బి.మఠం తహశీల్దార్ దామోదర్‌రెడ్డి, రైల్వే కోడూరు తహశీల్దార్ చెన్నరాయుడు, పుల్లంపేట తహశీల్దార్ గౌరీశంకర్, రాజంపేట డిప్యూటీ తహశీల్దార్ సి.వి.సుబ్బన్న, కలసపాడు డిప్యూటీ తహశీల్దార్ నాగవాహిని, డిప్యూటీ తహశీల్దార్ బి.శ్రీనివాసులు, బి.కోడూరు సీనియర్ అసిస్టెంట్ మనోహర్‌రెడ్డి, రాజంపేట రెవెన్యూ ఇనX స్పెక్టర్ జె.సునీల్‌కుమార్, రాజంపేట టైపిస్ట్ ఎనX .హరీ, పెనగలూరు వీఆర్వో ఎం.చంద్రశేఖర్‌రాజు, పోరుమామిళ్ళ వీఆర్‌వో కె.సదానందం, రాజంపేట వీఆర్యే శంకరయ్య, పెనగలూరు వీఆర్యేజ్యోతి, రాజంపేట వీఆర్యేలు శిరీష, వై.ఉమ, ఒంటిమిట్ట సర్కిల్ ఇనX స్పెక్టర్ కె.రవికుమార్, మన్నూరు ఎస్ఐ పి.మహేష్, రైల్వేకోడూరు ఎస్ఐ ఎం.భక్తవత్సలం, పుల్లంపేట కానిస్టేబుల్ సి.ఎస్.కె.ప్రసాద్‌వర్మ, నందలూరు కానిస్టేబుల్ శివాజీగణేషనX రావు, రైల్వేకోడూరు పోలీసులు రామసుబ్బయ్య, రమేష్‌నాయక్, ఈశ్వరయ్య, ఓబులవారిపల్లె కానిస్టేబుల్ కె.రాజేష్, ఒంటిమిట్ట కానిస్టేబుల్ ఓ.సుధాకర్, రాజంపేట ఏవో పి.సందీప్, రాజంపేట ఏఈవో జి.నాగలక్ష్మీ, పెనగలూరు ఏఈవో కె.వరలక్ష్మీ, నందలూరు ఎంపీఈవో కె.పద్మజ, అట్లూరు వెటర్నరీ అసిస్టెంట్ సర్జనX మాధవరెడ్డి, ముక్కావారిపల్లె వెటర్నరీ అసిస్టెంట్ సర్జనX సులోమానX ప్రదీప్, కో-ఆపరేటివ్ టైపిస్ట్ రాజంపేట జి.వి.నాగరోహిణి, కొండమాచుపల్లె హాస్టల్ వెల్ఫేర్‌ఆఫీసర్ దేవేందర్ నాద్, నందలూరు హాస్టల్ ఎ.పెంచలమ్మ, రాజంపేట పీఆర్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్.సాజితX నాయక్, పీఆర్ శాఖకిరణ్‌మోహానX రావు, చాంద్‌బాషా, హౌసింగ్ పెనగలూరు అసిస్టెంట్ ఇంజనీర్ కృష్ణయ్య, సిద్దవటం అసిస్టెంట్ ఇంజనీర్ ఓసురప్ప, ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్ ఫయోజ్‌బాషా, మల్లికార్జునరెడ్డి, నందలూరు ఏఎనX ఎం సుచిఅమృతావణి, చిట్వేలి సీహెచX వో బి.కుసుమకుమారి, రాజంపేట మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.శ్రీనివాసులు, ఏఈ మోహానX , బద్వేల్ ఎనX ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్ ఎ.వెంకటరమణమ్మ, రాజంపేట ఫుడ్ ఇనX స్పెక్టర్ డి.శ్రీనివాసులు, ఏపీఎస్పీ డీసీఎల్ కొండూరు ఎం.ప్రతాప్, నందలూరు లైనX మెనX యు.రమేష్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బి.వెంకటరెడ్డి, అవార్డులు అందుకున్నారు.

శ్రీచైతన్య స్కూల్లో కృష్ణాష్టమి

రాజంపేట: పట్టణంలో ని తిరుపతి రోడ్డులో ఉ న్న శ్రీచైతన్య స్కూల్లో మంగళవారం కృష్ణాష్ట మి వేడు కల ను వైభవం గా నిర్వహించా రు. ఇందులో భాగం గా యూకేజీ చదు వుతు న్న చిన్నారి అబ్బి గారి చరణ్ ముర ళీకృష్ణ వేషధార ణలో అందరిని ఆకట్టుకున్నా రు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, ఉపా ధ్యాయులు, వి ద్యార్థులు పాల్గొ న్నారు.



భక్తసంజీవరాయుడికి శ్రావణమాస పూజలు

ఒంటిమిట్ట : ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి ఆలయ క్షేత్రపాలకుడిగా కొలువు దీరి ఉన్న భక్తసంజీవరాయుడికి చివరి శ్రావణ మంగళవారాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు నరసింహాఆచారి ఆధ్వర్యంలో స్వామి వారిని పంచామృతాలతో అభిషేకించారు. నూతన వస్త్రాలు, పుష్పమాలలు, వడమాలలతో ప్రత్యేక అలంకరణలు చేసి నైవేద్యం సమర్పించారు. సహస్ర నామార్చనలు, మంత్రపుష్పం, ఆకుపూజలు నిర్వహించి మహామంగళహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.







ముగిసిన సిద్ధేశ్వరస్వామి పవిత్రోత్సవాలు

రాజంపేట రూరల్ : నాలుగు రోజులుగా తిరుమల తిరుపతి దేవస్థానం అన్నమాచార్య ప్రాజెక్టు వారు సంయుక్త ఆధ్వర్యంలో తాళ్ళపాకలో నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలు మంగళవారంతో ముగిసాయి. అన్నమాచార్యుల ఇలవేల్పు దైవమైన సిద్ధేశ్వర స్వామి ఆలయంలో నాలుగు రోజులుగా వేదపండితులు, హోమాలు, నిత్యపూజలు, పూర్ణాహుతి, ఆలయ శుద్ధి కార్యక్రమాలను చేపట్టారు. చివరి రోజు పవిత్రోత్సవాలు మంగళవారంతో ముగియడంతో స్వామి వారికి గ్రామోత్స వం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు భక్తవత్సలం, మహేష్, తదితరు లు పాల్గొన్నారు.


గ్రామోత్సవానికి స్వామి వారిని తీసుకెళుతున్న అర్చకులు

అమరవీరుల త్యాగ ఫలమే స్వాతంత్ర్యం

రైల్వేకోడూరు: అమరవీరుల త్యాగఫలమే నేటి స్వాతంత్ర్యమని టీడీపీ ఇన్‌ఛార్జ్ కస్తూరవిశ్వనాధనాయుడు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా టీడీపీకార్యాలయం ఆవరణలో జాతీజెండాను ఆవిష్కరించి గౌరవవం దం చేశారు. రైల్వేకోడూరు తహసీల్దార్ చంద్రాయుడు, సీఐ కె.సాయినాథ్, టాస్క్‌ఫోర్సు ఇన్‌ఛార్జ్ ఆర్ఐ ఆలీబాషా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన మహానుభావుల అడుగుజాడల్లో నడవాలన్నారు. పట్టణంలోని పోలీస్‌స్టేషన్, మండలపరిషత్, తహసీల్దార్, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయితీరాజ్, ఐసీడీఎస్, హౌసింగ్, న్యాయస్థానం, రైల్వేస్టేషన్, వ్యవసాయశాఖ, ఆర్ అండ్‌బీ, ఇరిగేషన్, ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వవన్నెలజెండాలను ఆవిష్కరించి గౌరవవందనం చేశారు. కార్యక్రమంలో కోడూరు ఎంపీపీ అనసూయమ్మ, కోడూరు కో-ఆప్షన్‌సభ్యుడు ఎస్‌ఎసలాం, ఉపతహసీల్దార్ మోహన్‌క్రిష్ణ, ఎంఈఓ రామయ్య, మార్కెట్‌కమిటీఛైర్మన్ నేలపాటిరామచంద్రయ్యానాయుడు, ఎస్సై భక్తవత్సలం, రైల్వేస్టేషన్ మేనేజర్ నాగేశ్వర్‌రావు, గూడ్సుసూపర్‌వైజర్ పరమేశ్వర్‌రాజు, ఉపాధిహామీ ఏపీవో మృత్యుంజేయరావు, ఉపసర్పంచ్ నార్జాలహేమరాజ్, మార్కెట్‌కమిటీడైరెక్టర్లు, మహిళా నేతలు పాల్గొన్నారు.


టీడీపీ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న కస్తూరి

భారీగా అన్నదానం



పుల్లంపేట : స్థానిక శ్రీ భద్రావతి సమేత భావనారుషి స్వామి ఆలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకల సందర్భంగా మంగళవారం 2వేల మంది భక్తులకు అన్నదానం చేశారు. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీ కృష్ణునికి పూజలు చేశారు.

ఎడారుల్లా నదులు

కడప, ఆంధ్రజ్యోతి : జిల్లావ్యాప్తంగా కరువు రక్కసి కరకు గజ్జెల సవ్వడి మార్మోగుతోంది. నదులన్నీ ఎండిపోవడంతోపాటు పరీవాహక ప్రాంతాల్లోని బోరుబావులు కూడా ఒట్టిపోవడంతో రైతుకు దిక్కుతోచడం లేదు. జిల్లాలో చెడిపోతే చెన్నూరు చేరు అనే సామెత వుంది. చెన్నూరుకు ఒకవైపు పెన్నా నది, మరోవైపు కేసీకాలువ ఆయకట్టుకు పుష్కలంగా నీరందించేవి. దీంతో చెన్నూరులో పూర్వపు రోజుల్లో ఎప్పుడు కరువు వుండేది కాదు. చెన్నూరుతో పాటు పెన్నానది పరీవాహక ప్రాంత మండలాల్లోను, కేసీకెనాల్ ఆయకట్టు మండలాల్లోను కరువు తీవ్రత కనిపించేది కాదు. అందుకే దాదాపుగా ఇక్కడ ప్రత్యామ్నాయ పంటలకు కూడా ప్రణాళిక రూపొందించరు. ప్రస్తుతం కేసీకి నీరు వచ్చే పరిస్థితులు కనిపించలేదు. వర్షాభావం కారణంగా పెన్నానది పూర్తిగా ఎండిపోయి ఎడారిలా మారింది. పెన్నాతో పాటు ఇందులో కలిసే కుందూ నది పరిస్థితి ఇలాగే మారింది. పెన్నానదికి గత పదేళ్లుగా కూడా ఎంతో కొంత మాత్రమే నీరు వస్తున్నా కుందూ నదికి మాత్రం ప్రతి ఏటా నాలు గైదు సార్లు వరదలు వచ్చేవి. ఈ ఏడాది పూర్తిగా వరదనీరు రాకపోవడంతో ఆ ప్రభావం పెన్నాపై పడింది. కుందూ నది పెన్నాలో కలిసిపోవడంతో దీనికి నీరు వచ్చినా పెన్నా పరీవాహక ప్రాంతంతో పాటు నెల్లూరు జిల్లాలోని సోమశిలకు కూడా ఈ నీరే చేరేది. 120 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించిన సోమశిలకు కూడా కుందూ, పెన్నాలే ప్రాణాధారం. ఈ రెండు నదులకు నీరు చేరక ఎడారుల్లా మారడంతో ఈ ప్రభావం కడప జిల్లాతో పాటు నెల్లూరు జిల్లాపై పడింది.

పారని పాపాగ్ని : పాపాగ్ని నది కూడా ఎడారిని తలపిస్తోంది. పాపాగ్ని నదిపై వెలిగల్లు ప్రాజెక్టు నిర్మించారు. రెండేళ్ల క్రితం ఒక్కసారి మాత్రమే ప్రాజెక్టులోకి సుమారు 3 టీఎంసీల నీరు చేరింది. ఆ తరువాత పాపాగ్నికి నీరు రాలేదు. వెలిగల్లు కింది ప్రాంతం కూడా పాపాగ్నినదిలో ఎక్కడ నీటి చెమ్మ లేదు. పాపాగ్ని నది పరీవాహక ప్రాంతంలో కూడా పలు మండలాల రైతులు దీని ఆధారంగా పంటలు సాగుచేస్తుంటారు. వారికి ఈ సారి దిక్కుతోచని పరిస్థితి ఎదురైంది. పాపాగ్ని నది కూడా పెన్నాలో చేరుతుంది. పాపాగ్ని పారకపోవడం పెన్నానదిపై కూడా ప్రభావం పడింది.

చెయ్యేరుకూ చేరని నీరు: చెయ్యేరు నది కూడా ఎండిపోయింది. దీనిపై అన్నమయ్య ప్రాజెక్టు నిర్మించారు. ఈ ప్రాజెక్టు పరిస్థితి కూడా వెలిగల్లు లాగే మారింది. రెండేళ్ల క్రితం వచ్చిన నీరు తప్ప ఆ తరువాత చుక్క నీరు చేరలేదు. అన్నమయ్య ప్రాజెక్టు కింద కూడా పరీవాహక మండలాలు కరువుతో తాండవిస్తున్నాయి. చెయ్యేరు చెమ్మనీరు లేకపోవడంతో పరీవాహక ప్రాంతంలో కూడా పంటలకు నీటి ఆదరవు లేకుండా పోయింది.

చుక్కనీరు లేని చిత్రావతి: చిత్రావతి నది కూడా పూర్తిగా ఎండిపోయే పరిస్థితిలో ఉంది. వర్షాభావం కారణంగా ఆ నదిలోకి నీరు చేరలేదు. ఈ నదిపై చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మించారు. వెలిగల్లు, అన్నమయ్య ప్రాజెక్టుల కంటే పెద్దరిజర్వాయర్‌గా పది టీఎంసీల సామర్థ్యంతో ఈ ప్రాజెక్టును నిర్మించారు. చిత్రావతి నదికి నీరు రావడంతో రిజర్వాయర్ కూడా ఖాళీగా వుంది. చిత్రావతి నదీ పరీవాహక ప్రాంతంతో పాటు చిత్రావతి రిజర్వాయర్ కింద కూడా రైతుకు కరువు తప్పలేదు. ఇలాంటి ప్రధాన నదులతో పాటు బద్వేల్, పోరుమామిళ్ల ప్రాంతంలో పలు మండలాలకు నీటి ఆదరవు అయిన సగిలేరు కూడా సాగలేదు. ఈ ప్రాజెక్టుపై లోయర్ సగిలేరు ప్రాజెక్టు నిర్మించారు. ప్రాజెక్టు అడుగంటిపోగా సగిలేరులో నీరు లేక ఏటిపొడవునా చెట్లు మొలిచాయి. సగిలేరు ఉధృతంగా ప్రవహిస్తే ఆ ప్రాంతానికి తాగు, సాగునీరు పుష్కలంగా వుండడంతో పాటు సోమశిల ప్రాజెక్టు కూడా నీరు చేరుతుంది. ఏర్లు, నదులు ఎక్కడికక్కడ ఎండిపోవడంతో పరీవాహక ప్రాంతాలతోపాటు ప్రాజెక్టుల్లో కూడా నీరు చేరక రైతు పరిస్థితి అధ్వానంగా తయారైంది. జిల్లాలో నదులు, ఏటి పరీవాహక ప్రాంతాల్లో సుమారు 40 మండలాల వరకు వున్నాయి. వర్షాభావ పరిస్థితి ఇలాగే కొనసాగితే పరీవాహక ప్రాంతంలో కూడా కరువు దరువు తప్పదు.



చుక్క నీరు లేని చిత్రావతి నది

జిల్లా సమగ్రాభివృద్ధే ధ్యేయం : మంత్రి

కడప, సెవెన్‌రోడ్స్ : సాగులో మంచి ఫలితాలు సాధించేందుకు జిల్లాలో ఇప్పటి వరకు 31,927 మట్టి నమూనాలు పరీక్షించి 1.65 లక్షల మంది రైతులకు ఫలితాల కార్డులు అందజేశామని రాష్ట్ర వ్యవసాయ శాఖ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. కడప పోలీసు పేరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 71వ స్వాతంత్ర్య వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి సందేశమిచ్చారు. రైతులకు వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, రాయితీపై అందజేసేందుకు రూ.43.19 కోట్లు మంజూరు చేశామన్నారు. ఉద్యాన పంటల రైతులకు ప్రయోజనం చేకూర్చేందుకు ఉద్యాన సమగ్రాభివృద్ధి మిషన్, రాష్ట్ర ప్రణాళిక, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కింద ఈ సంవత్సరం రూ.29.19 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఉద్యాన రైతులకు రూ.67.35 కోట్లు రుణమాఫీ చేశామన్నారు. ఈ సంవత్సరం 28200 హెక్టార్లలో సూక్ష్మసేద్యపు పరికరాల ఏర్పాటు లక్ష్యం కాగా ఇప్పటికి 17 వేల హెక్టార్లలో ఏర్పాటు చేశామన్నారు. పాడి సంపదను పెంపొందించేందుకు క్షీరసాగర పథకం కింద రూ.3.47 కోట్లతో పశువులు, దూడలకు బీమా సౌకర్యం కల్పించామని ఏపీ కార్ల్ అభివృద్ధికి వ్యవసాయానుబంధ శాఖల ద్వారా చర్యలు చేపట్టామన్నారు. కడప వ్యవసాయ మార్కెట్ కమిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

గండికోట ఎత్తిపోతల ద్వారా 37 వేల ఎకరాలకు సాగునీరు

గాలేరు-నగరి మొదటిదశ పనులు ఈ సంవత్సరం డిసెంబర్‌లోగా పూర్తవుతాయని, రెండోదశ పనులు కూడా పురోగతిలో వున్నాయన్నారు. గండికోట ఎత్తిపోతల పథకం కింద నూతనంగా 37 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టామని మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. పైడిపాలెం జలాశయంలోకి ఎత్తిపోతల ద్వారా నీటిని మళ్లించి పంటలను కాపాడామని, మైలవరం రిజర్వాయర్ కాలువ ఆధునికీకరణ ద్వారా 75 వేల ఎకరాలకు సాగునీరు, ప్రొద్దుటూరుకు తాగునీటి వసతి కల్పిస్తున్నామన్నారు. అలాగే పలు ప్రాజెక్టుల ద్వారా రైతాంగానికి సాగునీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. నీరు-చెట్టు కింద 3180 పనులకు గాను 2742 పనులు పూర్తి చేశామన్నారు. ఉపాధి హామీ పథకం కింద ఈ ఏడాది ఇప్పటి వరకు 1.80 లక్షల కుటుంబాలలోని 2.75లక్షల వేతనదారులకు పనులు కల్పించామన్నారు.

10.05 లక్షల సర్వీసులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా

జిల్లాలో 10.05 లక్షల విద్యుత్ సర్వీసులకు నాణ్యమైన విద్యుత్‌ను సరసమైన ధరలకు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం 33/11 కేవీ సబ్‌స్టేషన్లు 274 వున్నాయని ఈ సంవత్సరం మరో 11 సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కాగా ఈ ఏడాది ఇప్పటి వరకు 2146 వ్యవసాయ సర్వీసులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద ఇప్పటి వరకు నెలకు 50 యూనిట్ల లోపు వినియోగం వున్న వారికి ఉచిత విద్యుత్ ఇస్తున్నామని అయితే ప్రస్తుతం దాన్ని రాష్ట్ర ప్రభుత్వం 75 యూనిట్లకు పెంచిందన్నారు.

మహిళా సాధికారత మరింత బలోపేతం

మహిళా సాధికారతను మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. ఈ ఏడాది రూ.607 కోట్లు వడ్డీలేని రుణాలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 73.42 కోట్లు మంజూరు చేశామన్నారు. పెట్టుబడి నిధి కింద రెండు విడతలలో రూ.193 కోట్లు వారి ఖాతాలకు జమ చేశామన్నారు. స్త్రీ నిధి కింద రూ.27 కోట్లు మంజూరు చేశామన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద 2.43 లక్షల మంది వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, చేనేత కార్మికులకు రూ.26.36 కోట్లు పెన్షన్లు అందిస్తున్నామన్నారు. మహిళా మత్స్య కార్మికులు చేపల వ్యాపారం అభివృద్ధి చేసుకునేందుకు రూ.10 వేలు చొప్పున రివాల్వింగ్ ఫండ్ మంజూరు చేస్తున్నామని చెప్పారు.

గల్ఫ్ బాధితుల కోసం ప్రత్యేక యాప్

జిల్లా నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లినవారి స్థితిగతులను తెలుసుకునేందుకు కలెక్టర్, ఎస్పీల చొరవతో ఆగస్టు 1వ తేదీ నుంచి బంధం అనే యాప్‌ను ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. రెవెన్యూ, పోలీసు, డీఆర్‌డీఏ సమన్వయంతో గ్రామాలలో ఎస్‌హెచ్‌జీ మహిళల ద్వారా గల్ఫ్‌కు వెళ్లినవారి వివరాలను సేకరించి అక్కడ వారు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని అండగా నిలిచేందుకు సహాయసహకారాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. యాప్ రూపొందించడంలో కలెక్టర్, ఎస్పీల చొరవ ప్రశంసనీయమన్నారు.

జిల్లాలో 5 స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు

జిల్లాలో జాతీయ, రాష్ట్ర జిల్లాస్థాయి క్రీడాపోటీలకు జిల్లా నుంచి ఉత్తమ శ్రేణి క్రీడాకారులను తయారుచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియాల ద్వారా శిక్షణ ఇస్తున్నామన్నారు. ప్రస్తుతం జమ్మలమడుగు, వేంపల్లి, ప్రొద్దుటూరు, రాయచోటి, కడపలలో అన్ని వసతులతో 5 స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లను నిర్మిస్తున్నామని, ఒక్కో కాంప్లెక్స్‌కు రూ.2 కోట్లు వ్యయం చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా పలు శాఖలకు సంబంధించి సాధించిన ప్రగతిని వివరించారు. ఈ వేదికపై మార్కెటింగ్ మంత్రి ఆదినారాయణరెడ్డి, కలెక్టర్ బాబూ రావునాయుడు, ఎస్పీ బాబూజీలు ఆశీనులయ్యారు. కార్యక్రమంలో ఎంపీ సీఎం రమేష్, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ మల్లెల లింగారెడ్డి, బద్వేలు ఎమ్మెల్యే జయరాములు, ఎమ్మెల్సీ బీటెక్ రవి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రమణారెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి (వాసు), ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్, డిప్యూటీ మేయర్ ఆరిఫుల్లా, టీడీపీ రాయలసీమ శిక్షణ శిబిరం డైరెక్టర్ రాంగోపాల్‌రెడ్డి, పార్టీ నాయకులు విశ్వనాథరెడ్డి, జిలానీబాషా, సుభాన్‌బాషా, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



కడప నగరం బీఎస్ తాండా స్కూల్‌లో జెండా వందనం చేస్తున్న బీజేపీ రాష్ట్ర కిసాన్‌మోర్చా ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి శ్రీరామచంద్రారెడ్డి, హెచ్‌ఎం సుజాతమ్మ

అక్రమార్కుల చెట్ట'పట్టా'ల్...!

బద్వేలు : కాశినాయన, అట్లూరు మండలాల్లో భారీ ఎత్తున భూ ఆక్రమణలు జరిగాయి. నేతలు, అధికారులు అండగా ఉంటే ఏమైనా చేయవచ్చు, ఎంతటి రికార్డులైనా మాయం చేయవచ్చు. ఉన్నవి దాచేయవచ్చు, లేనివి సృష్టించవచ్చు, స్థానికేతరులకు వందలాది ఎకరాలు భూములు కట్టబెట్టవచ్చునని నిరూపించారు ఆక్రమణదారులు. ఇదీ అట్లూరు, కాశినాయన మండలాల్లో భూముల అవినీతి బాగోతం. కాశినాయన మండలం అక్కెంగుండ్ల కొండలో జరిగిన అవినీతే ఇందుకు ఉదాహరణ. వందలాది ఎకరాలు, ప్రభుత్వభూమిని అసైన్డ్ కమిటీ ఆమోదం లేకుండా అధికారులు పట్టాలు రాసి ఇచ్చారు. హైదరాబాదు, గుంటూరు, బెంగుళూరు, వరంగల్, రాజమండ్రి, ప్రకాశం, కడపకు చెందిన వారికి అక్కెంగుండ్ల కొండల్లో 130 నుంచి 153 సర్వేనెంబర్లలో వందలాది ఎకరాల ప్రభుత్వభూములు స్వాధీనమయ్యాయి. వీరు దర్జాగా ఆక్రమించిన భూములకు కంచె ఏర్పాటు చేసుకొని పలు రకాల పంటలు సాగు చేసుకుంటున్నారు. ఒక్కొక్కరూ 150, 400 ఎకరాల ప్రభుత్వభూమిని అప్పనంగా ఆక్రమించుకొని తమ కబంధహస్తాల్లో ఉంచుకున్న విషయం రెవిన్యూ అధికారులకు తెలిసినప్పటికీ ఎలాంటి చర్యలు లేవు. దీనికి కారణం వారికి ఉన్న రాజకీయ అండదండలు. రాజకీయపలుకుబడి, చేతుల్లో పైసలు ఉంటే ఎన్ని ఎకరాలైనా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నా అడిగేవారు దిక్కులేదు అన్నదానికి ఇది చక్కటి ఉదాహరణ అని చెప్పవచ్చు. ఉన్న సర్వేనెంబర్లను కూడా మాయం చేసి కొత్త సర్వేనెంబర్లు సృష్టించారన్న ఆరోపణలు లేకపోలేదు. అక్కెంగుండ్ల పరిధిలో సర్వేనెంబర్ 192లో 7019.84 ఎకరాలు భూమి ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయి. ఇందులో అటవీ భూమి కూడా ఉంది. గతంలో 40 ఎకరాలు 7 విడతల్లో భూ పంపిణీ కార్యక్రమం ద్వారా పేదలకు పంచిపెట్టారు. గతంలో 78 ఎకరాలు ప్రభుత్వభూమిగా నమోదు అయిందని, రిజిస్టర్ చేయించేదానికి వీలు ఉండదని చెప్పిన రెవిన్యూ అధికారులు మళ్లీ అదే సర్వేనెంబర్‌లో ఉన్న భూమి రిజిస్ట్రేషన్‌కు అనుమతులు ఇవ్వాలంటూ కోరడంబట్టి చూస్తే, ఇక్కడ జరిగిన భూఅక్రమాలు అధికారుల ప్రమేయంతోనే జరిగాయన్న దానికి ఊతం లభిస్తోంది. అట్లూరు మండలంలో కూడా భారీ ఎత్తున భూ ఆక్రమణలు జరిగాయి. ఓ వీఆర్వో స్థాయి అధికారే ఈ మండలంలో భూఆక్రమణలకు తెరలేపాడు. విచ్చలవిడిగా ఆన్ లైన్‌లో భూముల నమోదు చేపట్టారు. భూములు ఉన్నవారికి లేనట్లుగా చూపి, అక్రమంగా భూములను పొందారు. మాడుపూరు సర్వేనెంబర్ 806లో అప్పటి వీఆర్వో, ప్రస్తుత ఓ వీఆర్వోలు కలసి బినామీ పేర్లతో 30 ఎకరాలు ప్రభుత్వభూమిని ఆన్ లైన్ ఎక్కించి దర్జాగా ఆ భూమిని విక్రయించారు. కొంత మంది దళితుల భూములు కూడా వేరేపేర్లతో ఆన్ లైన్ చేయించుకున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. 382/1, 382/2, 393/1 సర్వేనెంబర్లలో భారీ ఎత్తున స్థానికేతరులు భూ ఆక్రమణలకు పాల్పడినట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. ఇలా అట్లూరు మండలంలో కూడా భారీస్థాయిలో భూ ఆక్రమణలు జరిగాయి. అట్లూరు, కాశినాయన మండలాల్లో జరిగిన భూకుంభకోణాలపై జిల్లా కలెక్టర్ విచారణ చేపడితే మరిన్ని భూ ఆక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు లేకపోలేదు. మరి జిల్లా యంత్రాంగం అట్లూరు, కాశినాయన మండలాల్లో జరిగిన భూమాయపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం మరి. ఇటీవల ఈ రెండు ప్రాంతాల్లో భూఆక్రమణలపై అఖిలపక్షం నేతలు పర్యటించి ఆయా భూములను స్వయంగా పరిశీలించారు. దీనిపై వారు అధికారులకు ఫిర్యాదు చేసినా ఏమీ చర్యలు కనిపించలేదు.

మినీ లోకం



ఇదేదో ముందే చెప్పింటే రాజీనామా చేసే వాణ్నే కాదు మేడమ్...!

స్వరాజ్యమా.. ఇది సారా రాజ్యమా...

● మహిళల కన్నీళ్లతో చంద్రబాబుకు చరమగీతం తప్పదు ● గాంధీరాజ్యం పోయి బ్రాందీ రాజ్యం తెచ్చారు
● మద్యం దుకాణాలు ఎత్తివేయాలని ఐక్యవేదిక ఉద్యమం




మాట్లాడుతున్న జయశ్రీ, పుట్టపర్తి సర్కిల్‌లో బ్రాందీషాపులు ఎత్తివేయాలని మానవహారం

ప్రొద్దుటూరు అర్బన్: స్వరాజ్యాన్ని సారా రాజ్యంగా మార్చిన చంద్రబాబుకు మహిళల కన్నీళ్లే ఆయన పాలనకు చరమగీతం పాడుతాయని మానవహక్కుల వేదిక జిల్లా కన్వీనర్ జయశ్రీ విమర్శించారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పుట్టపర్తి సర్కిల్‌లో మద్యం వ్యతిరేక ఐక్యవేదిక ఆధ్వర్యంలో వసంతపేటలోని 5 మద్యం దుకాణాలు ఎత్తివేయాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశానికి ఐక్యవేదిక కన్వీనర్ బొర్రా రామాంజనేయులు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జయశ్రీ మాట్లాడుతూ ప్రొద్దుటూరులో మద్యం దుకాణాలు ఎత్తివేయాలని నెల రోజులుగా మహిళలు ఉద్యమిస్తుంటే చంద్రబాబుకు వినబడకున్నా స్థానిక టీడీపీ నేతలకు వినపడదా లేదా కన పడదా అని ప్రశ్నించారు. మద్యం దుకాణాలతోనే మీ రాజకీయ పతనం జరగకుండా చూసుకోమని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొర్రె శ్రీనివాసులు మాట్లాడుతూ మద్యం వ్యతిరేక ఉద్యమాన్ని టీడీపీ ప్రభుత్వం తక్కువ అంచనా వేస్తోందన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో మహిళలు మద్యానికి వ్యతిరేకంగా పోరాడుతున్నారన్నారు. సీపీఐ కార్యదర్శి రామయ్య మాట్లాడుతూ బ్రాందీషాపులు వద్దు, ఉక్కు ఫ్యాక్టరీ పెట్టండి ఉపాధి దొరుకుతుందని ప్రభుత్వాన్ని కోరితే స్పందించదన్నారు. సీపీఎం కార్యదర్శి సత్యం మాట్లాడుతూ మద్యం పాలసీతో ప్రభుత్వ ఆదాయమే కాకుండా నేతలకు ఆదాయం ఉండడంతోనే నేతలు నోరు మెదపరన్నారు. రచయిత జింకా సుబ్రమణ్యం మాట్లాడుతూ నేటి పాలకులు గాంధీ రాజ్యాన్ని బ్రాందీ రాజ్యంగా మార్చి వేశారన్నారు. విరసం రాష్ట్ర కార్యదర్శి వరలక్ష్మి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం మత్తు పదార్థాలను నిషేధించాలని ఉంటే ప్రభుత్వాలు వాటికి తిలోదకాలు ఇచ్చాయన్నారు. చైతన్య మహిళా సంఘం కోకన్వీనర్ సర్తాజ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం రోజు మహిళా భద్రతపై ఆందోళన చేసే పరిస్థితి ఈ ప్రభుత్వాలు కల్పించాయంటే సిగ్గుచేటు కాదా అని నిలదీశారు. ఆర్‌ఎస్‌ఎఫ్ పట్టణ కన్వీనర్ ఓబులేసు మాట్లాడుతూ మద్యపానంతో నైతిక విలువలను దిగజార్చుతుందన్నారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి విజయలక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబు మద్యం ఆదాయం కోసం అన్ని నిబంధనలు తుంగలో తొక్కారన్నారు. మద్యం దుకాణాలు ఎత్తివేయించకుంటే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని మద్యం వ్యతిరేక ఐక్యవేదిక హెచ్చరించింది. కార్యక్రమంలో ప్రజానాట్య మండలి కళాకారులు రమణ, ప్రకాష్, పద్మ, సర్తార్ బృందం సారా వ్యతిరేకంగా పాడిన పాటలు చైతన్యపరిచాయి. కార్యక్రమంలో న్యాయవాది కొండారెడ్డి, జమాతే ఇస్లామిక్ హింద్ నేతలు సయ్యద్ జిలాన్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు నజీర్, లూతర్ ప్రసాద్, మహిళా సమాఖ్య కార్యదర్శి సరస్వతి, మున్ని, ఏఐటీయూసీ సుబ్బరాయుడు, మద్యం వ్యతిరేక ఐక్య వేదిక కన్వీనర్ పద్మ, ప్రజాచైతన్య సమాఖ్య నేతలు శివనారాయణ, కృష్ణయ్య యాదవ్, లక్ష్మినారాయణ, చిట్టి, మధు పాల్గొన్నారు.

లక్ష్మణ రేఖ దాటితే... ఇంటికే

● ఏపీఎండీసీ ఎండీ వెంకయ్యచౌదరి




సిబ్బందితో మాట్లాడుతున్న ఏపీఎండీసీ ఎండీ వెంకయ్యచౌదరి,
పారిశ్రామిక వేత్తలతో వ్యాపార లావాదేవీలపై మాట్లాడుతున్న ఎండీ వెంకయ్యచౌదరి

ఓబులవారిపల్లె: ఏపీఎండీసీలో సర్వీసు రూల్స్ బ్రేక్ చేసి అతిక్రమించి లక్ష్మణ రేఖ లాంటి ఏపీఎండీసీ యాజమాన్యం ఆదేశాలు పాటించక ఇష్టారాజ్యంగా వ్యవహరించే కార్మికులైనా, అధికారి అయినా ఇంటికి పంపడం తథ్యమని ఏపీఎండీసీ మేనేజింగ్ డైరెక్టర్ వెంకయ్యచౌదరి కార్మికులను హెచ్చరించారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పతాక ఆవిష్కరణకు వచ్చిన ఎండీ వెంకయ్యచౌదరి కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి చట్టపరంగా, ప్రభుత్వ పరంగా ఏపీఎండీసీ సంస్థ నుంచి చెందాల్సిన ఏ బెనిఫిట్స్ అయినా అందించేందుకు యాజమాన్యం సిద్ధంగా ఉందన్నారు. కార్మికుల సంక్షేమానికి లోబడే సంస్థ కూడా పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఇటువంటి నేపథ్యంలో కష్టపడి పనిచేసి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. అయితే సర్వీసు రూల్స్‌కు వ్యతిరేకంగా ఏ ఉద్యోగి అయినా ప్రవర్తిస్తే విధుల నుంచి నిర్మొహమాటంగా తొలగిస్తామని స్పష్టం చేశారు. కొందరైతే ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తూ క్రమశిక్షణను ఉల్లంఘిస్తున్నారని తెలిపారు. ఇటువంటి వారికి ఒకటి రెండు అవకాశాలు ఇచ్చి తరువాత నేరుగా ఇంటికి పంపుతామన్నారు. ప్రతి ఉద్యోగికి స్కిల్ డెవలప్‌మెంట్ కోసం శిక్షణ ఇస్తామన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో వ్యాపారం అంతంత మాత్రంగానే ఉండి ఈ నేపథ్యంలో అందరూ కష్టపడి పనిచేస్తే సంస్థ బాగుపడుతుందన్నారు. తాను మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నంత వరకు కష్టపడి పనిచేసే ఏ కార్మికుడికి అన్యాయం జరగదని, తప్పులు చేసే వారికి దండన తప్పదన్నారు. అనంతరం ఇటీవల ఏపీఎండీసీ యాజమాన్యం ఏర్పాటు చేసిన నిఘా కెమెరాలను పరిశీలించారు. పరిశీలన అనంతరం ఏపీఎండీసీ వ్యూ పాయింట్ ద్వారా గనులను పరిశీలించారు. వేబ్రిడ్జీలు, పనితీరు, భవిష్యత్తులో వేబ్రిడ్జీల నిర్వహణపై తీసుకోవాల్సిన పటిష్టమైన చర్యల గురించి చర్చించారు.

ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కేథార్‌నాథ్‌రెడ్డితో పాటు పారిశ్రామికవేత్తలు మాచినేని విశ్వేశ్వర నాయుడు, విక్రమ్‌రెడ్డి, టీడీపీ రైల్వేకోడూరు ఇన్‌చార్జి విశ్వనాథనాయుడు, మాదిరి పాఠశాల నిర్మాణ కాంట్రాక్టర్, ఏపీఎండీసీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అందించి

సార్థకతను పొందాలి

● జిల్లా కలెక్టర్ బాబూరావునాయుడు

కడప, అర్బన్: అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి, పేద ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందించి సార్థకతను పొందాలని జిల్లా కలెక్టర్ బాబూరావునాయుడు అన్నారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 71వ భారత స్వాతంత్ర్య దినోత్సవం చేసుకుంటున్నా ఇంకా పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించలేకపోతున్నామన్నారు. అందుకు అధికారులు చేస్తున్న ఉద్యోగంతో పాటు పేద ప్రజలకు సాంఘిక, ఆర్థిక వృద్ధికి పాటుపడి పనిచేసి సార్థకత పొందాలన్నారు. తాను జిల్లాలో విరివిగా పర్యటనలు చేయడం జరిగిందని, ఇందులో పేద ప్రజల కష్టాలను స్వయంగా చూడడం జరిగిందన్నారు. అధికారులు అందుబాటులో ఉన్న వనరులతోనే అప్రమత్తంగా ఉండి సమస్యలను పరిష్కరించాలన్నారు. పల్లెల కోసం కార్యక్రమం ద్వారా అధికారులు సిబ్బంది గ్రామాల్లో అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. తొలుత ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్-2 శివారెడ్డి, డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి, సీపీఓ తిప్పేస్వామి, ఐసీడీఎస్ పీడీ మమత, సాంఘిక సంయుక్త ఏడీ, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిపక్షానికి ప్రజలు బుద్ధి చెబుతారు



విలేకర్లతో మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

లక్కిరెడ్డిపల్లె: ప్రతిపక్ష నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి కుట్రలు, కుతంత్రాలకు నంద్యాల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గానికి నీరందించి పంటలను ఆదుకున్న ఘనత సీఎం చంద్రబాబునాయుడుదన్నారు. జగన్ నైజం తొందరలో బయట పడుతుందని, ఆయన ఆలోచనలు నంద్యాల ప్రజలు తిప్పికొడతారన్నారు. 13 కేసుల్లో సీబీఐ చేతుల్లో చిక్కుకున్న జగన్ ముఖ్యమంత్రిని విమర్శించే అర్హత, హక్కు ఉందా అని ప్రశ్నిస్తున్నామన్నారు. తప్పుడు ప్రచారాలు, భాషతీరు మార్చుకోకపోతే ప్రతిపక్షానికే పుట్టగతులుండవన్నారు. అలాగే శ్రీశైలం, క్రిష్ణా జలాల ద్వారా వెలిగల్లు ప్రాజెక్టుకు నీరందిస్తారని, దీనికి సీఎంకు ప్రతిపాదనలు పెట్టామని, నాబార్డు ద్వారా మంజూరైన వెంటనే టెండర్లు పిలుస్తామన్నారు. రాయచోటి మండలంలోని 8 గ్రామాలకు 22 కోట్లతో తాగునీరందిస్తామన్నారు. అలాగే ఝరికోన నుంచి లక్కిరెడ్డిపల్లె, రామాపురం మండలాలకు మధ్యలో ఆగిపోయిన పనులు రూ.35 కోట్లతో లక్కిరెడ్డిపల్లె మండలానికి తాగునీరు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కాలాడి ప్రభాకర్‌రెడ్డి, టీడీపీ మండల యువనాయకుడు వినయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మంత్రి సోమిరెడ్డి నుంచి ఉత్తమ ప్రశంసాపత్రం అందుకుంటున్న శివారెడ్డి, జేసీ-2



నాగేశ్వరరావు
స్పెషల్ కలెక్టర్, జీఎన్ఎస్ఎస్

విజయకుమార్
పీడీ, డ్వామా

మధుసూదన్‌రెడ్డి
పీడీ, ఏపీఎంఐపీ

చంద్రమౌళీశ్వరరెడ్డి
కమిషనర్, కడప నగరపాలక సంస్థ

శ్రీలక్ష్మి
ఈడీ, ఎస్సీ కార్పొరేషన్

రామచంద్రారెడ్డి
ఈడీ, బీసీ, కాపు కార్పొరేషన్

తిప్పేస్వామి
చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్

సి.హెచ్.సుబ్రహ్మణ్యం
జిల్లా పంచాయతీ అధికారి

శైలజ
జిల్లా విద్యాశాఖాధికారి

ప్రతాప్‌రెడ్డి
ఆర్‌జేడీ, స్కూల్ ఎడ్యుకేషన్

ఎస్.వి.ప్రసాద్
పీడీ, హౌసింగ్

అబ్దుల్‌రఫీక్
ఏడీ, ఐఅండ్‌పీఆర్

రాగూర్‌నాయక్
జేడీ, వ్యవసాయశాఖ

మోక్షేశ్వరుడు
డీఎంహెచ్‌వో



ప్రశంసాపత్రం అందుకుంటున్న చినరాముడు, కడప ఆర్డీవో



హనుమాన్‌ప్రసాద్
ఏడీ, ఎస్అండ్ఎల్ఆర్

నాగేశ్వర్‌రావు
ఎస్ఈ, పంచాయతీరాజ్

సంజీవరాడు
ఎస్ఈ, ఆర్‌డబ్ల్యుఎస్

ఖాదర్‌వల్లి
డీఎఫ్‌వో, రాజంపేట

రవిశంకర్
డీఎఫ్‌వో, ప్రొద్దుటూరు

గోపాల్‌రెడ్డి
ఎస్ఈ, మైనర్ ఇరిగేషన్

బసిరెడ్డి
జిల్లా ట్రాన్స్‌పోర్టు కమిషనర్

వెంకటరామయ్య
ఈఈ, మైనర్ ఇరిగేషన్

సోమశేఖర్
డీఎఫ్‌వో, సోషల్ ఫారెస్ట్రీ

నాగేశ్వర్‌రెడ్డి
డీఎస్పీ, సీసీఎస్

భక్తవత్సలం
డీఎస్పీ, ట్రాఫిక్

శ్రీనివాసులు
ఎస్‌డీపీవో, మైదుకూరు

పురుషోత్తంరాజు
సీఐ, డీఎస్‌బీ

ఓబులేసు
సీఐ, ప్రొద్దుటూరు రూరల్

స్వాతంత్ర్య దినోత్సవ చిత్రాలు



పెరేడ్‌ను పరిశీలిస్తున్న మంత్రులు సోమిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, కలెక్టర్, ఎస్పీ



వేడుకల్లో పాల్గొన్న ఎంపీ సీఎం రమేష్, బీటెక్ రవి, జయరాములు, లింగారెడ్డి



విద్యార్థినీ, విద్యార్థుల నృత్యం



విద్యార్థుల పిరమిడ్ విన్యాసం



వేడుకల్లో జిల్లా జడ్జి శ్రీనివాస్, న్యాయమూర్తులు



అతి పెద్ద జాతీయ జెండాను పరిశీలిస్తున్న మంత్రులు, ఎంపీ, తదితరులు



సేంద్రియ పద్ధతిలో సాగు చేసిన బొప్పాయిని మంత్రికి చూపిస్తున్న రైతు వెంకటేశ్



వేడుకల్లో టీడీపీ నాయకులు హరిప్రసాద్, సుభాన్‌బాషా, అమీర్‌బాబు





కడప పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో దేశభక్తి గీతానికి నృత్యం చేస్తున్న వివిధ పాఠశాలల విద్యార్థినులు



మంత్రి నుంచి పోలీస్ మెడల్ అందుకుంటున్న షౌకత్‌అలీ, డీఎస్పీ



రిషికేశ్వర్‌రెడ్డి
ఏఎస్పీ, ఏఆర్

శివారెడ్డి
సీఐ, ప్రొద్దుటూరు

ఎస్‌కెఆర్ రాజు
ఏఎస్ఐ

నారాయణరాజు
హెచ్‌సీ, ఎస్‌బీ

అమీర్‌ఆజం
హెచ్‌సీ

ఖాదర్‌వల్లి
హెచ్‌సీ

హనుమంతునాయక్
సీఐ, మైదుకూరు

నాయకుల నారాయణ
సీఐ

రాజరాజేశ్వర్‌రెడ్డి
ఎస్ఐ, తాలూకా

మైనుద్దీన్
ఎస్ఐ, రాయచోటి

విశ్వనాథరెడ్డి
హెచ్‌సీ, కడప సీసీఎస్

యోగయ్య
హెచ్‌సీ, కడప ట్రాఫిక్

జగన్నాథరావు
పీసీ, కడప వన్‌టౌన్

ప్రభాకర్‌రెడ్డి
అగ్రికల్చర్ ఆఫీసర్, జేడీ కార్యాలయం



మంత్రి నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న కాంబల్లె సర్పంచ్ ఉమాదేవి, రాంగోపాల్‌రెడ్డి



వరలక్ష్మి
సర్పంచ్, హిమకుంట్ల

సి.ప్రతాప్
ఈఈ, టీజీపీ

సూర్యకుమారి
నర్సింగ్ సూపరింటెండెంట్, రిమ్స్

డాక్టర్ చంద్రశేఖర్
హెచ్‌వోడీ, ఫిజియాలజి, రిమ్స్

ఆనంద్
సూపరింటెండెంట్, ఆర్అండ్‌బీ

గీతారాణి
పీఏ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్అండ్‌బీ

మల్లికార్జున
ఆర్అండ్‌బీ

వాసుదేవరెడ్డి
ఎంవీఐ, ప్రొద్దుటూరు

సుధాకర్‌రెడ్డి
ఎంవీఐ, కడప

గౌస్‌బాషా
ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్

రామ్మోహన్
డీఈఈ, కన్సల్టెన్సీ, హౌసింగ్

స్వాతి
అసిస్టెంట్ సూపరింటెండెంట్, ఎక్సైజ్

భవానీశంకర్
వీఆర్‌వో, చిన్నచౌకు

జి.ఉదయ్‌కుమార్
స్టెనో, ఆర్‌జేడీ సీఈ

KIND : JLHJMOCE :: BEST : ------

పోలిక పరీక్ష

మోడల్ - 2

1. **GAME: EmAg :: PLAY : -------**
ఎ) YaLp బి) YAlp సి) yalP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: Game పదాన్ని అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తదుపరి చిన్న అక్షరం విధానంలో రాశారు. అలాగే PLAYను అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తరవాత చిన్న అక్షరం రాస్తే YaLp సమాధానమవుతుంది.

2. **RENT: UOFS :: SOFT : --------**
ఎ) UHQT బి) VGQT సి) UGPT డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: RENTకు+1 చేస్తే R +1 = S, E+1 =F, N + 1 = O, T+ 1 = U అంటే SFOU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UOFS అయింది. అలాగే SOFT కు +1 చేస్తే తదుపరి అక్షరాలు S+ 1 = T, O + 1 = P, F + 1 = G, T + 1 = U, అంటే TPGU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UGPT సమాధానమవుతుంది.

3. **KIND : JLHJMOCE :: BEST : ------**
ఎ) ACDERSTU బి) ACDFRTSU
సి) AFCDRSTU డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: K కు వెనక, తదుపరి అక్షరాలు J L
I కు వెనక, తదుపరి అక్షరాలు H J
N కు వెనక, తదుపరి అక్షరాలు M O
D కు వెనక, తదుపరి అక్షరాలు C E
వీటిని వరసగా రాస్తే JLHJMOCE
అలాగే BEST లోని ప్రతి అక్షరానికి వెనక, తదుపరి అక్షరాలు రాస్తే ACDFRTSU సమాధానమవుతుంది.

4. **FOUND: ENTMC :: GIVEN : -----**
ఎ) FHUDM బి) EGVCM
సి) FHVCM డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: FOUND పదంలోని ప్రతి అక్షరానికి -1 చేయాలి. అంటే అక్షరం వెనక అక్షరం రాయగా
F-1= E, O-1= N, U-1 = T, N-1 = M, D- = C అంటే ENTMC
అలాగే GIVENలో ప్రతి అక్షరానికి - 1/వెనక అక్షరం రాస్తే
G - 1 = F, I - 1 = H, V - 1 = U, E - 1 = D, N - 1 = M
FHUDM సమాధానమవుతుంది.

5. **SMILE : DKHLR :: EXIST : -------**
ఎ) RSHWD బి) SRHWD
సి) RSHDW డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: SMILE పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాస్తే
S - 1= R, M- 1 = L, I - 1 = H, L- 1 = K, E - 1 = D
అంటే RLHKD దీనిని రివర్స్‌లో రాస్తే DKHLR అయింది. అలాగే EXIST పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాసి తరవాత వాటిని రివర్స్‌లో రాస్తే SRHWD సమాధానమవుతుంది.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

6. **MAP : 30 :: AIM : --------**
ఎ) 23 బి) 24 సి) 26 డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MAPలో M అంటే 13వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. P అంటే 16వ అక్షరం. 13+1+16= 30. అలాగే AIMలో A అంటే మొదటి అక్షరం, I అంటే 9వ అక్షరం, M అంటే 13వ అక్షరం కాబట్టి 1 + 9 + 13 = 23 సమాధానమవుతుంది.

7. **EXAM: VCZN :: NOTE :-------**
ఎ) MLGV బి) GLVM
సి) GLMV డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: సవ్యదిశలో అయిదో అక్షరం E
అపసవ్య దిశలో అయిదో అక్షరం V
సవ్యదిశలో 24వ అక్షరం X
అపసవ్యదిశలో 24వ అక్షరం C
సవ్యదిశలో మొదటి అక్షరం A
అపసవ్యదిశలో మొదటి అక్షరం Z
సవ్యదిశలో 13వ అక్షరం M
అపసవ్యదిశలో 13వ అక్షరం N
అలాగే NOTEకు అపసవ్యదిశలో ఆయా సంఖ్యల అక్షరాలు రాస్తే MLGV సమాధానమవుతుంది

8. **CALM : 158 :: LONG: --------**
ఎ) 130 బి) 148 సి) 120 డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: అపసవ్యదిశలో 24 వ అక్షరం C
అపసవ్యదిశలో 26 వ అక్షరం A
అపసవ్యదిశలో 15 వ అక్షరం L
అపసవ్యదిశలో 14వ అక్షరం M
24 + 26 + 15 + 14 = 79. దీనికి రెట్టింపు 158
అలాగే LONG లోని అక్షరాలకు అపసవ్యదిశలో సంఖ్యలు వరసగా
15 + 12 + 13 + 20 = 60. దీనికి రెట్టింపు 120

9. **PARTNER: OBPUKFN :: CREATOR : -------**
ఎ) BSCBNPQ బి) BSCBQPN
సి) BBCSPQN డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
16 1 18 20 14 15 18 3 18 5 1 20 15 18
P A R T N E R C R E A T O R
-1 +1 -2 +1 -3 +1 -4 -1 +1 -2 +1 -3 +1 -4
O B P U K F N B S C B Q P N
15 2 16 21 11 6 14 2 19 3 2 17 16 4

10. **MISTAKE : IAEMSTK :: TEACHER: -------**
ఎ) EAETCHR బి) TACHEER
సి) ACETEHE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MISTAKE పదంలో అచ్చులకు (A, E, I, O, U) సంబంధించిన అక్షరాలను ముందుగా, తదుపరి మిగిలిన అక్షరాలు రాశారు. అలాగే TEACHER పదంలో అచ్చుల అక్షరాలు ముందుగా రాసి తరవాత మిగిలిన అక్షరాలు రాస్తే EAETCHR సమాధానమవుతుంది

11. **COUSIN: NSOCUI :: REASON:--------**
ఎ) NRSEAO బి) AESONR
సి) NSERAO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:
1 2 3 4 5 6 6 4 2 1 3 5
C O U S I N N S O C U I
1 2 3 4 5 6 6 4 2 1 3 5
R E A S O N N S E R A O

12. **KING : TMRP :: NIKE : ------**
ఎ) PRVM బి) VPRM సి) PRMY d) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: KING పదాన్ని రివర్స్‌లో రాస్తే GNIK ఇప్పుడు
సవ్య దిశలో ఏడో అక్షరం G
అపసవ్యదిశలో ఏడో అక్షరం T
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
ఇప్పుడు KING పదం TMRPగా మారింది
అలాగే NIKE పదాన్ని రివర్స్‌లో రాయగా EKIN వస్తుంది. ఇప్పుడు
సవ్యదిశలో 5వ అక్షరం E
అపసవ్యదిశలో 5వ అక్షరం V
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
కాబట్టి VPRM సమాధానమవుతుంది

13. **EAR : 90 :: BIG : --------**
ఎ) 126 బి) 128 సి) 104 డి) 118
సమాధానం: ఎ
వివరణ: EAR పదంలో వర్ణమాల ప్రకారం E అంటే 5వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. R అంటే 18వ అక్షరం. 5, 1, 18 లను గుణించగా 90 వస్తుంది. అలాగే BIG పదంలో B అంటే 2వ అక్షరం, I అంటే 9వ అక్షరం, G అంటే 7వ అక్షరం. 2, 9, 7 లను గుణించగా 126 వస్తుంది. సమాధానం 126

14. **SMILE : TOLPJ :: LAUGH : --------**
ఎ) CKMMX బి) MCXKM
సి) CXKMM డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
19 13 9 12 5 12 1 21 7 8
S M I L E L A U G H
+1 +2 +3 +4 +5 +1 +2 +3 +4 +5
T O L P J M C X K M
20 15 12 16 10 13 3 24 11 13

15. **ICE: HAB::BIG : -------**
ఎ) AGD బి) DAG సి) GAD డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:
9 3 5 2 9 7
I C E B I G
-1 -2 -3 -1 -2 -3
H A B A G D
8 1 2 1 7 4

16. **TABLE : UDGSN :: CHAIR: ----------**
ఎ) DKERAG బి) DKFPA
సి) DKFPZ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
20 1 2 12 5 3 8 1 9 18
T A B L E C H A I R
+1 +3 +5 +7+9 +1 +3 +5 +7+9
U D G S N D K F P A
21 4 7 19 14 4 11 6 16 27
గమనిక: Z తరవాత A ను 27వ అక్షరంగా భావిస్తారు

మోడల్ - 3

సంఖ్యలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో ఒక అంకెను దానికి ఒక రకమైన సంబంధాన్ని ఇస్తారు. మరో అంకె ఇచ్చి ఆ అంకెకు కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు.

1. **5: 125 :: 7: --------**
ఎ) 348 బి) 369 సి) 343 డి) 386
సమాధానం: సి
వివరణ: 5కి ఘనం 125 అలాగే 7 కి ఘనం 343

2. **11: 132 :: 14 : --------**
ఎ) 210 బి) 228 సి) 232 డి) 248
సమాధానం: ఎ
వివరణ: 11^2 + 11 = 121 + 11 = 132 అలాగే 14^2 + 14 = 196 + 14 = 210

3. **20:44:: 35: ----------**
ఎ) 85 బి) 74 సి) 88 డి) 92
సమాధానం: బి
వివరణ: 20 x 2 +4 = 44 అలాగే 35 x 2 +4 = 74 సమాధానమవుతుంది

4. **5:120:: 8: ---------**
ఎ) 502 బి) 512 సి) 508 డి) 504
సమాధానం: డి
వివరణ: 5 ఘనం 5^3 - 5 = 125 - 5= 120 అలాగే 8^3 - 8= 512 - 8 = 504

5. **3:27 :: 5: ---------**
ఎ) 120 బి) 125 సి) 315 డి) 425
సమాధానం: బి
వివరణ: 27 అనేది 3కి ఘనం అలాగే 125 అనేది 5కి ఘనం

6. **I + K : 60 :: L + T : ----------**
ఎ) 96 బి) 99 సి) 105 డి) 120
సమాధానం: ఎ
వివరణ: I + K అంటే 9 + 11 = 20. 20x3 = 60 I అంటే 9వ అక్షరం, K అంటే 11 వ అక్షరం అలాగే L + T అంటే 12 + 20 = 32. 32x 3= 96 L అంటే 12 వ అక్షరం, T అంటే 20 వ అక్షరం

7. **3: 81 :: 4 : ----------**
ఎ) 196 బి) 240 సి) 128 డి) 256
సమాధానం: డి
వివరణ: 3 x 3 x3 x 3 = 81 అలాగే 4 x 4 x 4 x 4 = 256

ఉద్యోగాలు

ముంబై పోర్ట్ ట్రస్ట్

ముంబై పోర్ట్ ట్రస్ట్ స్పోర్ట్స్ క్లబ్ - స్పోర్ట్స్ ట్రైనీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 56**
గేమ్స్ వారీ ఖాళీలు: అథ్లెటిక్స్ 5, షటిల్ బ్యాడ్మింటన్ 3, బాడీ బిల్డింగ్ 2, క్రికెట్ 8, ఫుట్‌బాల్ 9, హాకీ 9, కబడ్డీ 7, టేబుల్ టెన్నిస్ 2, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 5
అర్హత: ఆయా స్పోర్ట్స్ విభాగాలకు సంబంధించి జాతీయ/ అంతర్జాతీయ స్థాయిల్లో (2014, 2015, 2016 సంవత్సరాల్లో) పార్టిసిపేట్ చేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన ట్రైనీ స్పోర్ట్స్ అభ్యర్థులకు స్టయిపెండ్ కింద నెలకు రూ.15,000 + కిట్ రూ.10,000(ఏడాదికి) + మెడిక్లెయిమ్ + యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ రూ.3,500(ఏడాదికి) చెల్లిస్తారు. షేరింగ్ బేసిస్ మీద నివాస సౌకర్యం కల్పిస్తారు.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: Jt General Secretary Mumbai Port Trust Sports Club, 2nd Floor, Railway Managers Building, Ramjibhai Jamani Marg, Near Vasant hotel, Ballard Estate, Mumbai - 400001
వెబ్‌సైట్: http://mumbaiport.gov.in

నిట్ రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)- **టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 203**
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
అర్హత: బిఇ/ బిటెక్/ బిఆర్క్/ ఎం ఆర్క్/ ఎంబిఏ/ పీజీడీబీఎంతోపాటు పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.nitrkl.ac.in

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?

ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్

3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు

4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్

5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో ఐరిష్ రిపబ్లిక్ కన్లకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమవేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు

7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటిషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్

8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949

11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65

12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని

13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్

14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్

15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం

16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు


కొమ్ము సుందర్‌రాజు

17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8

18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం

19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం

21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)

23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్గించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ

25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)

26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) అర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ

28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ

30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24

32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002

33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ

35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ

36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)

37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)

38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ

39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)

40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ

41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ

42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)

43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియొరరీ

44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ

45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ

46. పార్లమెంట్, శాసనసభ్యులు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ

47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు షరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్

49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్

50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

1) ఎ	9) డి	17) బి	25) డి	34) ఎ	43) ఎ
2) సి	10) బి	18) బి	26) డి	35) బి	44) సి
3) సి	11) సి	19) డి	27) సి	36) సి	45) ఎ
4) డి	12) డి	20) సి	28) డి	37) డి	46) బి
5) ఎ	13) ఎ	21) ఎ	29) ఎ	38) ఎ	47) బి
6) బి	14) సి	22) బి	30) బి	39) ఎ	48) డి
7) సి	15) బి	23) సి	31) సి	40) సి	49) డి
8) ఎ	16) ఎ	24) ఎ	32) ఎ	41) డి	50) ఎ
			33) సి	42) ఎ	

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- **నాన్ టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: **10**
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** **54**
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్ ఛార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండి/ ఎమ్మెస్/ డిఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** **173**
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

ఆంధ్రజ్యోతి
రైల్వే కోడూరు
12
కడప । బుధవారం 16 ఆగస్టు 2017
రైల్వేకోడూరు । పెనగలూరు । చిట్వేలి । పుల్లంపేట । ఓబులవారిపల్లె

బయనపల్లెలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

రైల్వేకోడూరు: మండలంలోని బయనపల్లెలో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల్లో భాగంగా మంగళవారం ఉట్టికొట్టేకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూయువశక్తిదళ్ అధ్యక్షుడు కస్తూరిశ్రీధర్ మాట్లాడుతూ ప్రజల్లో దేశభక్తి, ఆధ్యాత్మికచింతన తదితరవి పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో వందలాదిమంది ప్రజలు పాల్గొన్నారు.


ఉట్టికొడుతున్న చిన్నారులు

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు

రైల్వేకోడూరు: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ను నియోజకవర్గ కేంద్రంతోపాటు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జిల్లాపరిషత్ బాలికలపాఠశాల, ప్రభుత్వ ఉన్నతపాఠశాల, క్యాంపస్‌స్కూలు, మెయిన్ స్కూలు, 2వార్డుస్కూలు, కాలేజిలు, ప్రైవేటుస్కూల్సు రవీంద్రభారతీ, సిల్వర్‌బెల్స్. విక్టరీ, గౌరీశంకర్, సాయిబాలాజీ, రాయలసీమవిజడమ్, ఆదర్శ, అక్షర తదితర స్కూళ్లల్లో స్వాతంత్ర్యదినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించి పిల్లలకు చాక్లెట్స్ పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీసభ్యురాలు రాజేశ్వరీ, వైసీపీ పట్టణకన్వీనర్ సీహెచ్‌రమేష్‌బాబు, నియోజకవర్గఅధికారప్రతినిధి మండలనాగేంద్ర, హెచ్‌ఎంలు స్వర్ణలతాదేవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చిట్వేలిలో..

చిట్వేలి : ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే మనకు స్వాతంత్ర్యం వచ్చిందని ఇన్‌చార్జి ఎంపీపీ కట్టా గుండయ్యనాయుడు అన్నారు. ఎంపీపీ కార్యాలయంలో జెండా ఎగురవేసి గౌరవవందనం చేశారు. మంగళ వారం మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని అనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఎంపీడీవో మస్తాన్ వల్లీ, తహశీల్దార్ పార్వతి, ఎంఈవో జయవేలు, ఎస్ఐ డాక్టర్‌నాయక్, ఏపీఎం మదన్ మోహన్ రెడ్డి, డాక్టర్లు శైలజ, బ్రహ్మకుమారి, ఏపీజీబీ మేనేజర్ నాగరాజు, ఎస్‌బీఐ మేనేజర్ ప్రసాద్‌రావు, ఏవో సుధాకర్, పీఆర్‌ఏఈ నరసరాజు, గృహనిర్మాణ శాఖ ఏఈ సుధాకర్, పశువైద్యాధికారిణి ఉమాదేవి తదితరులు ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు వసతి గృహాలలో ఆయా అధికారులు జాతీయజెండా ఎగురవేసి గౌరవవందనం చేశారు.

పెనగలూరులో..

పెనగలూరు : మండలంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో స్థానిక అధికారులు మువ్వన్నెల జెండాను ఎగురవేసి గౌరవవందనం చేశారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో కూడా జెండా ను ఎగురవేసి తమ దేశభక్తిని చాటుకున్నారు. రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ జె.శిరీష, మండల పరిషత్ లో ఎంపీపీ ఇర్షాద్‌బేగం, పోలీస్‌స్టేషన్ లో ఎస్ఐ శివప్రసాద్, పీహెచ్ సీ లో డాక్టర్ శ్రీహరి, వెటర్నరీ ఆసుపత్రిలో డాక్టర్ నాగరాజు, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో శ్రీనివాసులు, ఉన్నతపాఠశాలలో హెడ్‌మిస్సెస్ పరిమళ, ఆదర్శపాఠశాలలో పెనగలూరు-2 ఎంపీటీసీ కొత్తబాలకృష్ణ, కేజీబీవీలో ఎస్‌వో సుచరిత, ఐకేపీలో ఏపీఎం రామ్మోహన్ , విద్యుత్ సబ్‌స్టేషన్ లో సబ్ ఇంజ నీర్ బాలకృష్ణలతో పాటు మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలు, ఎలిమెంట్రీ పాఠశా లలు, అంగన్ వాడీ కేంద్రాలు, పంచాయతీ కార్యాలయాలలో స్థానిక నేతలు, అధికారులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.

ఓబులవారిపల్లెలో..

ఓబులవారిపల్లె : మండలంలోని మంగంపే ట పంచాయతీ కార్యాలయంలో ఉపమండలా ధ్యక్షుడు గునిపాటి చెన్నరాయుడు, సర్పంచ్ పెంచలయ్య, ఉపసర్పంచ్ గల్లా శ్రీధర్, గ్రామపెద్దలు కల్లాచలపతి, అనుమలగుండం చంద్రమోహన్ తదితరులు జాతీయ పతా కాన్ని ఆవిష్కరించి గౌరవవందనం చేశారు. పతాక ఆవిష్కరణలో పాల్గొన్న వారికి స్వీట్లు పంపిణీ చేశారు.

పుల్లంపేటలో..

పుల్లంపేట : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, తహశీల్దార్, ఎంఈవో కార్యాలయాల్లో ఎంపీపీ ఆరే రజిని జాతీయ జెండాను ఆవిష్కరించారు. వైద్యశాలలో డాక్టర్ దేవేందర్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్ లో ఎస్ఐ చెన్నకేశవులు జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక ఆదర్శ పాఠశాల లో ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పలు రకాలను చేస్తూ జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే టి.కమ్మపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ ఎం.సుబ్బరాయుడు, అప్పయ్యరాజుపేటలో ఉపసర్పంచ్ సయ్యద్‌ముస్తాక్, పి.వి.జి.పల్లె ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ వెంకటసుబ్బమ్మ, సర్పంచ్ చంద్రకళలు జాతీయ జెండాను ఎగురవేశారు. అప్పయ్యరాజుపేటకు చెందిన ముస్లిం యువకులు జాతీయ జెండాను చేత పట్టి బైక్‌ర్యాలీ నిర్వహించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడఉ లింగుట్ల వెంకటరమణ జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ గౌరీశంకర్, ఎంపీడీవో ఎస్‌ఎండీ హుస్సేన్ , ఎంఈవో రంగనాథయ్య, వివిధ శాఖల అధికారులతో పాటు తెలుగు యువత అధ్యక్షులు ఆరే సుధాకర్‌నాయుడు, మైనారిటీ నాయకులు హుస్సేన్ బాషా నాయకులు వేడుకల్లో పాల్గొన్నారు.

రాజంపేటలో..

రాజంపేట టౌన్ : స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా రాజంపేటలో మంగళవారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. కోర్టు భవనాల వద్ద మూడవ జిల్లా అదనపు జడ్జి సత్యవాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. శరత్ కుమార్‌రాజు, ఏజీపీ లక్ష్మీనారాయణ, న్యాయవాదులు ని జాం జానీ, రంపాటి ప్రభాకర్‌రావు, మహబూబ్‌బాషా, నాగరాజుగుప్త, రామచంద్రయ్యనా యుడు, కృష్ణయ్య, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

డీఎస్పీ కార్యాలయంలో : పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రాజేంద్ర జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

డీఎఫ్‌వో కార్యాలయంలో : పట్టణంలోని డీఎఫ్‌వో ఖాదర్‌వల్లీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో : రాజంపేట మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ ఎన్ .వి.రమణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు, మున్సిపల్ శాఖ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

రీజెన్సీ నలందాలో : పట్టణంలోని రీజెన్సీ నలందా కళాశాలలో సీఏవో ప్రవీణ్‌కుమార్ అధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పట్టణంలోని బీవీఎన్ హైస్కూల్‌లో, శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్‌లో కరస్పాండెంట్ కొండూరు శరత్ కుమార్‌రాజు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పట్టణంలోని ఫైర్ స్టేషన్ లో అధికారుల అధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా పలువురు జాతీయ జెండాకు వందనాలు చేశారు.

వైసీపీ కార్యాలయంలో : పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో వైసీపీ పట్టణాధ్యక్షుడు పోలా శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో జాతీయజెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో : పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం నాయకులు జెండాను ఆవిష్కరించారు. అనంతరం గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కువైట్‌లో : కువైట్‌లోని ఇండియన్ యంబసీలో 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాయలసీమ గల్ఫ్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు దుగ్గిరెడ్డి గంగాధర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సుమారు 1000మందికి అన్నదానం చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే పట్టణంలోని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో జాతీయ జెండా రెపరెపలాడింది.

రాజంపేట మండల వ్యాప్తంగా

రాజంపేట రూరల్ : మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీవో సభాభవనంలో ఎంపీపీ ఆకేపాటి రంగారెడ్డి అధ్యక్షతన ఉదయం 9గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గుండ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ ఉప్పు ఝాన్సీ, సర్పంచ్ మదన్ మోహన్ రెడ్డి, దొరబాబు, పతాకాన్ని ఎగురవేయగా, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చెంగ్రాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కూచవారిపల్లెలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో తానా అధ్యక్షుడు వేమన సతీష్ పాల్గొని జాతీ య పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ రామచంద్రారెడ్డి, డైరెక్టర్ ప్రభాకర్‌రావు, ప్రిన్సిపల్‌లు నారాయణ, వీరారెడ్డి, చిట్టిబాబు, రమేష్‌కుమార్‌రెడ్డి, అడ్మినిస్టేటివ్ ఆఫీసర్ సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ సురేష్, ఫిజికల్ డైరెక్టర్ నాగముని తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్‌కళాశాలలో ప్రిన్సిపాల్ రమణరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎన్ ఎస్‌ఎస్ విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

ఒంటిమిట్టలో..

ఒంటిమిట్ట : స్వాతంత్ర్య దినోత్సవాన్నిపురస్కరించుకొని తహశీల్దార్ శ్రీనివాసులరెడ్డి, ఎంపీడీవో వెంకటప్రసాద్‌లు వారివారి కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి గౌరవవందనం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కల్లుగీత కార్మిక సంస్థ డైరెక్టర్ కొమరా వెంకటనరసయ్య, పీహెచ్ సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ గడ్డం జనార్ధన్ రెడ్డి, టీడీపీ నాయకులు బొడ్డే సుబ్బానాయుడులు ముఖ్యఅతిధిగా హాజరైయ్యారు. అలాగే సీఐ రవికుమార్, ఎస్ఐ ధనుంజేయుడు, వైద్యాధికారి రాజశేఖర్, వ్యవసాయాధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎంఈవో వెంకటసుబ్బయ్య, ఏపీవో పార్ధసారధి, ఏపీఎం వెంకటేష్, అటవీ రేంజ్ అధికారిణి సుప్రియ, ట్రాన్స్‌కో ఏడీఈ వెంకటేశ్వర్లు, వైద్యశాఖ ఏడీ అచ్చన్నలు వారి కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి వందనం చేశారు.

వీరబల్లిలో..

వీరబల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌తో పాటు మండల వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల్లో 71వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ సొరుపు స్వప్న, మండల టీడీపీ అధ్యక్షుడు గాలివీటి వీరనాగిరెడ్డి, జిల్లా మాజీ కార్యదర్శి కుళాయిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అన్ని గ్రామాల సర్పంచులు, అన్నిశాఖల అధికారులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. వీరబల్లి ఉన్నత పాఠశాల, గడికోట ప్రాథమికోన్నత పాఠశాలలో, పెద్దివీడు గ్రంథేవాండ్లపల్లె పాఠశాలల్లో ప్రత్యేకంగా విద్యార్థులకు ఆటల పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ఎంపీటీసీ రామచెన్నారెడ్డి, ఉపాధ్యాయులు బాలాజీరాజు, శ్రీనివాసుల ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేశారు.

సుండుపల్లెలో..

సుండుపల్లె: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ ప్రశాంతి, వీఆర్‌వోలు, వీఆర్‌ఏలు, సిబ్బంది త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నరసింహారెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అంజతమ్మ, జడ్పీటీసీ హకీంసాబ్, త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేసి గౌరవ వందనం స్వీకరించారు. స్థానిక కస్తూర్బా పాఠశాలలో ఎస్ఐ నరసింహారెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడఉ శివారెడ్డి, ఉపాధ్యాయులు, తివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. కోనేరువాండ్లపల్లెకు చెందిన రాజనరేంద్ర, సునిత దంపతులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురష్కరించుకుని కస్తూర్బా గురుకుల పాఠశాలకు రూ.50వేల చెక్కును అందజేశారు. ఎస్టీయూ ఆధ్వర్యంలో మడితాడులో తెలుగు, ఉర్దూ ఉపాధ్యాయుల మధ్య క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో తెలుగు ఉపాధ్యాయులు విజేతలుగా నిలిచారు. ఎస్టీయూ స్టేట్ కౌన్సిల్ రవీంద్రనాథరెడ్డి, నాయకులు ఆరీపుల్లా, ఇస్మాయిల్, గణపతినాయక్ ట్రోఫీ అందజేశారు.


రాజంపేట డీఎస్పీ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న డీఎస్పీ రాజేంద్ర


కోడూరు మండలపరిషత్‌లో జెండావందనం చేస్తున్న ఎంపీపీ అనసూయమ్మ


పెనగలూరు రెవెన్యూ కార్యాలయంలో మువ్వన్నెల జెండా ఎగురవేస్తున్న తహశీల్దార్ శిరీష


వీరబల్లిలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ స్వప్న


సుండుపల్లెలో చెక్కును అందజేస్తున్న రాజనరేంద్ర, శివారెడ్డి, ఎస్ఐ


రాజంపేట ఎంపీడీవో కార్యాలయంలో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ ఆకేపాటి రంగారెడ్డి

వృక్షప్రేమికుడికి సన్మానం



రైల్వేకోడూరు: మండలంలోని శెట్టిగుంటకు చెందిన వృక్షప్రేమికుడు సాదక్‌వల్లిని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రైల్వేకోడూరు అటవీశాఖ కార్యాలయంలో మంగళవారం రేంజర్ నయిమ్‌ఆలీ సన్మానించారు. ఈ సందర్భంగా రేంజర్ మాట్లాడుతూ సాదక్‌వల్లి స్వయంగా మొక్కలు సేకరించడంతోపాటు నర్సరీల్లో ఉన్న మొక్కలు తీసుకునివెళ్లి గ్రామంలో నాటుతూ రాష్ట్రప్రభుత్వం చేస్తున్న మొక్కలపెంపకంపై ప్రచారం చేస్తున్నాడని కొనియాడారు.

ఏపీఎండీసీ ద్వారా ట్రస్ట్ ఏర్పాటుకు చర్యలు

స్వాతంత్ర్య వేడుకల్లో ఎండీ వెంకయ్యచౌదరి స్పష్టీకరణ




మోడల్ పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేస్తున్న ఏపీఎండీసీ ఎండీ వెంకయ్యాచౌదరి, టీచర్లతో చర్చిస్తున్న ఎండీ

ఓబులవారిపల్లె : ఏపీఎండీసీ ద్వారా చేపట్టే సామాజిక కార్యక్రమంలో భాగంగా మంగంపేటలో త్వరలో ట్రస్ట్ ఏర్పాటు చేయనున్నట్లు ఆంధ్రప్రదేశX ఖనిజాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి స్పష్టం చేశారు. మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగ ఏపీఎండీసీ మోడల్ స్కూల్ల్ జరిగిన స్వాతంత్ర్య వేడుకకు ఎండీ వెంకయ్యాచౌదరి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవవందనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులతో పాటు స్థానికులతో ఆయన మాట్లాడుతూ ఏపీఎండీసీ సంస్థ బెరైటీస్ ఖనిజంతో చేస్తున్న వ్యాపారంతో లాభాలే కాకుండా పలు సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే మంగంపేట శాఖలో పనిచేసే ఏపీఎండీసీ ఉద్యోగుల పిల్లలతో పాటు స్థానికంగా ఉన్న కుటుంబాల వారి పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యనందించాలని నాలుగు కోట్ల వ్యయంతో మాదిరి పాఠశాలను ఏపీఎం డీసీ నిధులతో నిర్మించి నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పిల్లలు వేసిన దేశనాయకుల వేషధారణలు ఆకర్షించాయి. అనంతరం పాఠశాల తరగతి గదులను పరిశీలించారు. చివరగా పాఠశాల అధ్యాపక సిబ్బందితో పాఠశాలలో విద్యా బోధనను ఆయన అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏపీఎండీసీ మంగంపేట శాఖ జనరల్ మేనేజర్ కేధార్‌నాద్‌రెడ్డి, మేనేజర్‌లు బెనర్జీ, శివబాబు, సిఎస్ఆర్ ఆఫీసర్ సగినాల సుబ్రమణ్యం, ప్రముఖ పారిశ్రామిక వేత్త మాచినేని విశ్వేశ్వరనాయుడు, విక్రమ్‌రెడ్డి, ఏపీఎండీసీ మోడల్ స్కూల్ నిర్వాహక సంస్థ డైరెక్టర్ మహేష్, పాఠశాల ప్రిన్సిపల్ అనిత, పరిపా లనాధికారి రేవతి పాల్గొన్నారు.

కమనీయం గోవిందుడి కల్యాణం



కల్యాణంలో పాల్గొన్న భక్తులు



మాంగళ్యాన్ని చూపుతున్న వేదపండితులు



కృష్ణుడి వేషధారణల్లో చిన్నారులు

నందలూరు : రుక్మిణీ, సత్యభామసమేత గోవిందుడి కల్యాణోత్సవం మంగళవారం కమనీయంగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. కృష్ణాష్టమి వేడుకలలో భాగంగా అరవపల్లెలో వెలసిన శ్రీ కృష్ణమందిర ప్రాంగణం వద్ద ప్రత్యేక పూలతో అలంకరించిన కల్యాణ వేదికపై రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీ కృష్ణుని ఉత్సవ విగ్రహాలను కొలువుదీర్చారు. బండాత్మకూరు శివకుమార్‌శర్మ బృందంచే వేదమంత్రోచ్చారణలమధ్య ఉదయం 11గంటల నుంచి 12.29నిమిషాల్లోకి అబిజితX లగ్నమందు కల్యాణ క్రతువు కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కల్యాణోత్సవానికి ముత్యాల తలంబ్రాలను మండల టీడీపీ అధ్యక్షుడు బువ్వనబోయిన లక్ష్మీనరసయ్య అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులు గోపికలు, శ్రీ కృష్ణవేషధారణల్లో భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఆర్‌అండ్‌బి బంగ్లాలో నిర్వహించిన చెక్కభజన, పండరీ భజనలు భక్తులను అలరించాయి. ఈ సందర్భంగా స్వామి వారి లడ్డును వేలం వేయగా కానకుర్తి వెంకటయ్య 7500రూపాయలతో దక్కించుకున్నాడు. అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మండల సర్పంచX లసంఘం అధ్యక్షుడు సమ్మెట శివప్రసాద్, నందలూరు బార్ అసోసియేషX అధ్యక్షుడు గజ్జల రాంప్రసాద్, ఎంపీటీసీ శ్రీరాములు, టీడీపీ మండలాధ్యక్షులు లక్ష్మీనరసయ్య, పల్లె నాగయ్య, తుంటి రమణయ్య, గోసి గంగయ్య, హిమగిరినాద్‌యాదవ్,నారపుశెట్టి శివయ్య, తాటి సుబ్బరాయుడు, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సౌమ్యనాథస్వామి సన్నిధిలో

జిల్లాలో సుప్రసిద్ధ దేవాలయమైన నందలూరులోని శ్రీ సౌమ్యనాథస్వామి ఆలయంలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారిని శ్రీ కృష్ణుని అలంకరణలో పల్లకిపై మాడవీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉట్టికొట్టు కార్యక్రమంలో గెలుపొందిన విజేతలకు ఆలయ నిర్వాహకులు ఎద్దల సుబ్బరాయుడు, పల్లె సుబ్రమణ్యంలు బహుమతులను అందజేశారు.

సిద్దవటంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

సిద్దవటం : మండలంలో స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సివిల్ జూనియర్ కోర్టులో జడ్జి రాజశేఖర్, తహశీల్దార్ కార్యా లయంలో తహశీల్దార్ మహబూబ్‌చాంద్, సబ్‌ట్రెజరీ కార్యాలయంలో ఎస్‌టీవో విజయ్‌కుమార్, పోలీస్ స్టేషX లో ఎస్ఐ అరుణ్ రెడ్డి, ఎక్సైజ్ ప్రొహిబిషX కార్యాలయంలో సీఐ విశ్వేశ్వరరావు, అటవీ శాఖ కార్యాలయంలో రేంజర్ డి.ఎX .బాలాజీ, సబ్ రిజిస్టార్ కార్యాలయం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మX మల్లు సంజీవరెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ నరసింహారెడ్డి, అగ్రికల్చర్‌లు పద్మావతి జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు ఎస్.మోహX రెడ్డి, ఉపాధ్యక్షుడు అజంతుల్లా, ఏఎస్ఐ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

నందలూరులో..

నందలూరు : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం త్రివర్ణపతాకాన్ని ఎగురవేసి పిల్లలకు మిఠాయిలను పంచిపెట్టారు. మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ మేడా పద్మజ, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ దార్ల చంద్రశేఖర్, జూనియర్‌సివిల్ జడ్జి కోర్టులో ఇX చార్జి జడ్జి షేక్ ఫైజున్నీస, నాగిరెడ్డిపల్లె పంచాయతీ కార్యాలయంలో సర్పంచX సమ్మెట శివప్రసాద్, నందలూరు జిల్లా పరిషతX ఉన్నత పాఠశాలలో జెండాలను ఎగురవేసి వందనం సమర్పించి పిల్లలకు మిఠాయిలను పంచిపెట్టారు. కార్యక్రమాలలో సింగిల్‌విండో అధ్యక్షుడు మేడా విజయభాస్కర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు ఎద్దల విజయసాగర్, పల్లె సుబ్రమణ్యం, టీడీపీ మండల అధ్యక్షులు లక్ష్మీనరసయ్య, మండల కో-ఆప్షX మెంబర్ మున్వర్‌బాషా, నందలూరు ఉపసర్పంచX సుభాX బాషా, ఉపాధ్యాయులు రౌఫ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

అవార్డులు అందుకున్న కోడూరు పోలీసులు



కడపలో మంత్రి చంద్రమోహన్‌రెడ్డి చేతులమీదుగా అవార్డును అందుకుంటున్న కోడూరు ఎస్సై వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు వలి,ఉదయ్,కోడూరు ఆర్ఐ ఫణి



విప్ మేడా చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న తహసీల్దార్ చంద్రాయుడు

రైల్వేకోడూరు: ఎర్రచందనం అక్రమ రవాణాకు గురికాకుండా చర్యలు తీసుకున్నందుకు కోడూరు పోలీసులు అవార్డులు అందుకున్నారు. మంగళవారం కడపలో జిల్లాఇన్‌ఛార్జ్ మంత్రి సోమిరెడ్డిచంద్రమోహన్‌రెడ్డి, రాష్ట్రమార్కెటింగ్ మంత్రి ఆదినారాయణరెడ్డిల చేతుల మీదుగా రైల్వేకోడూరు ఎస్సై వెంకటేశ్వర్లు, హెడ్‌కానిస్టేబుల్ వల్లి, కానిస్టేబుల్ ఉదయ్‌లు అందుకున్నారు. మరోకానిస్టేబుల్ ఈశ్వర్ రాజంపేట ఆర్డీవో వీరబ్రహ్మం చేతులమీదుగా అవార్డులు అందుకున్నారు.

రెవెన్యూశాఖ ఆర్ఐకి అవార్డు: కోడూరు రెవెన్యూశాఖలో తహసీల్దార్‌గా పనిచేస్తున్న తహసీల్దార్ చంద్రాయుడు విశిష్టసేవలు అందించినందుకు, కోడూరు ఆర్ఐ ఫణికి ప్రభుత్వవిప్ మేడా మల్లికార్జునరెడ్డి, ఆర్డీవో వీరబ్రహ్మం చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. విధినిర్వహణలో ఆయన చేసిన సేవలను గుర్తుంచి అవార్డు ఇచ్చారని ఆయన తెలిపారు.

ఇంటింటికి టీడీపీని విజయవంతం చేయండి

పుల్లంపేట : మండలంలో చేపట్టే ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ ఇX చార్జి లింగుట్ల వెంకటరమణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతూ ముఖ్యంగా ప్రతి గ్రామంలో పేదలందరికీ పక్కా గృహాలు అందేవిధంగా గ్రామస్థాయి నాయకులు సిద్ధం చేయాలన్నారు.

మద్యం విక్రేత అరెస్టు

రైల్వేకోడూరు: స్వాతంత్ర్యదినోవత్సవం సందర్భంగా మంగళవారం మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని రైల్వేకోడూరు ఎక్సైజ్‌శాఖాధికారులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్‌సీఐ శివసాగర్, ఎస్సై జహీర్‌అహ్మద్‌లు మాట్లాడుతూ రెడ్డివారిపల్లె సమీపంలో బీ.శివవెంకటేష్‌అనేవ్యక్తి చట్టవిరుద్ధంగా మద్యం విక్రయాలు చేస్తుండగా అతనివద్ద 14మద్యంసీసాలు స్వాధీనంచేసుకుని కేసునమోదుచేశామని వివరించారు.

టాస్క్‌ఫోర్సు ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం

రైల్వేకోడూరు: స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా మంగళవారం పేదలకు టాస్క్‌ఫోర్సు ఇన్‌ఛార్జ్ ఆర్ఐ ఆలీబాబా, ఆర్‌ఎస్సై లక్ష్మణ్, రేంజర్ రమణారెడ్డి తమ సిబ్బందితో అన్నదానం చేశారు. రైల్వేస్టేషన్, బస్టాండు, ఆస్పత్రి, ప్రాంతాల్లో పేదలకు అన్నదానం ప్యాకెట్లు పంపిణీచేశారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5,7


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తాయి. ఫలితాలు ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమలు ఫలిస్తాయి.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఇల్లు, స్థల సేకరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆనుకున్న డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.


మిథునరాశి: (మే21-జూన్21): విద్యాసంస్థల్లో ప్రవేశంపై ఒక నిర్ణయానికి వస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం. వాహనాల కొనుగోలుకు అనుకూల సమయం. కీలకమైన మెయిల్స్, పత్రాలు అందుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గుతుంది. వేడుకలు, శుభకార్యాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఫొటోగ్రఫీ, గ్రానైట్, గ్రాఫిక్స్, రచనా రంగాల వారికి ప్రోత్సాహకరం.


సింహరాశి:(జూలై24-ఆగస్టు23): పొదుపు పథకాలు, పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. శుభకార్యాలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సహకార సంఘాలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. బృంద కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు.


కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వివాహాది శుభకార్యాలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రుణాలు, పెట్టుబడుల విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణాలు మంజూరవుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. సంస్మరణల్లో పాల్గొంటారు.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ రంగాల వారికి శుభప్రదం.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వ్యవసాయం, వ్యాపార రంగంలోని వారికి నిధులు సర్దుబాటవుతాయి. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగుల నియామకాలకు అనుకూలం.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రేమానుబంధాలు బలపడతాయి. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెట్టుబడులు లాభిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): గృహారంభ, ప్రవేశాలకు అనుకూలం. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. సీట్లు, స్థలం మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

స్వాతంత్ర్య వేడుకల్లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు


దేశభక్తి గీతానికి నృత్యం చేస్తున్న విద్యార్థినులు


స్వాతంత్ర్య సమరయోధులకు చెక్కులు అందచేస్తున్న ఎంపీ సీఎం రమేష్


లబ్ధిదారులకు చెక్కులు అందచేస్తున్న దృశ్యం

కడప, సెవెన్‌రోడ్స్ : స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా పోలీసు పెరేడ్‌లో వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. ముఖ్యంగా స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు నిర్వహించిన రిథమిక్, జిమ్నాస్టిక్ అబ్బురపరచింది. వారు చేసే విన్యాసాలను వీక్షించిన మంత్రులు సోమిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, కలెక్టర్, ఎస్పీలు హర్షధ్వానాలు చేశారు. దువ్వూరుకు చెందిన కేజీబీవీ విద్యార్థుల వందేమాతరం, కడప నగరం బాలవికాస్ స్కూలు విద్యార్థులు ఏ దేశ్ కీ దరతీ అప్నీ హై, కడప నగరం జయనగర్ బాలికల హైస్కూల్ విద్యార్థినుల జన్మభూమి పిలుస్తోంది, కడప నారాయణస్కూలు విద్యార్థుల నమో నమో జననీ, సాంఘీక సంక్షేమశాఖ హాస్టల్ విద్యార్థుల మనదేశం భారతదేశం, పుష్పగిరి హైస్కూల్ విద్యార్థులు దేశ్ కీ దర్తీ మిక్స్‌డు పాటలకు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అన్ని స్కూళ్ల విద్యార్థులకు మంత్రులు, కలెక్టర్, ఎస్పీ ప్రత్యేక మెమొంటోలు అందజేశారు.

స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం...

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాకు చెందిన ఆరు గురు స్వాతంత్ర్య సమరయోధులలో బాలఎల్లారెడ్డి మినహా 5గురు సమరయోధుల తరపున వారి సతీమణులను సన్మానించారు. మంత్రులు సోమిరెడ్డి, ఆదినారాయణరెడ్డి వారికి శాలువా కప్పి ధన్యవాదాలు తెలిపారు. టేకూరి సుబ్బారావు తరపున ఆయన సతీమణి సరస్వతమ్మ(ప్రొద్దుటూరు), నారాయణరాజు తరపున అమ్మన్నమ్మ, రామలింగరాజు తరపున సీతారామమ్మ (రైల్వేకోడూరు), బాల ఎల్లారెడ్డి (చెన్నూరు), పక్కీరప్ప తరపున దస్తగిరమ్మ (చిలంకూరు), సుబ్బయ్య తరపున నారాయణమ్మ (ఊటుకూరు)ను సన్మానించారు.

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన... స్వాతంత్ర్య వేడుకల్లో ప్రభుత్వ శకటాల ప్రదర్శన అందరినీ ఆకర్షించింది. వజ్రం, డీఆర్‌డీఏ, డ్వామా, విద్యాశాఖ, వైద్యఆరోగ్యశాఖ, ఆర్‌డబ్ల్యూఎస్, వ్యవసాయశాఖ, భూసార పరీక్ష, చిన్ననీటిపారుదల శాఖ, గృహనిర్మాణశాఖ, అగ్నిమాపక శాఖ, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్, 108 వాహనాలు తమ తమ విధుల గురించి వివరిస్తూ చేసిన ప్రదర్శన అందరినీ అలరించింది.14 శాఖలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రులు, కలెక్టర్, ఎస్పీ పర్యవేక్షించారు.

రూ.148కోట్ల ఆస్తుల పంపిణీ

స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా డీఆర్‌డీఏ వెలుగు, సీనియర్ సిటిజన్ అసిస్టెంట్ కార్పొరేషన్, మెప్మా, ఎస్సీ కార్పొరేషన్, ఏపీఎంఐపీ శాఖల ద్వారా 52552 మంది లబ్ధిదారులకు రూ.148కోట్లలక్ష99వేలు విలువ చేసే ఆస్తులను పంపిణీ చేశారు.

ఇప్పటికీ ఎస్సీ, ఎస్టీల్లో వెనుకబాటే.. కారణమూ వారే..

- నా కుమారుణ్ని ఆస్పత్రి చైర్మన్‌గా చేసి తీరుతా
- లేదంటే రాజకీయాల నుంచి తప్పుకుంటా : మంత్రి ఆదినారాయణరెడ్డి

జమ్మలమడుగు రూరల్: ఎస్సీ, ఎస్టీలు ఇప్పటికీ వెనుకబడి ఉన్నారని మంత్రి ఆదినారాయణరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలూ చేశారు. ఆరోగ్యం, చదువు విషయంలో వెనుకబడి ఉండటానికి వారి తీరే కారణమన్నారు. "ఎస్సీ, ఎస్టీలు బాగా వెనుకబడి ఉన్నారన్న ఉద్దేశంతో పదేళ్లపాటు రిజర్వేషన్లు కల్పించాలని రాజ్యాంగంలో వెసులుబాటు కల్పించారు. అయితే...ఇలాంటి పదేళ్లు ఎన్నో గడిచిపోయాయి. ఇప్పటికీ సమాజంలో ఎస్సీ, ఎస్టీలు వెనుకబడే ఉన్నారు. దీనికి కారణం కూడా వారే. చాలా విషయాల్లో మేలు చేయాలని ఆలోచించినా... వారు సరిగా చదవరు. శుభ్రంగా ఉండరు" అని అన్నారు. వారు సరిగా చదువుకొని పరిశుభ్రత విషయంలో జాగ్రత్తగా ఉంటే మరిన్ని ఉన్నత స్థాయిల్లో ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం సాయంత్రం జమ్మలమడుగు ప్రభుత్వ ఆస్పత్రిలోని సభాభవనంలో ఆస్పత్రి అభివృద్ధిపై డాక్టర్లు, సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తన కుమారుడు


మాట్లాడుతున్న మంత్రి ఆదినారాయణరెడ్డి

సి.సుధీర్‌రెడ్డిని జమ్మలమడుగు ప్రభుత్వ ఆస్పత్రి చైర్మన్‌గా చేసి తీరుతానని, లేదంటే రాజకీయాల నుంచి తప్పుకుంటానని మార్కెటింగ్ శాఖ మంత్రి సి.ఆదినారాయణరెడ్డి శపథం చేశారు. గతంలో ప్రకటించిన ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఉంటుందని, తన కుమారుని ఆధ్వర్యంలో కమిటీ ఏర్పడుతుందన్నారు. వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి దైవాంశ సంభూతుడని భావిస్తున్నారని, ఆయన ప్రకటించిన నవరత్నాలు చెత్తరత్నాలు అంటూ జగన్ ఓ మూర్ఖుడని వ్యాఖ్యానించారు. జర్నలిస్టులు తనకు వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నారని, వాస్తవాలు రాయాలన్నారు. గైనకాలజిస్టు, రేడియాలజిస్టు, మత్తు వైద్యులు తదితర సిబ్బందిని త్వరలో భర్తీ చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఆస్పత్రి ఆవరణలో తన ట్రస్టు తరుపున ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేస్తానన్నారు. ఎక్కడా సమస్యలు లేకుండా ఉండవని, చిన్నదాన్ని పెద్దగా చేసి జమ్మలమడుగులో అసలు అభివృద్ధే లేదని కథనాలు రాస్తున్నారన్నారు. తప్పుడు కథనాలు రాస్తే తాను కూడా అదే విధంగా సమాధానం చెబుతానన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని అభివృద్ధి జమ్మలమడుగులో ఉందని చెప్పారు. కుట్టుమిషన్లు, మంచినీటి వసతి, ట్రాన్స్‌ఫార్మర్లు, రోడ్లు, ముద్దనూరువైపు పెన్నా నదిపై వంతెన తన హయాంలోనే అభివృద్ధి చేశానన్నారు. తాను ఎక్కడున్నా తనపని జరిగేదాకా పంథా మారదని, చెప్పిందే జరగాలని చెప్పారు. వారం రోజుల్లో లేక ఈనెల చివరికి తన కుమారునితో ఆస్పత్రి చైర్మన్‌గా ప్రమాణం చేయిస్తానని, చివరిలో మళ్లీ పేర్కొన్నారు.

318 మంది ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు పంపిణీ

కడప, సెవెన్‌రోడ్స్ : విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన ఉద్యోగులకు 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 52 మంది జిల్లాస్థాయి అధికారులు సహ 318 మందికి ప్రశంసాపత్రాలు అందించారు. ప్రశంసాపత్రాలు అందుకున్న వారిలో జాయింట్ కలెక్టర్-2 బి.శివారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైనరసింహారావు, స్పెషల్ కలెక్టర్ ఎస్‌వీ నాగేశ్వరరావు, ఆర్డీవో వీరబ్రహ్మయ్య, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ విజయకుమార్, కడప కార్పొరేషన్ కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, ఏపీఎంఐపీ పీడీ మధుసూదన్ రెడ్డి, జిల్లా ఇన్ ఫర్మేటిక్స్ అధికారి విజయకుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీలక్ష్మీ, బీసీ కార్పొరేషన్ ఈడీ రామచంద్రారెడ్డి, సీపీవో తిప్పేస్వామి, డీపీవో సుబ్రహ్మణ్యం, డీఈవో శైలజ, పాఠశాల ఆర్‌జేడీ ప్రతాప్‌రెడ్డి, హౌసింగ్ పీడీ ఎస్‌వీఆర్ ప్రసాద్, ఐఎన్ వీఆర్ ఏడీ అబ్దుల్‌రఫీక్, వ్యవసాయశాఖ జేడీ ఠాగూర్‌నాయక్, డీఎంహెచ్‌వో మోక్షేశ్వరుడు, ఎల్‌ఎల్‌ఆర్ ఏడీ హనుమాన్ ప్రసాద్, పంచాయతీరాజ్ ఎస్‌ఈ నాగేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ సంజీవరావు, రాజంపేట డీఎస్‌ఓ ఖాదర్‌వలి, ప్రొద్దుటూరు డీఎస్‌వో రవిశంకర్, డీటీసీ బసిరెడ్డి, మైనర్ ఇరిగేషన్ ఎస్‌ఈ గోపాల్‌రెడ్డి, తెలుగుగంగ ఈఈ ప్రతాప్, మైనర్ ఇరిగేషన్ ఈఈ వెంకటరామయ్య, సోషల్ ఫారెస్టు డీఎఫ్‌వో సోమశేఖరం, కడప ఆర్డీవో చినరాముడు, మైదుకూరు డీఎస్పీ శ్రీనివాసులు, సీసీఎస్ డీఎస్పీ నాగేశ్వర్‌రెడ్డి, ట్రాఫిక్ డీఎస్పీ భక్తవత్సలం, ప్యాక్స్ జోన్ డీఎస్పీ బి.శ్రీనివాసులు, డీఆర్‌డీఏ బ్యాంకు మేనేజర్లు ఆంజనేయాచారి, శ్రీనివాసులు, సందీప్ నంబియార్, జి.శ్రీనివాసులు, అనురాధ, ప్రసాద్, ఓబయ్య, ఆదినారాయణరెడ్డి, రామక్రిష్ణ, ఆనందబాబు, రాజేష్, వెంకటేశ్వరప్రసాద్, ఆరీఫ్, శ్రీనివాసులురెడ్డి, లీలాప్రతాప్, మెప్మా బ్యాంకర్లు రామసుబ్బారెడ్డి, ప్రసాద్, గోపీనాథ్, అనిల్‌కుమార్ సహ రెవెన్యూ, పోలీసు, బెటాలియన్ , పశుసంవర్ధకశాఖ, వ్యవసాయ, మార్కెటింగ్, ఆయుష్, బీసీ వెల్ఫేర్, సివిల్‌సప్లయ్, కోఆపరేటివ్, వాణిజ్య పన్నులు, డీఆర్‌డీఏ, డ్వామా, పంచాయతీశాఖ, దేవాదాయశాఖ, అటవీశాఖ, హౌసింగ్, హ్యాండ్లూమ్, సమాచారశాఖ, ఇరిగేషన్ , వైద్యఆరోగ్యశాఖ, మెప్మా, మైనార్టీ వెల్ఫేర్, గనులు భూగర్భశాఖ, పంచాయతీరాజ్, ప్లానింగ్,పబ్లిక్ హెల్త్, ఎక్సైజ్, రిమ్స్, రోడ్లు భవనాలు, నేషనల్ హైవే, ఆర్‌డబ్ల్యూఎస్, జైళ్లశాఖ, స్టేట్ ఆడిట్, సిరికల్చర్, సోషల్ వెల్ఫేర్, విద్యుత్ శాఖ, ట్రెజరీ, ట్రైబల్ వెల్ఫేర్, రవాణాశాఖ, ఐసీడీఎస్ తదితర శాఖలకు సంబంధించి ఉద్యోగులతో కలిపి మొత్తం 318 మందికి ప్రశంసాపత్రాలు అందజేశారు.

మేమే ఇండియన్స్... మేమే ఇండియన్స్

● దేశభక్తి ప్రదర్శనలో లీనమై అలరించిన విద్యార్థుల నృత్యాలు

● స్వాతంత్ర్య దినోత్సవ సాంస్కృతిక సంబరాలు ● కడపలో కల్చరల్ నెట్‌వర్క్ ఏర్పాటుకు కృషి : కలెక్టర్





సాంస్కృతిక కార్యక్రమాల్లో మాట్లాడుతున్న కలెక్టర్ బాబూరావునాయుడు, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న కలెక్టర్

కడప, కోటిరెడ్డిసర్కిల్: స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా మంగళవారం సాయంత్రం స్థానిక కళాక్షేత్రంలో విద్యాశాఖ, సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మేమే ఇండియన్స్... మేమే ఇండియన్స్ అంటూ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యం ఆకట్టుకున్నది. వందేమాతరం రేపటి పౌరులం అంటూ మరికొంత మంది విద్యార్థులు దేశ భక్తిని ఉట్టిపడేలా ప్రదర్శన నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు వివిధ కళారూపాల్లో ప్రదర్శించిన నృత్యాలు అలోచింపజేశాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో సాత్విక్, నేషనల్, నాగార్జున, చైతన్య, సాయిబాబ, శాంతినికేతన్, సిద్దార్థ, ఎస్.వి.ఆర్, ఆశ, కేంద్రీయ విద్యాలయం, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రభుత్వ మున్సిపల్ ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు ప్రదర్శన నిర్వహించి కలెక్టర్ బాబూరావునాయుడు చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు.

కడపలో కల్చరల్ నెట్‌వర్క్ ఏర్పాటుకు కృషి

రేపటి మేధావులు చూపించిన టాలెంట్ చాలా బాగుందని కలెక్టర్ బాబూరావునాయుడు ప్రశంసించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో తమ ప్రతిభా పాఠవాలను ప్రదర్శించి ఆకట్టుకోవడం అభినందనీయమన్నారు. కడపలో కల్చరల్ నెట్‌వర్క్ డెవలప్‌మెంట్‌కు కృషి చేస్తామని, ఇందుకు అవసరమైన పాఠశాలల్లో సాంస్కృతిక విభాగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థుల వివరాలను సేకరించాలని విద్యాశాఖాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్-2 శివారెడ్డి, ఆర్‌జేడీ ప్రతాప్‌రెడ్డి, డీఈవో శైలజ, వ్యవసాయ శాఖ జేడీ ఠాగూర్‌నాయక్, సమాచారశాఖ ఏడీ రఫీ, కడప ఎంఈఓ పాలెం నారాయణ, డ్వామా ఏపీడీ మొగలిచెండు సురేష్‌తో పాటు వివిధ శాఖల అధికార సిబ్బంది పాల్గొన్నారు.







సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

కమాండెంట్‌కు రాష్ట్రపతి సేవా పతకం



సీఎంతో రాష్ట్రపతి అవార్డు అందుకుంటున్న 11వ బెటాలియన్ కమాండెంట్ రాజా కిషోర్‌బాబు

సిద్దవటం: 11వ బెటాలియన్ కు చెందిన కమాండెంటు రాజా కిషోర్ బాబు సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా మంగళవారం రాష్ట్రపతి సేవా పతకం అందుకున్నారు. తిరుపతిలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం ఆయనకు సేవా పతకాన్ని అందజేశారు. 1983లో ఎస్ఐగా ఉద్యోగంలో చేరిన ఈయన అంచలంచెలుగా పదోన్నతులు పొందుతూ ఎస్పీ హోదాకు చేరారు. ఏపీఎస్పీ 11వ బెటాలియన్ లో కమాండెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈయన 3 దశాబ్దాలుగా పోలీసు శాఖలో ఉత్తమ సేవలందించారు. ఈయన హయాంలో ఇప్పటి వరకు 7 ఉత్తమ సేవా పతకాలు, 43 నగదు అవార్డులు పొందారు. తాజాగా మంగళవారం తిరుపతిలో జరిగిన రాష్ట్ర స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా కమాండెంటు రాజా కిషోర్ బాబు రాష్ట్రపతి విశిష్ట సేవా పతకంపై బెటాలియన్ లోని పలువురు అధికారులు, బీసీ ప్రధాన కార్యదర్శి సి.కృష్ణయ్య హర్షం వ్యక్తం చేశారు.



కడప శ్రీశ్రీ హోలిస్టిక్ హస్పిటల్ ఆవరణలో జెండా వందనం చేస్తున్న మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, డాక్టర్లు రెడ్డప్పగారి నిరంజన్‌రెడ్డి, రమణ, మమతేశ్వరి, పి.శ్రీనివాస్

వైభవంగా శ్రీ క్రిష్ణ జయంతి వేడుకలు

● బండలాగుడు పోటీలను ప్రారంభించిన మంత్రి సోమిరెడ్డి





బండలాగుడు పోటీలు ప్రారంభిస్తున్న మంత్రి సోమిరెడ్డి, ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న పుత్తా నరసింహారెడ్డి దంపతులు

కమలాపురం రూరల్: స్థానిక రైల్వేగేటు సమీపంలో నిర్మించిన శ్రీ రాధాక్రిష్ణ ఆలయంలో శ్రీక్రిష్ణ జయంతి వేడుకలు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవతో ప్రారంభించి విశేష పూజలు, 10 గంటలకు ఉత్సవ విగ్రహాలకు పంచ సూక్తాభిషేకం మహా మంగళహారతి, తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి సోమిరెడ్డి స్వామిని దర్శించుకున్నారు. ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆర్డీవో చినరాముడు, వ్యవసాయశాఖ జేడీ ఠాగూర్ నాయక్, బీసీ కార్పొరేషన్ ఈడీ రామచంద్రారెడ్డి తదితర అధికారులు మంత్రికి శాలువా కప్పి సన్మానించారు. మంత్రి మాట్లాడుతూ పుత్తా నరసింహారెడ్డి ఆహ్వానం మేరకు ఆలయాన్ని సందర్శించి స్వామిని దర్శించుకోవడం ఆనందంగా వుందన్నారు. అనంతరం కబడ్డీ, బండ లాగుడు పోటీలను ప్రారంభించారు.

ఉత్సాహంగా కబడ్డీ పోటీలు

మూడు రోజులుగా పుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నారు. జిల్లా నలుమూలల నుంచి యువకులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మంగళవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో విజేతలకు బహుమతులు అందించారు.

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన రంగవల్లి అందరినీ ఆకట్టుకుంది. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పోటీ పడుతూ ముగ్గులు వేశారు.

పోటాపోటీగా బండలాగుడు పోటీలు

బండలాగుడు పోటీలు పోటాపోటీగా జరిగాయి. ఇందులో పాలపండ్ల ఎద్దులకు పోటీలు నిర్వహించారు. 18 జతల ఎడ్లు పాల్గొన్నాయి. ప్రథమ విజేతకు రూ.20 వేలు, రెండో విజేతకు రూ.15 వేలు, మూడో విజేతకు రూ.10వేలు, నాలుగో విజేతకు రూ.5వేలు, ఐదో విజేతకు రూ.3వేలు పుత్తా చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో యువ నాయకులు క్రిష్ణచైతన్యరెడ్డి, వాసుదేవరెడ్డి, అంకిరెడ్డి, నాగిరెడ్డి, సుబ్రమణ్యం, నరసింహారెడ్డి, సుబ్బారెడ్డి, టీవీ సుబ్బారెడ్డి, దివాకర్, ఖాదర్‌బాష, భాస్కర్‌రెడ్డి, శివారెడ్డి, నాగేశ్వరరెడ్డి, గంగిరెడ్డి, మల్లేష్, నారాయణ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య స్ఫూర్తితో చట్టం కోసం పోరాడుదాం

కొండాపురం : స్వాతంత్ర్య స్ఫూర్తితో కార్మిక చట్టం కోసం పోరాడుదామని బిల్డింగ్ కనX స్ట్రక్షనX వర్కర్స్ యూనియనX రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య తెలిపారు. మంగళవా రం కొండాపురంలో కార్మికుల నూతనంగా ని ర్మించిన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. 1996లో కార్మిక సంక్షేమ చట్టం ఆమోదించబడిందన్నారు. దీనిని అమలుచేయుట కు ఆంధ్రప్రదేశX లో 2009 వరకు వివిధ పో రాటాలు సాగించడం జరిగిందన్నారు. చట్టా న్ని ఉల్లంఘించకుండా తిరిగి పోరాటాలు సా గించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయ న పేర్కొన్నారు.

దళితులకు ప్రభుత్వం అన్యాయం చేస్తోందంటూ బ్లాక్ డే



మైదుకూరు అంబేద్కర్ విగ్రహం వద్ద బ్లాక్ డేలో నాయకులు

మైదుకూరు : అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాలు నడుచుకోవడం లేదని, ముఖ్యంగా దళితులకు అన్యాయం చేస్తున్నాయంటూ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం బ్లాక్‌డే నిర్వహించారు. నాయకులు జేసీ చెన్నయ్య, టీపీ నరసింహులు, శ్రీరాములు తదితరులు అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరు కొని పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 71 సంవత్సరాలు అయినా దళితులకు సరైన గౌరవం దక్కలేదన్నారు. ఇప్పటికే చాలా చోట్ల దళితులపై గ్రామ బహిష్కరణలు జరుగుతున్నాయన్నారు. భారతావనిలో దళితులకు రాజ్యాధి కార ం రావాలని, అప్పుడే దళిత సంక్షేమం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో చిట్టి బాబు, ప్రసాద్, పవన్‌కుమార్, బీవీ శ్రీను, శాంతినగర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల మృతికి కొవ్వత్తుల ర్యాలీ



మైదుకూరులో ర్యాలీ చేస్తున్న చిన్నారులు, నాయకులు

మైదుకూరు : ఉత్తరప్రదేశ్‌లోని గోరక్ పూర్ ఆసుపత్రుల్లో సరైన ఆక్సిజన్ అందక దాదాపు 69మంది చిన్నారులు మృతి చెందడంపై మంగళవారం రాత్రి మైదుకూరులో కొవ్వత్తులతో శాంతియుత ర్యాలీ చేపట్టారు. సీపీఎం, యూటీయఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ప్రజా సంఘాల నాయకులు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని కొవ్వత్తుల ప్రదర్శన చేపట్టారు. అనంతరం చిన్నారుల మృతికి ఆత్మ చూకూరాలంటూ పట్టణంలో రాయల్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఒక్క ఆక్సిజన్ అందక దాదాపు 40మంది మృతి చెందారని, వివిద ప్రాంతాల్లో కలిపి దాదాపు 69 మంది చిన్నారులు బలి అయ్యారని నాయకులు శివకుమార్, రవికుమార్‌లు పేర్కొన్నారు.

వెండిరథం ఆహ్వాన పత్రికలు విడుదల



ఆహ్వానపత్రికలు ఆవిష్కరిస్తున్న నాయకులు

మైదుకూరు : శ్రీవాసవీ కన్యకాపరమే శ్వరీదేవికి మరోసేవ లభించనుంది. ఆర్యవైశ్యసభ అధ్యక్షుడు తల్లం వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో అమ్మవారికి వెండిరథం తయారు చేయించారు. గు రువారం నుంచి రెండు రోజుల పాటు అమ్మవారిశాలలో వెండిరథం ప్రారంభో త్సవ వేడుకలు నిర్వహించనున్నారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం అమ్మవారిశాలలో ప్రత్యేక పూజలు చేపట్టి, ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు సూరిశెట్టి ప్రసాద్,ఆర్యవైశ్యసభ సభ్యులు నూకల సత్యం,పుట్టాశివా, పబ్బతిగోపాల్, కందకూరి సోమసుందరం, శంకూరి రమణయ్య, బొగ్గరపు సుబ్రమణ్యం, తల్లం ప్రసాద్,ఆలయ అర్చ కులు బోయలకుంట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చవితి ఉత్సవాలకు సిద్ధమవుతున్న తొలి పూజల అధిపతి

మైదుకూరు : వినాయక చవితి పండుగ వస్తుందంటే చాలు ఊరూరా... వాడ వాడల బొజ్జగణపయ్యల సందడే కనిపిస్తుంది. గతంలో కేవలం ప్రధాన పట్టణాల్లో ఉండే సందడి ఇప్పుడు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సైతం ప్రతి వీధిలోనూ విగ్రహాలను ప్రతి ష్ఠించి వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలకు యువత చందాలు వసూలు చేసి పండుగ ఏర్పాట్లను చేస్తున్నారు. అలాగే కొన్ని విద్యాసంస్థల్లో కూడా విద్యార్థులు డబ్బులు పోగు చేసుకొని పం డుగ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పా ట్లల్లో నిమగ్నమవుతున్నారు. ఒక్క మైదు



విగ్రహానికి తుది మెరుగులు దిద్దుతున్న కళాకారుడు



తయారు కేంద్రంలో సిద్ధంగా ఉన్న గణపయ్యలు

కూరు పట్టణంలోనే దాదాపు 30 ప్రాంతాల్లో వినాయకమయ్యలను ఏర్పాటు చేయగా మండలంలోని వివిధ ప్రాంతాల్లో కలిపి మొత్తం దాదాపు 100కు పైగా శిబిరాలను ఏర్పాట్లు చేస్తున్నారు.

ఆకర్షణీయ ఆకారాల్లో తయారీ : రాజస్థాన్ నుంచి పలువురు మైదుకూరుకు చేరుకొని నంద్యాల, ప్రొద్దుటూరు రోడ్డులో వినా యక విగ్రహ తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసుకున్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌ను ఉప యోగించి, కొబ్బరిపీచు చెక్క కొయ్యలను ఉపయోగించి 4 అడుగుల నుంచి 15 అడు గల ఎత్తుగల వినాయక ప్రతిమలు తయా రు చేస్తున్నారు. శివపార్వతుల చేతులో కూర్చున్న గణపతి, నాట్యమాడే నటరాజ, ఉగ్రరూపం, ఎలుక వాహనం ఇలా తదితర రూపాలగల ఆకారాలతో బొజ్జగణపయ్యలను తయారు చేస్తున్నారు. వాటికి ఆకర్షనీ యమైన రంగులు వేసి తమ ఆకట్టుకునే విధంగా చిత్రీకరిస్తున్నారు. 5 వేల నుంచి 30 వేల రూపాయల వరకు బొమ్మను బట్టి ధర నిర్ణయించారు. ఇప్పటికే కొందరు వారికి నచ్చిన ప్రతిమలను అడ్వాన్స్ కట్టి రిజర్వేషన్ చేయించుకున్నారు.

వరుణుడు కురుణించక.... పక్కదారి పడుతున్న విత్తనాలు

ఖాజీపేట: ప్రతి యేడు లాగే ఈ యేడు కూడా ప్రభుత్వం జీలుగలు, జనుములు లాంటి పచ్చిరొట్ట విత్తనాలతో పాటు పశు గ్రాస విత్తనాలు కూడా మండల రైతాంగా నికి సబ్సిడీతో అందజేసింది. అయితే వరు ణుడు కరుణించకపోవడంతో ఖరీఫ్‌లో వరి సాగు గగనం అనుకున్న రైతులు వారికి అందిన విత్తనాలను ఏమి చేయాలో తెలి యని స్థితిలో వుండగా ఖాజీపేట పాత సిండికేట్ బ్యాంకు వీధిలోని ఓ వ్యాపారి కన్ను వారిపై పడింది. ఆలస్యం చేయకుండా రైతుల వెంటపడి ఆ విత్తనాలను తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన సంచులను మార్చి వేసి వేరు సంచుల్లో మార్చుకొని ఎక్కువ ధరతో బయటి ప్రాంతా లకు తరళిస్తున్నట్లు తెలిసింది. గతంలో ఈవ్యాపారి ఇలాగే చే స్తుంటే అప్పటి అధి కారి గోడౌన్‌ను సీజ్ చేసి వెంటనే ఏ కార ణంతోనే తిరిగి గోడౌన్ తాళాలను తెరిచారు. విత్తనాలను అమ్ముకునేందుకు ఎటువంటి అనుమతి లేకుండా ఈ వ్యాపారి మాత్రం యధేచ్ఛగా సబ్సిడీ విత్తనాలను ప్రతి యేడు రైతుల వద్ద కొని అక్రమ వ్యాపారం చేస్తున్నట్లు తెలిసింది. అవసరం లేదను కున్న రైతులను కూడా ప్రలోబపెట్టి వారికి ఆ వ్యాపారే డబ్బు ఇచ్చి కొనుగోలు చేస్తున్నాడు. సంబంధిత అధికారులకు ఏమాత్రం పట్టడం లేదన్న విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. అవసరం లేకున్నా రైతు లతో కొనుగోలు చేయించి అవసరమున్న రైతులకు విత్తనాలు అందకుండా చేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో విమ ర్శలు వెల్లువెత్తుతున్నాయి.

వీఆర్‌ఏల నూతన కమిటీ ఏర్పాటు

చాపాడు: మండలంలోని వీఆర్‌ఏలు మంగళవారం నూతన కమిటీని ఎన్నుకు న్నారు. మండల శాఖ అధ్యక్షుడిగా రామసు బ్బయ్యను, ఉపాధ్యక్షుడిగా సుబ్బరాయుడు, లక్షుమయ్య, మహబూబ్‌బాష, నాగేంద్ర లను, కార్యనిర్వాహక అధికారిగా వెంకటసు బ్బన్న, తదితర సభ్యులను ఎన్నుకున్నట్లు వారు పేర్కొన్నారు.

కృష్ణాష్టమి వేడుకలు

పెద్దముడియం : మండల పరిధిలోని పెద్దపసుపుల గ్రామంలో శ్రీకృష్ణాష్టమి పండుగ కన్నుల పండువగా జరిగింది. గ్రామంలోని శ్రీకృష్ణ ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం అందంగా తీర్చిదిద్దిన పల్లకిలో స్వామివారిని గ్రామంలోని ప్రధాన వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు.

హాలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

మైదుకూరు	9985402559
మైదుకూరు రూరల్	9966229965
ఖాజీపేట	9440925739
దువ్వూరు	9908951022
చాపాడు	8143585271
బ్రహ్మంగారిమఠం	8008965652

సినిమా గైడ్

మైదుకూరు

విజయ్	: లై
భారత్	: నేనే రాజు నేనే మంత్రి
వెంకటేశ్వర	: జయ జానకి నాయక

ఖాజీపేట

రాజ్	: జయ జానకి నాయక

దువ్వూరు

రాయల్	: శతమానం భవతి

నేటి నుంచి తపాలా ఉద్యోగుల సమ్మె

ప్రొద్దుటూరు అర్బన్ : గ్రామీణ తపాలా ఉద్యోగులకు పని భద్రతతోపాటు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని కోరుతూ 16వ తేదీ నుంచి నిరవధిక సమ్మెలోకి వెళుతున్నట్లు గ్రామీణ డాక్ సేవర్స్ యూనియన్ ప్రొద్దుటూరు డివిజన్ అధ్యక్షుడు వి.సి.వెంకటరాముడు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2016 నవంబరులో కమలేష్‌చంద్ర కమిటి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిందన్నారు. 2017 ఏప్రిల్ 25న కమిటీ నివేదికను అమలు చేస్తామని ప్రభుత్వం గ్రామీణ తపాలా ఉద్యోగులతో ఒప్పందం చేసుకుని మూడు నెలలు గడుస్తున్నా చలనం లేదన్నారు. టార్గెట్లు పెట్టి మరీ వేధిస్తోందన్నారు. డివిజన్‌లో 400 మంది గ్రామీణ తపాలా ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్నట్లు తెలిపారు.

నలుదిశలా ఘనంగా

స్వాతంత్ర్య వేడుకలు

ప్రొద్దుటూరు టౌన్ : భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకుని మంగళవారం ప్రొద్దుటూరు పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలతోపాటు పలు వీధుల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. రవీంద్రభారతి హైస్కూలులో చారిత్రక, సాంస్కృతిక సంప్రదాయాలను తెలియజేసే చిత్రాలు ఉన్న శకటాలు, ప్రధాని, రాష్ట్రపతులు, చిత్రాల శకటం, బ్రిటీష్ పాలనలో స్వతంత్ర్య పోరాటాల చిత్రాలతో కూడిన శకటాలను ప్రదర్శించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

● వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో...

వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో ఆ కళాశాల డైరెక్టర్ రామానుజబాబాజీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. వీరబ్రహ్మేంద్రస్వామి వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనానికి సంబంధించిన వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● చౌడేశ్వరీ ఫౌండేషన్ అనాథ బాలల పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ పాఠశాల ఛైర్మన్ పాపయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోశాధికారి సరోజమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● జేవీవీ సమతా విభాగం, ఇన్నర్‌వీల్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక శివాలయం సెంటర్‌లో మాజీ మున్సిపల్ ఛైర్మన్ గురివిరెడ్డి నేతృత్వంలో విద్యార్థులకు, ప్రజలకు జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ అధ్యక్షురాలు ఉషారాణి, జేవీవీ కోకన్వీనర్ హేమలత, తవ్వా సురేష్, మురళీగుప్తలు పాల్గొన్నారు.

● విద్యార్థి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రాంతాల్లో స్వాతంత్ర్య దినోత్సవ సంభరాలను నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక ఈశ్వర్‌రెడ్డినగర్‌లోని మదర్‌థెరీస్సా వృద్ధాశ్రమంలో ఫౌండేషన్ డిస్ట్రిక్ కోఆర్డినేటర్ శ్రీచరణ్ వృద్ధులతో కలిసి జెండా వందనం చేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పవన్‌కుమార్, బాబా పాల్గొన్నారు. అదే విధంగా రామేశ్వరం ఎస్సీ కాలనీలో పౌండేషన్ కల్చరల్ సెక్రటరి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో పతాకావిష్కరణ చేశారు. ఇక్కడ సేవాదళ్ సభ్యులు మధు వినయ్, రాజు, సరస్వతి, దివ్య, స్థానిక మహిళా కార్యకర్త రాణి పాల్గొన్నారు. బుడ్డాయపల్లెలోని అనాథ బాలల శరణాలయంలో ఫౌండేషన్ ఛైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి జెండా ఎగురవేశారు. అదే విధంగా సూపర్‌బజార్‌రోడ్డులోని నాగులకట్ట వద్ద విద్యార్థి సేవాదల్ కోఆర్డినేటర్ సాయిచరణ్ ఆధ్వర్యంలో ప్రముఖ కాలజ్ఞాన ప్రబోదకులు కృష్ణమాచార్యులు జెండా ఎగురవేశారు. స్థానిక మహిళా కార్యకర్త విజయశ్రీ పాల్గొన్నారు. పెన్నానది ఒడ్డున ఉన్న విద్యార్థి అనాథ బాలల శరణాలయంలో ఫౌండేషన్ గౌరవ సభ్యులు, రిటైర్డు హెడ్మాస్టర్ తిరుపాల్‌రెడ్డి జెండాను ఎగురవేశారు. చిన్నారులకు బహుమతులు, మిఠాయిలు పంపిణీ చేశారు.

● 32వ వార్డులో....

పట్టణంలోని 32వ వార్డులో స్థానిక కౌన్సిలర్ కోనేటి సునంద ఉర్దూ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వివిధ ఆటల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందించారు. అంగన్వాడీ ప్రీ స్కూల్ పిల్లలకు ఫ్యాన్సీ డ్రస్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ సు మేరీజాన్, టీచర్ గురవయ్య, అంగన్వాడీ కార్యకర్తలు, వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

● సరస్వతి విద్యామందిరంలో ...

సరస్వతి విద్యామందిరంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘు ముఖ్య అతిధిగా హాజరై మొక్కలు నాటారు. మోడంపల్లె ఉర్దూ స్కూలులో జెండా పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు స్కూల్ మేనేజింగ్ కమిటీ ఛైర్మన్ ఖాజీముఫ్తి సయ్యద్ ఇక్బాల్ అహ్మద్ బహుమతులు ప్రధానం చేశారు.



డీఎస్పీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఫ్యాక్షన్ జోన్ సీఐ



జిల్లా ఆస్పత్రిలో జెండా ఎగురవేస్తున్న శ్రీనివాసులరెడ్డి



చౌడేశ్వరీ ఫౌండేషన్ పాఠశాలలో జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం



గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న బలిజ సంఘం నేతలు



మున్సిపల్ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఛైర్మన్ రఘు



32వ వార్డులో.జెండాను ఆవిష్కరిస్తున్న కోనేటి సునంద

ప్రొద్దుటూరు క్రైం : స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఫ్యాక్షన్ జోన్ సీఐ సుధాకర్‌రెడ్డి జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో అర్బన్ సీఐ సదాశివయ, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే స్థానిక జిల్లా ఆస్పత్రి ఆస్పత్రి వర్కింగ్ కమిటీ ఛైర్మన్ బద్వేలు శ్రీనివాసులరెడ్డి, అస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మిప్రసాద్‌లు పతాకావిష్కరణ చేశారు. స్థానిక అగ్నిమాపక కేంద్రంలో ఫైర్ ఆఫీసర్ మహమ్మద్‌షాదిక్ జెండా ఎగురవేశారు. ప్రొద్దుటూరు ప్రాంతీయ రవాణా కార్యాలయంలో ఆర్టీవో రవూఫ్ జెండా ఎగురవేశారు.

ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్: రైతు సేవలో వ్యవసాయ మార్కెట్ కమిటీలు (ఎఎంసీ) పనిచేస్తున్నాయని ప్రొద్దుటూరు ఎఎంసీ ఛైర్మన్ బండి విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకుని ఎఎంసీ కార్యాలయంలో మంగళవారం ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. టీడీపీ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎఎంసీ కార్యదర్శి నారాయణమూర్తి, రామచంద్రారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీవో ఆఫీసులో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ దివ్యఅనుజ్ఞ

● ప్రొద్దుటూరు రోడ్లు, భవనాల శాఖ కార్యాలయంలో ఈఈ సురేంద్రకుమార్, విద్యుత్తు శాఖ కార్యాలయంలో డీఈ విజయన్, వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో సీటీవో వరలక్ష్మి, అటవీశాఖ కార్యాలయంలో డీఎఫ్‌వో రవిశంకర్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తమ శాఖల ప్రగతిని వివరించారు. కార్యక్రమంలో ఆయా కార్యాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు అర్బన్ : మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘు జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. కార్యక్రమంలో కమిషనర్ శేషన్న, ఫ్లోర్‌లీడర్ మురళీధర్‌రెడ్డి, మాజీ ఛైర్మన్లు గురివిరెడ్డి, ముక్తియార్, కౌన్సిలర్లు ఆనంద్, పిట్టా శ్రీను, రామాంజనేయులు, బాబు, పుల్లయ్య, టీడీపీ వార్డు ఇన్‌ఛార్జిలు కొండయ్య, అంజి, కుండా నాగరాజు, నూరి, యేసుదాసు, చాంద్‌బాషాలు పాల్గొన్నారు. మున్సిపల్ వాటర్‌వర్క్స్ ఏఈ అబిద్‌హుస్సేన్‌కు ఉత్తమ సేవా పతకం వరించింది. ఈ ఏడాది వేసవిలో తాగునీటి సమస్యను పరిష్కరించడంలో అధికారులు, సిబ్బందితో సమన్వయం పరచి ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు కలెక్టర్ ఉత్తమ సేవా పథకం ప్రకటించారు. మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మన్ రఘు, కమిషనర్ శేషన్నల ఆధ్వర్యంలో ఉద్యోగులు, కౌన్సిలర్లు ఏఈ అబిద్‌ను సన్మానించారు.

● వికాస్... విహార్‌లో...

వెంకటేశ్వరపేటలోని మానసిక వికలాంగుల వికాస్ విహార్ పాఠశాలలో మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, పాఠశాల అధ్యక్షుడు లక్ష్మినరసయ్యలు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో టీడీపీ కౌన్సిలర్ గంజికుంట కృష్ణవేణి, అంజి, స్పందన సుబ్బరామిరెడ్డి, కౌన్సిలర్ బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

బలిజ సంఘం ఆధ్వర్యంలో

ప్రొద్దుటూరు అర్బన్: పట్టణ బలిజ సంఘం ఆధ్వర్యంలో హోమస్‌పేలోని సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు మంచిరాజా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గాంధీరోడ్డులోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బలిజ సంఘం నేతలు గుమ్మటమయ్య, గంటశాల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ జయశంకర్, గాజుపల్లె రామచంద్రుడు, మూర్తి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

రాజుపాళెంలో..

రాజుపాళెం : 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహిచారు. ఎంపీడీవో సభాభవనంలో ఎంపీపీ దివ్య అనుజ్ఞ, ఎంపీడీవో శివప్రసాద్‌వర్మ, జడ్పీటీసీ మంజుల జెండాను ఎగురవేయగా తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు కిరణ్‌జ్ఞానమూర్తి, వెల్లాల గురుకుల పాఠశాలలో ఎంపీటీసీ అంజనాదేవి, ప్రిన్సిపాల్ శ్రీనివాసశాస్త్రి జెండాను ఎగురవశారు. టంగుటూరు గ్రామంలో బయపురెడ్డి సుబ్బారెడ్డి జ్ఞాపకార్థం కిరణ్‌రెడ్డి, బయపురెడ్డి రామచంద్రారెడ్డి పదవ తరగతి విద్యార్థులు అయిన రమీజా, మాబూషరీఫ్‌లకు ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున చెక్కులు అందించారు. వివిధ పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య వేడుకలు జరుపుకున్నారు.

ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్ర భవనాలపై ఎగరని జాతీయ జెండా

ప్రొద్దుటూరు కల్చరల్ : ప్రొద్దుటూరు పట్టణంలోని ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాల్లోని భవనాలపై జాతీయ జెండా ఎగరలేదు. 71వ స్వాతంత్ర్య దినోత్సవాలు వాడవాడలా ఘనంగా నిర్వహిస్తోంటే ఈ కేంద్రాల్లో మాత్రం స్వాతంత్ర్య స్ఫూర్తి కొరవడింది. పట్టణంలోని వసంతపేట, దేవాంగపేట, వైఎంఆర్ కాలనీ, ఆంధ్రకేసరి రోడ్డులలో ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. ఈ కేంద్రాలను అపోలో సంస్థ నిర్వహిస్తోంది. ఈ కేంద్రాల్లో వైద్యుల నుంచి ల్యాబ్ టెక్నీషియన్ తదితర ఆరోగ్య సిబ్బంది ఉన్నారు. అపోలో సంస్థ ఆరోగ్య కేంద్రాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో తాము వేడుకలను చేయడంలేదని సిబ్బంది వాపోతున్నారు. ఒక్కో ఆరోగ్య కేంద్రానికి ప్రభుత్వం లక్షలాది రూపాయలను అందచేస్తోంటే నిర్వాహకులు మాత్రం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించకపోవడం గమనార్హం.



వసంతపేట ఆరోగ్య కేంద్రంపై ఎగరని జాతీయ జెండా

స్వాతంత్ర్య దినోత్సవం రోజున కార్మికులకు అందని సెలవు

ప్రొద్దుటూరు కల్చరల్: జిల్లాలో వ్యాపార, వాణిజ్య కేంద్రంగా వెలసిన ప్రొద్దుటూరులో వివిధ దుకాణాల్లో పని చేసే కార్మికులు జాతీయ పండుగ స్వాతంత్ర్య దినోత్సవం నాడు సెలవులు లేక విధులు నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వ్యాపార వీధులైన శివాలయంవీధి, మైదుకూరు రోడ్డు, రాజబాటవీధి, బంగారు అంగళ్లవీది, గాంధీరోడ్డులలో వివిధ దుకాణాలను తెరిచారు. దుకాణాలను ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవం రోజు కార్మిక శాఖ అధికారులు మూయించేవారు.

15 మద్యం బాటిళ్లు స్వాధీనం

కొండాపురం: మండలంలోని సుగుమంచిపల్లె డాబా వద్ద పోలీసులు 15 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. డాబాలో అక్రమంగా విక్రయిస్తున్న రామచంద్రారెడ్డి అనే వ్యక్తి నుంచి ఈ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తాళ్లప్రొద్దుటూరు ఎస్సై క్రిష్ణయ్య తెలిపారు. అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచనున్నట్లు ఎస్సై తెలిపారు.

మురిసిన మువ్వన్నెల జెండా

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



జెండావిష్కరిస్తున్న ఆరీఫుల్లా, చంద్రమౌళీశ్వర్‌రెడ్డి



డీఈవో కార్యాలయంలో..



పిరమిడ్ ఆకారంలో సెయింట్ జోసెఫ్ విద్యార్థులు



మెయిన్ స్కూల్‌లో...



మౌంట్‌ఫోర్టులో...

కడప, ఎర్రముక్కపల్లె : మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. నగరంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, రాజకీయ పార్టీ కార్యాలయాలు, ఉపాధ్యాయ సంఘ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి భరతమాతకు వందనాలు తెలిపారు. చిన్నారులకు స్వీట్లు పంచిపెట్టి పండుగ జరుపుకున్నారు.

డీఈవో కార్యాలయంలో

డీఈవో కార్యాలయంలో డీఈవో శైలజ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యాలయ అధికారులు వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో డీవైఈవోలు జిలానీ, నాగమునిరెడ్డి, ఏడీ వరలక్ష్మీ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కార్పొరేషన్ లో...

నగరపాలక సంస్థ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా, కమిషనర్ చంద్ర మౌళీశ్వర్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్విస్ట్ కళాశాలలో...

కడప శ్రీవేంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్‌టెక్నాలజీ (స్విస్ట్) కళాశాలలో చైర్మన్ రాజోలి వీరారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సాయిచరణ్‌రెడ్డి, డైరెక్టర్ తిరుపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

సెయింట్ జోసెఫ్ కళాశాలలో...

కడప మరియాపురం సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాలలో కరస్పాండెంట్ బాలస్వామిరెడ్డి, ప్రిన్సిపాల్ రజనీకాంత్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. అనంతరం చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో.. కడప ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుబ్బనరసయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వైస్‌ప్రిన్సిపాల్ రవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయంలో...

కడప వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి టీకే అఫ్జల్‌ఖాన్ , వైసీపీ నేతలు టీఎస్‌ఆర్, ఎంపీ సురేష్ జెండా ఆవిష్కరించారు. నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలుపాల్గొన్నారు.

మెయిన్ స్కూల్‌లో...

మున్సిపల్ హైస్కూల్ మెయిన్ లో ప్రధానోపాధ్యాయులు పీవీ సుబ్బారెడ్డి జెండా ఆవిష్కరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మౌంట్‌ఫోర్టు పాఠశాలలో...

కడప రిమ్స్ సమీపంలో ఉన్న మౌంట్‌ఫోర్ట్ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది. కెథడ్రల్ చర్చి పాస్టర్ సగిలి ప్రకాష్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జోసెఫ్, వైస్ ప్రిన్సిపల్ రాజ్ పాల్గొన్నారు.

మున్సిపల్ ఉర్దూ పాఠశాలలో...

కడప మున్సిపల్ ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాలలో డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా జెండా ఆవిష్కరించారు. మాజీ కౌన్సిలర్ బండిబాబు తన సొంత నిధులతో విద్యార్థులకు క్రికెట్ కిట్‌ను అందించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ మహ్మద్‌రఫీ, ఉపాధ్యాయులు ఆయుబ్, జాకీర్ ఖానమ్, ఇలియాస్‌బాష, పీఈటీ సాజిద్ పాల్గొన్నారు.

విన్ డిఫెన్స్ అకాడమీలో....

కడప ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్స్‌లో విన్ డిఫెన్స్ అకాడమీలో ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా క్రీడాపోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ డి. క్రిష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

రిమ్స్‌లో... రిమ్స్ వైద్య కళాశాల, ఆసుపత్రిలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వైద్యకళాశాలలో డైరెక్టర్ శశిధర్‌జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆసుపత్రిలో సూపరింటెండెంట్ గిరిధర్ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, ఆర్‌ఎంవో వెంకటశివ, హెచ్ డీఎస్ సభ్యులు వారణాసి ప్రతాప్‌రెడ్డి, బ్లడ్‌టులివ్ వ్యవస్థాపకుడు పవన్ , వైద్యులు, రిమ్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సైన్స్ మ్యూజియంలో...

ఒకే ఒక్కడు...

జిల్లా సైన్స్ మ్యూజియంలో డీఎస్‌వో రవికిరణ్ జెండావిష్కరించారు. ఈ కార్యాలయంలో ఎవరు లేకున్నా తన దేశభక్తిని చాటుకున్నారు. ఒక్కరే జెండా ఆవిష్కరించారు.



జెండా ఆవిష్కరిస్తున్న రవికిరణ్

మహనీయుల ఆశయసాధనకు ముందుకు సాగాలి



జెండా ఎగురవేస్తున్న శివారెడ్డి తదితరులు

కడప, ఐటిఐ సర్కిల్ : మహనీయుల ఆశయసాధనకు ముందుకు సాగాలని కడప వ్యవసాయ మార్కెట్ కమిటి అధ్యక్షుడు ఇందిరెడ్డి శివారెడ్డి, ఉపాధ్యక్షులు గంధం మోహన్ బాబులు పేర్కొన్నారు. స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని మంగళవారం కడప మార్కెట్ యార్డులో జాతీయజెండాను అధ్యక్షుడు ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని ఈ కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలు... నూతన కలెక్టరేట్‌లో గల జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో జేడీ ఠాగూర్‌నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సాంఘిక సంక్షేమ కార్యాలయంలో ఉప సంచాలకులు సరస్వతి జెండాను ఆవిష్కరించారు. ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో ఆ సంస్థ ఈడీ శ్రీలక్ష్మి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. డ్వామా కార్యాలయంలో పీడీ విజయకుమార్ జెండా ఆవిష్కరించారు. బీసీ కార్పొరేషన్ కార్యాలయంలో ఆ సంస్థ ఈడీ రామచంద్రారెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యాసంస్థల జిల్లా కోఆర్డినేటర్ కార్యాలయంలో జిల్లా కో-ఆర్డినేటర్ నిర్మల జెండా ఆవిష్కరించారు. ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో ఎంప్లాయిమెంట్ జిల్లా అధికారి వెంకటరమణయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు.

అభివృద్ధి పథంలో వైవీయూ



మాట్లాడుతున్న రిజిస్ట్రార్ చంద్రయ్య

కడప, వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ చంద్రయ్య అన్నారు. మంగళవారం వైవీయూలో 71వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. వైవీయూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సత్యనారాయణరెడ్డి , ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి, ప్రొఫెసర్ దాము పాల్గొన్నారు.

జాతీయజెండాను ఆవిష్కరించిన ఎస్పీ

కడప, క్రైం : కడప నగరం ఎస్పీబంగ్లాలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎస్పీ అట్టాడ బాబూజీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఏఎస్పీ శ్రీనివాసరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఏఆర్‌డీఎస్పీ మురళీధర్, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కడప తాలూకా పోలీసుస్టేషన్ ఆవరణలో అర్బన్ సీఐ భాస్కర్‌రెడ్డి, ఎస్ఐ రాజరాజేశ్వరరెడ్డితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

జెండాకు వందనం చేస్తున్న ఎస్పీ బాబూజీ



ఉత్తమ లైన్‌మెన్‌గా ఆదినారాయణరెడ్డి

గాలివీడు: మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న లైన్‌మెన్ పొట్లి ఆదినారాయణరెడ్డి ఉత్తమ లైన్‌ మెన్‌ గా ఎంపికయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కడపలో జరిగిన వేడుకల్లో ట్రాన్స్‌కో ఎస్ఈ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నట్లు లైన్‌మెన్ ఆదినారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గాలివీడు ట్రాన్స్‌కో లైన్‌మెన్‌లు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.


ప్రశంసా పత్రం అందుకుంటున్న ఆదినారాయణరెడ్డి

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా


అర్చనా బీపీఈడీ కళాశాలలో జెండాను ఎగురవేస్తున్న డైట్ ప్రిన్సిపాల్ చంద్రయ్య

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు

రాయచోటిటౌన్: పట్టణంతో పాటు మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, స్వచ్ఛంధ సంస్థల్లో మంగళవారం వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ గుణభూషణ్‌రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాజమ్మ, ఎంఆర్‌సీ కార్యాలయంలో ఎంఈవో రామక్రిష్ణమూర్తి, మున్సిపల్ కార్యాలయంలో, వైసీపీ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ నసిబున్ ఖానం, పోలీస్‌స్టేషన్‌లో అర్బన్‌సీఐ మహేశ్వర్‌రెడ్డి, ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ రాంమోహన్‌రెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఏడీఏ రాధాదేవి, పశువైద్యశాఖ కార్యాలయంలో ఏడీఏ గుణశేఖర్‌పిళ్లై, ఆర్‌అండ్‌బీ కార్యాలయంలో డీఈ సురేష్‌నాయక్, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో వసంతాభాయి, ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ సహదేవయ్య, వెలుగు కార్యాలయంలో ఏపీయం శ్రీలక్ష్మి, రవాణాశాఖ కార్యాలయంలో బ్రేక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, డైట్ కేంద్రంలో ప్రిన్సిపాల్ చంద్రయ్య, మార్కెట్‌యార్డు, టీడీపీ కార్యాలయాల్లో మార్కెట్ కమిటీ ఛైర్మన్‌ గాజుల ఖాదర్ బాషా, అర్చనా బీపీఈడీ కళాశాలలో డైట్ ప్రిన్సిపాల్ చంద్రయ్య, డైరెక్టర్ మదన్‌మోహన్‌రెడ్డి, బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రమణయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మునిశేఖర్‌రెడ్డి, కొత్తపేట రామాపురంలో అక్షరా-2కే స్కూల్‌లో కరస్పాండెంట్ గౌనిపల్లె శ్రీనివాస్, శ్రీభారతీయ విద్యాభవన్‌లో కరస్పాండెంట్ జనార్ధన్, ఇక్సోరా స్కూల్‌లో కరస్పాండెంట్ ప్రదీప్‌కుమార్, సాయి కాన్సెప్ట్ స్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు కేవీ త్యాగరాజన్, చాంపియన్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ ఖాదర్‌వలీ, ఆర్ ఆర్ స్కూల్‌లో కరస్పాండెంట్ రవీంద్రరాజులు జాతీయ జెండాలను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టత గురించి వివరించారు. అలాగే బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ శ్రీనివాసకుమార్‌రాజు, జిల్లా ఉపాధ్యక్షులు శివగంగిరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి బాలాజీయాదవ్‌ల ఆధ్వర్యంలో పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అలాగే లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చార్టెర్ ప్రెసిడెంట్ డాక్టర్ బయారెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కుసుమాకర్ ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అలాగే పాతరాయచోటి ప్రాథమిక ఉర్దూ పాఠశాలలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

రాజు విద్యాసంస్థల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

రాయచోటిటౌన్: పట్టణంలో ఉన్న రాజు విద్యాసంస్థల ఆవరణంలో ఆ సంస్థల డైరెక్టర్ జగన్‌మోహన్‌రాజు ఆదేశానుసారం మంగళవారం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని విద్యాసంస్థల్లో మువ్వన్నెల జెండాను ఆయా ఇన్‌చార్జులు, సీఈవోలు జెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పలువురు విద్యార్థులు స్వాతంత్ర్య సమర యోధుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో రాజు విద్యాసంస్థల సీఈవోలు, ఇన్‌చార్జులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వెన్నెల జెండా

లక్కిరెడ్డిపల్లె: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మండలంలోని కోర్టు జడ్జి శ్రీను, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అంపాబత్తిన రెడ్డెయ్య, జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, మార్కెట్ యార్డులో ఛైర్మన్‌ రమేష్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో సీఐ పుల్లయ్య, తహసీల్దార్ కార్యాలయంలో డీటీ శ్రీరాములునాయక్, ఎంపీడీవో రవికుమార్ రెడ్డి, వెలుగు కార్యాలయంలో శ్రీనివాసులు, వ్యవసాయ కార్యాలయంలో ఏవో రమణారెడ్డి, అగ్నిమాపక కేంద్రంలో గ్యాబ్రియల్, జూనియర్ కళాశాలలో సహదేవరెడ్డి, లక్కిరెడ్డిపల్లె బాలుర పాఠశాలలో ఈశ్వర్‌నాయక్, ఆదర్శ పాఠశాలలో పూర్ణిమాదేవి, జాండ్రపల్లె పాఠశాలలో త్రివేణి, ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థల్లో, అన్ని కార్యాలయాల్లో మువ్వెన్నెల జెండా రెపరెపలాడింది.

రామాపురం: మండలంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పలు కార్యాలయాల్లో విద్యాలయాల్లో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దేవలానాయక్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ క్రిష్ణమూర్తి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మహమ్మద్‌రహీం, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమేష్‌రెడ్డి, ఏవో కార్యాలయంలో ఏవో శ్రీకర్, ఎంఆర్‌సీలో ఎంఈవో రామక్రిష్ణుడు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అలాగే గురుకులంలో ప్రధానాచార్యులు కేజీబీవీ పాఠశాలలో ప్రత్యేక అధికారిణి, మోడల్ పాఠశాలలో ప్రధానాచార్యుడు ప్రవీణ్‌కుమార్, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

సంబేపల్లె: మండల వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఊరువాడ మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో జెండా ఎగురవేసి వందనం సమర్పించారు. పెద్దజంగంపల్లె ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలతో భారత మాత వేశధారణతో పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పిల్లలకు స్వీట్లు పంచిపెట్టారు.

టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో...

తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దిన్నెమీదపల్లె, బోయపల్లె పాఠశాలలో జాతీయ జెండా ఎగురవేసి వందనం సమర్పించినట్లు టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ నాని, యోగి, రెడ్డికుమార్, రాజునాయక్, రమణయ్య పాల్గొన్నారు.

గాలివీడు: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భవానీ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటసుబ్బయ్య, మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈవో డీసీ పెంచలయ్య, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మంజునాధ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. అలాగే అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్‌ఆర్ జూనియర్, డిగ్రీ కళాశాలలో ఆ కళాశాల డైరెక్టర్ ఓబుల్‌రెడ్డి, ఎస్ఐ మంజునాధతో కలిసి విద్యార్థులకు మెటీరియల్‌ను, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు.

చిన్నమండెం: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను చిన్నమండెం మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మల్లికార్జున, ఎంపీడీఓ రమణారెడ్డి, ఎంఈఓ శివనాయక్, ఎస్ఐ సుధాకర్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగఫలమే ఈ స్వాతంత్ర్యం అన్నారు. పెద్దల ఆకాంక్షలకు అనుగుణంగా దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు, ప్రజలకు మిఠాయిలు పంచి పెట్టారు.



చిన్నమండెం ఎంపీడీవో కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న దృశ్యం


చిన్నమండెం నడిగడ్డపల్లె పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న సర్పంచ్ జయమ్మ


భరతమాత వేషధారణలో గాలివీడు మండలం శ్రీసరస్వతి స్కూల్ విద్యార్థిని


జాతీయ నాయకుల వేషధారణలో రాజు విద్యాసంస్థల విద్యార్థులు


లక్కిరెడ్డిపల్లెలో...


రామాపురంలో...







డిఫెన్స్ విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న అర్చనా విద్యాసంస్థల డైరెక్టర్ మదన్‌మోహన్‌రెడ్డి, జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న ఖాదర్‌బాషా, పోలీసులకు జెండాలను అతికిస్తున్న చాంపియన్ స్కూలు కరస్పాండెంట్ ఖాదర్‌బాషా, పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎస్ఐ మంజునాథ, ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నేతలు, ప్రతిజ్ఞ చేస్తున్న టీఎన్ఎస్ఎఫ్ నేతలు

మండల తెలుగుయువత అధ్యక్షుడిగా పామూరి వెంకటసుబ్బారెడ్డి

కలసపాడు : మండల తెలుగుయువత అధ్యక్షుడిగా పామూరి వెంకటసుబ్బారెడ్డిని ఎమ్మెల్యే జయరాములు మంగళవారం నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి, ప్రభుత్వం చేస్తున్న ప్రజాకర్షణ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు చేస్తున్న కృషిని గుర్తించి పదవి ఇచ్చినట్లు ఆయన తెలిపారు. టీడీపీలో పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు వస్తుందనడానికి ఇది నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ పామూరి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు


బద్వేలు నాలుగురోడ్ల కూడలిలో త్రివర్ణ పతాకంతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు


బద్వేలు పోలీస్‌స్టేషన్‌లో జెండా వందనం చేస్తున్న సీఐ రెడ్డెప్ప


మున్సిపల్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు


బాలుర ఉన్నత పాఠశాలలో జెండా వందనం చేస్తున్న జడ్పీటీసీ శిరీష, ఎంపీపీ బైసాని ప్రతాప్‌రెడ్డి

బద్వేలు : 71వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా వాడ వాడలా మువ్వన్నెల జెండాలు రెప రెపలాడాయి. నియోజకవర్గవ్యాప్తంగా మంగళవారం ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. స్వాతంత్ర్యఫలాన్ని అందించిన మహనీయులను స్మరించుకుని ప్రతి పౌరుడు మువ్వన్నెల జెండాకు వందనం సమర్పించి దేశభక్తిని చాటుకున్నారు. బిజివేముల వీరారెడ్డి కళాశాల ఆవరణలో వీరారెడ్డి విద్యాసంస్థల సెక్రటరీ కె.రితేష్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రామలక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని నారాయణ స్కూల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎఫ్ఆర్ఓ సుదర్శన్, డీఆర్ఓ కరీముల్లాలు హాజరయ్యారు. ప్రిన్సిపాల్ రాజేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో సీఐ రెడ్డెప్ప, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పార్థసారథి, జడ్పీబాలుర ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ శిరీష, ఎంపీపీ బైసానిప్రతాప్‌రెడ్డి, జూనియర్‌సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జడ్జి ఆర్ఎం శుభవల్లి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మాదవక్రిష్ణారెడ్డి, ఎంవీఐ కార్యాలయంలో మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ శిరీష, ఆర్టీసీ డీపో కార్యాలయంలో డీఎం రామసుబ్బయ్య, సబ్‌జైలులో సబ్‌జైలు సూపరిండెంట్ గురుప్రసాద్‌రెడ్డి, సాయివిద్యానికేతన్ పాఠశాలలో శంకర్‌రెడ్డి, విజితారెడ్డి, అరవిందా పాఠశాలలో నాగేశ్వరరావు, నారాయణ ఈటెక్నో స్కూలులో ప్రిన్సిపాల్ రాజేంద్రరెడ్డి, శ్రీచైతన్య ఇ-టెక్నోస్కూల్లో ప్రిన్సిపాల్, సీపీఐ కార్యాలయంలో, విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో శీలం గంగన్న, మదరసాలో కాంగ్రెస్ నాయకులు ఇమామ్ హుస్సేన్ (బాబు), పోస్టాఫీసు కార్యాలయంలో జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు.

గోపవరం మండలంలో : మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ శిరీష, ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డి, రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ దస్తగిరి, పోలీస్‌స్టేషన్ లో ఎస్ఐ హేమాద్రి, హాస్పిటల్‌లో మండల వైద్యాధికారి డాక్టర్ ప్రశాంతి, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయాధికారి సురేష్‌రెడ్డిలు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు త్రివర్ణ పతాకాలను ఎగురవేసి స్వాతంత్ర్యదినోత్సవ విశిష్ఠతను విద్యార్థులకు వివరించారు. గోపవరం ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు క్రిష్టఫర్, ఎంపీపీ శిరీష చేతులమీదుగా జాతీయ జెండాను ఎగురవేశారు. సర్వేయర్ ఓబయ్య, ఏపీఓ నరసింహులు, టీడీపీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, రవీంద్రనాథ్, వెంకటేశ్వర్లు, పంచాయితీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

కలసపాడు మండలంలో : మండలంలో అన్ని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వెన్నల జెండా రెపరెపలాడింది. కలసపాడు తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ దుగ్గయ్య, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ మైథిలి, పోలీస్‌స్టేషన్ లో ఎస్ఐ వెంకటరమణ, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ శ్రీనివాసులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఆయాపాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండా వందనాన్ని నిర్వహించారు. అలాగే కలసపాడులోని సెయింట్ ఆంటోనీస్ పాఠశాల విద్యార్థులు చేపట్టిన పలు విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కలసపాడులోని టీడీపీ కార్యాలయంలో జిల్లా నాయకుడు రంతు స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. మండల టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాశినాయన మండలంలో : 71వ స్వాతంత్ర్యదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు పాఠశాలలపై మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ రాజేష్ ఉదయ్ సంతోష్ పోలీసుల వందనం స్వీకరించి జెండా ఎగురవేశారు. ఎంపీడీఓ కార్యాలయంపై ఎంపీపీ పెద్దరామయ్య, ఎమ్మార్సీ కార్యాలయంపై ఎంఈఓ బాల ఓబయ్య, సొసైటీ కార్యాలయం వద్ద అధ్యక్షుడు పి.రామిరెడ్డి, ఉపాధి కార్యాలయం వద్ద జడ్పీటీసీ వెంకటసుబ్బయ్యాచారి, వెలుగు కార్యాలయం వద్ద ఎంపీడీఓ మహమ్మద్ అయూబ్, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డాక్టర్ వెంకటసుబ్బయ్య తదితరులు జెండా ఎగురవేసి వందనం స్వీకరించారు. కార్యక్రమాల్లో ఆర్ఐ మోహన్ రాజు, ఏపీఓ చంద్రశేఖర్, ఎపీఎం ఆంజనేయులు, ఈఓపీఆర్డీ సృజన్ కుమార్, సహకార కార్యాలయ సీఈఓ వెంకటేశ్వర్లు, వీఆర్వోలు, పంచాయతీ సెక్రటరీలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అట్లూరు మండలంలో : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. అట్లూరు జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల, బీసీ హాస్టల్, తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, పాఠశాలల్లో జెండావందనం చేశారు. స్వాంతంత్ర్య సమర యోధుల వేషధారణలతో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

పోరుమామిళ్ల మండలంలో : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురష్కరించుకొని మంగళవారం స్థానిక ఎంపీబాలుర వసతి గృహంలో ఎంపీపీ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. హాస్టల్ విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో, స్త్రీశక్తిభవనంలో, ఉపాధి కార్యాలయంలో, జడ్పీటీసీ కార్యాలయంలో ఎంపీపీ, జడ్పీటీసీ దేశాయి శారదమ్మలు జాతీయ జెండాలను ఎగురవేశారు.

కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ నాగార్జునరెడ్డి, ఎంపీడీఓ రామక్రిష్ణయ్య, ఏపీఓ శివశంకర్‌రెడ్డి, ఎంఈ ఓ రఘురాములు పాల్గొన్నారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శేషారాంసింగ్ జెండాను ఎగురవేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్ లో ఎస్ఐ పెద్దఓబన్న, ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ప్రిన్సిపాల్ ఆదినారాయణరెడ్డి జెండాను ఎగురవేశారు. విద్యార్థులు ఫిరమిడ్ల విన్యాసాలను ప్రదర్శించారు. కమ్మవారిపల్లెలో సహకారసంఘం అధ్యక్షుడు చెరకూరి చెన్నరాయుడు, పోరుమామిళ్ల గ్రామ సచివాలయంలో సర్పంచ్ హబీబున్నీసా, ఉర్దూ హైస్కూల్లో టీడీపీ అధ్యక్షులు రాజీవ్ బాష జెండాను ఎగురవేశారు. ఈ స్వాతంత్ర్య వేడుకలను పురష్కరించుకొని స్థానిక సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్లో, వెంకటేశ్వర హైస్కూల్లో జెండాలను ఎగురవేశారు. ఫారెస్ట్‌కార్యాలయంతో పాటు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

బి.కోడూరు మండలంలో : బి.కోడూరులో స్వాతంత్ర్య వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దుగ్గిరెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో సూపరింటెండెంట్ వరదరాజులు, పోలీస్‌స్టేషన్ లో ఏఎస్ఐ రమణ, సగిలేరు గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ చెన్నయ్య, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ మురళీదేవి, వెలుగు కార్యాలయంలో ఏపీఎం సుజాత, ఉపాధి కార్యాలయంలో ఏపీఓ నాగిరెడ్డి, జెండాఎగురవేశారు. అలాగే పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు. గురుకుల పాఠశాలలో 71మంది విద్యార్థులతో జాతీయపతాకాన్ని ఏర్పాటు చేశారు.


గోపవరం మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ శిరీష


కలసపాడులో టీడీపీ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న టీడీపీ జిల్లా నాయకులు


పోరుమామిళ్ల ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో మాట్లాడుతున్న ఎంపీపీ


ఎస్‌బివిఆర్ డిగ్రీకళాశాలలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న సెక్రటరీ రితేష్‌రెడ్డి



దేశనాయకుల వేషధారణలో చిన్నారులు, విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు


అట్లూరు తహసీల్దార్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ ఈశ్వరయ్య

ఉచిత కంప్యూటర్ శిక్షణ హర్షించదగ్గ విషయం



శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న గీతాశ్రమం పీఠాధిపతి గంగాధరానందగిరి స్వామిజీ

పొద్దుటూరు కల్చరల్: అన్ని వర్గాలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని యోగి వేమన విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ జయరామిరెడ్డి ప్రారంభించారు. మంగళవారం గీతాశ్రమంలో సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రధానాచార్యులు జయరామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క వర్గానికి కంప్యూటర్ అవసరమన్నారు. ఈ శిక్షణ కేంద్రంలో అన్ని వర్గాల వారికి ఉచితంగా శిక్షణ ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో గీతాశ్రమ పీఠాధిపతి గంగాధరానందగిరిస్వామి, ఆ సేవా సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, ఆర్‌సీపీ ప్రధానాచార్యులు గోపాల్‌రెడ్డి, ఆర్‌జేయూపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వీరబ్రహ్మం, ఎస్‌ఎల్‌టీపీ రాష్ట్ర అధ్యక్షుడు అంకాల్‌కొండయ్య, భారత్ సీడ్స్ అధినేత నాగార్జున, ప్రసాద్‌రెడ్డిలు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ప్రొద్దుటూరు టౌన్: కృష్ణాలయంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుండి స్వామివారికి క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం, విశేష పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి రాధాకృష్ణులను శోభాయమానంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించి ఆశీస్సులు పొందారు. పూజలు అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. కృష్ణాలయం యాదవ సేవ సంఘం అధ్యక్షులు దాసరి బాలసుబ్బరాయుడు యాదవ్, కార్యదర్శి ఆర్.వెంకటరమణయాదవ్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశారు.

రాజుపాళెంలో..

రాజుపాళెంలో.. రాజుపాళెం: మండల పరిధిలోని టంగుటూరు గ్రామంలో శ్రీ మదన గోపాలస్వామి దేవాలయంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. మదనగోపాలస్వామి, అమ్మవారు , ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అలంకరణలు చేసి భక్తులకు కనువిందు చేశారు. అర్చకులు విజయవర్ధన్‌రావు, చైర్మన్ పారాంజనేయరెడ్డి, ఈవో బాబు వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేసి భక్తులకు అసౌకర్యం కలుగకుండా చేశారు.

సినిమా గైడ్

ప్రొద్దుటూరు

సుధ	లై
వెంకటేశ్వర	జయ జానకి నాయకి
బీవీఎస్	గౌతమ్ నంద
ఆరవేటి	నేనే రాజు నేనే మంత్రి
అర్చన	లక్ష్మీకటాక్షం
చాంద్	అంధగాడు
సినీ హబ్: స్క్రీన్-1	నేనే రాజు నేనే మంత్రి
స్క్రీన్ -2	జయ జానకి నాయకి
స్క్రీన్ -3	ఫిదా

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

- మీకు సమస్యలుంటే ఈ కింది నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు.
- ప్రొద్దుటూరు - 9985411190
- పుట్టపర్తి సర్కిల్, - 9000885325
- క్రైం - 9490633105
- కల్చరల్ - 9966349431
- టౌన్ - 9866885470
- ప్రొద్దుటూరు అర్బన్ -8341751401
- రాజుపాళెం - 9642093626

ఘనంగా గ్రామోత్సవం

ప్రొద్దుటూరు టౌన్ : కృష్ణాష్టమిని పురష్కరించుకుని శ్రీకృష్ణాలయం యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన రథంలో రాధాకృష్ణుల ఉత్సవ మూర్తులను ఆశీనులను చేసి గ్రామోత్సవం నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, చెక్కభజన, కేరళ సింగారి మేలం, కళాకారుల నృత్యాలతో పురవీధుల్లో స్వామివారి గ్రామోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి కాయా కర్పూరం సమర్పించి ఆశీస్సులు పొందారు. యాదవ సేవా సంఘం అధ్యక్షుడు దాసరి బాలసుబ్బరాయుడు యాదవ్, కార్యదర్శి వెంకటరమణయాదవ్, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో గ్రామోత్సవాన్ని నిర్వహించారు.



రాధాకృష్ణుల గ్రామోత్సవం నిర్వహిస్తు దృశ్యం

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

పెద్దముడియం : మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కొండన్న, రెవెన్యూ కార్యాలయంలో ఇన్‌ఛార్జి తహసీల్దారు షఫి, పోలీసు స్టేషన్ వద్ద ఎఎస్‌ఐ వెంకటయ్య, వెలుగు కార్యాలయంలో ఎపీఎం రమణప్ప, ఇతర అధికారులు, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో వేడుకలు జరిగాయి. నెమళ్లదిన్నెలో సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి పతాకావిష్కరణ చేసి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అలాగే పెద్దముడియంలో సర్పంచ్ శివరామిరెడ్డి, అంగన్వాడీ కేంద్రం వద్ద పతాకావిష్కరణ జరిపి వేడుకలు నిర్వహించారు. పెద్దముడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద వైసీపీ నాయకుడు వెంకటేశ్వరెడ్డి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు పెట్టి బహుమతులు ప్రధానం చేశారు. పెద్దపసుపులలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో జరిగిన వేడుకల్లో సర్పంచ్ నాగేశ్వరమ్మను ఉపాధ్యాయులు సత్కరించారు.

విద్యార్థులకు సన్మానం

కొండాపురం : 2016-17లో 10లో 10పాయింట్లు సాధించిన తాళ్లప్రొద్దుటూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థిని సుచరితను మైన్స్ డిప్యూటీ డైరెక్టర్ పుల్లయ్య సన్మానించారు. విద్యార్థినికి ఆయన రూ. 10వేల నగదును బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో తాళ్లప్రొద్దుటూరు సర్పం చు రామసుబ్బారెడ్డి, మాజీ నెడ్‌క్యాప్ డైరెక్టర్ మిట్టా రా మాంజులరెడ్డి, కమిటీ చైర్మన్ మిట్టా మల్లికార్జునరెడ్డి, హెచ్ ఎం రేణుకా దేవి తదితరులు పాల్గొన్నారు.

కాపు రిజర్వేషన్లతో
బీసీలకు అన్యాయం

ప్రొద్దుటూరు టౌన్ : కాపులకు రిజర్వేషన్ కల్పించడం వలన బీసీలకు అన్యాయం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ బీసీ జేఏసీ చైర్మన్ అన్నా రామచంద్రయ్య విమర్శించార. శ్రీకృష్ణాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాపులకు విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పిస్తామని, ముఖ్యమంత్రి బీసీలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. రిజర్వేషన్ ప్రకటించిన తర్వాత అన్ని రకాల రిజర్వేషన్లు అమలు అవుతాయన్నారు. బీసీల మోడపై కత్తిపెట్టి ముఖ్యమంత్రి కాపు రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకున్నార న్నారు. బీసీలు తెలుగుదేశం పార్టీకి వెన్నముక అంటూనే ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీలకు ద్రోహం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాపు ఓట్ల కోసం చంద్రబాబు ప్రభుత్వం కాపులతో ప్రయాణిస్తోందని అన్నారు. రిజర్వేషన్ వర్గాల నడ్డి విరిచే విధంగా వ్యవహరించిన చంద్రబాబుకు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామన్నారు. ఈ సమావేశంలో సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చల్లా రాజగోపాల్, ఏపీబీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యానాదయ్య, లక్షుమయ్యయాదవ్, ఆదినారాయణ, చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మినరల్ ప్లాంట్ ప్రారంభం

రాజుపాళెం : మండల పరిధిలోని అయ్యవారిపల్లె గ్రామంలో కావేటి నరసింహులు, మయలూరు రామరాజేశ్వర్‌రెడ్డి గ్రామాన్ని దత్తతగా తీసుకుని ఉచిత మనిరల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు.

ఈ మినరల్ ప్లాంట్ ఎంపీపీ దివ్య అనుజ్ఞ, జడ్పీటీసీ గుత్తి మంజుల, రామరాజేశ్వర్‌రెడ్డి తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం దత్తతలో భాగంగా ప్రతి ఒక్కరికి మరుగుదొడ్లు, ఉచిత ఇళ్లు, రోడ్లు వేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్లాంట్ ద్వారా ప్రతి ఒక్కరు ఉచితంగా మినరల్ వాటర్ పొందవచ్చని తెలిపారు.

రిమ్స్‌లో సౌకర్యాల మెరుగుకుమరింత కృషి : కలెక్టర్

కడప, రిమ్స్ : రిమ్స్‌లో రోగులకు మరిన్ని సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తామని కలెక్టర్ బాబూరావునాయుడు పేర్కొన్నారు. స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా మంగళవారం రిమ్స్‌లో పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలకు కలెక్టర్ బాబూరావునాయుడు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ పాల్గొని ప్రారంభించారు.

కాగా గుడ్‌హార్ట్ ఫౌండేషన్ బాధితులను కలెక్టర్ బాబు రావునాయుడు, జిల్లా జడ్జి శ్రీనివాసులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ శశిధర్, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

గుడ్‌హార్ట్ బాధితులకు దుస్తులు పంపిణీ

గుడ్‌హార్ట్ ఫౌండేషన్ బాధితులకు మైత్రి లైఫ్ సైన్సెస్ ఎండీ రజితారెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు చీరలు, పురుషులకు పంచె, షర్టు వస్త్రాలను వితరణ చేశారు. కలెక్టర్, జడ్జి చేతుల మీదుగా వీరికి వస్త్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఏవన్ ఏజెన్సీస్ ప్రతినిధి బాలనారాయణరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువత అవయవదానంపై అవగాహన అవసరం

కడప, స్పోర్ట్స్ : యువత అవయవదానంపై అవగాహన కలిగి వుండాలని స్టెప్‌సీఈవో మమత సూచించారు. మంగళవారం లక్ష్య అకాడమీ ఆధ్వర్యంలో యువత అవయవదానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లక్ష్య అకాడమీ డైరెక్టర్ పొలిరెడ్డి, సిబ్బంది విద్యార్థులు, స్టెప్ సిబ్బంది పాల్గొన్నారు.లక్ష్య అకాడమీ విద్యార్థులచే ఆర్ట్స్ కళాశాల మైదానంలో 2కెరన్ నిర్వహించారు.

జనసేన ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు

కడప, అర్బన్ : జనసేన పార్టీ విభాగం జనసేన సేవాదళ్ ఆధ్వర్యంలో కడప వన్ టౌన్ సర్కిల్‌లో వున్న గాంధీ విగ్రహానికి సేవాదళ్ జిల్లా కో-ఆర్డినేటర్ రంజిత్ కుమార్ పూలమాల సమర్పించారు. అనంతరం అల్‌షిఫా మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదానం నిర్వహించారు.

స్వాతంత్ర్య సమరవీరులకు...జైహింద్

● 71వ స్వాతంత్ర్య వేడుకల్లో జిల్లా ప్రధాన జడ్జి శ్రీనివాస్

కడప లీగల్ : స్వాతంత్ర్యాన్ని సాధించిపెట్టిన సమర యోధులకు జైహింద్ అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. శ్రీనివాస్ జ్యుడీషియల్ అధికారులకు, న్యాయవాదులకు సూచించారు. మంగళవారం జిల్లా కోర్టులో 71వ సాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందు జిల్లా ప్రధాన జడ్జి శ్రీనివాస్ పోలీసులచేత గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన స్వతంత్ర్య సమరయోదుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇతర న్యాయమూర్తులు, న్యాయాధికారులు, అడ్వకేట్స్‌తో కలిసి వందేమారం గీతాన్ని ఆలపించారు. తరువాత జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయగీతాన్ని పాడారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.



సమరయోధులకు నివాళులు అర్పిస్తున్న జిల్లా జడ్జి

ఘనంగా రాహుకాలపూజలు



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు, పూజలో పాల్గొన్న మహిళలు

కడప, కోటిరెడ్డిసర్కిల్: కడప నగరం బిల్టప్ సమీపంలోని విజయదుర్గాదేవి ఆలయంలో మంగళవారం ఘనంగా రాహుకాల పూజలు నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకుడు దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుకాల సమయంలో పూజ చేస్తే ఆ తల్లి తీరుస్తుందని భక్తులు తమ బంధువులకు కూడా చెప్పి తమకు కలుగుతున్న సంతోషాన్ని, ఆనందాన్ని వారందరికీ అందించాలని ఆలయానికి వచ్చి ఉదయం నుంచి ఉపవాసదీక్ష చేస్తూ నిమ్మకాయలతో దీపాలను వెలిగించి ఆ చల్లనితల్లిని పూజించారన్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి 4.30 గంటల వరకు ఆలయ ప్రధాన అర్చకుడు ఫణి భూషణశర్మ భక్తుల చేత రాహుకాల పూజలు చేయించారు. అందరూ సుఖ శాంతులతో ఉండాలని ఆలయ వ్యవస్థాపకుడు సుధా మల్లికార్జునరావు తెలిపారు.

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

కడప రూరల్: న్యాయవాదుల సంఘం భవనంలో: జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయవాదుల సంఘం భవనంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మస్తాన్‌వల్లి ఎగురవేశారు. అనంతరం జిల్లా జడ్జి శ్రీనివాస్‌పాటు, అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మస్తాన్‌వల్లి, శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు రాజారెడ్డి సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి, సీనియర్ సవిల్ జడ్జి యు.యు. ప్రసాద్, జిల్లా అదనపు కోర్టు జడ్జిలు జి. అన్వర్‌బాషా, వి.వి. శ్రీనివాసమూర్తి, ఎస్. ప్రసాద్, సబ్ కోర్టుల జడ్జీలు, ప్రభుత్వ ప్లీడర్ గడ్డ గుర్రప్ప, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శివశంకర్‌రెడ్డి, బార్‌అసోసియేషన్ మాజీ నాయకులు నాగరాజు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



జెండా వందనం చేస్తున్న దృశ్యం

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

కడప, అర్బన్ : నగరంలోని అన్ని రాజకీయ పార్టీలు , విద్యాసంస్థలు, ప్రజా సంఘాలు మంగళవారం 71వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించాయి.

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో : జిల్లా అధ్యక్షుడు నజీర్‌అహ్మద్ , పార్టీ అనుబంధ సంస్థ నాయకులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఘనంగా వందనం సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి సత్తార్, సెక్రటరీ చంద్రశేఖర్‌రెడ్డి, పీసీసీ అధికార ప్రతినిధి నీలి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ కార్యాలయంలో : సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ, పోటీతత్వం ఉండాలి

సంబేపల్లె: ప్రతి విద్యార్థికి క్రమశిక్షణతో పాటు పోటీతత్వం ఉండాలని రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్ దామోధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వంగిమళ్లవాండ్లపల్లె ఉన్నత పాఠశాలలో తన తండ్రి చింతం నారాయణ జ్ఞాపకార్థం విద్యార్థులకు ప్రోత్సహక బహుమతులను అందించారు. సీల్డ్‌తో పాటు ప్రతిభా పురస్కారం, సర్టిఫికెట్‌తో విద్యార్థులను సత్కరించారు. తల్లి చింతం కాంతమ్మ చేతుల మీదుగా ఈ ప్రోత్సాక బహుమతులను అందిస్తున్నారు. రిటైర్డ్ ఉపాధ్యాయుడు వారాధిరెడ్డి, టీడీపీ మండల నాయకుడు కాకులపల్లె రమణారెడ్డి, పాఠశాల అభివృద్ధిలో భాగంగా ప్రహరీ నిర్మాణానికి 50 బస్తాల సిమెంటుతో పాటు కట్టుడు రాళ్లను అందిస్తామన్నారు. పిల్లలు చదువుతో పాటు సామాజిక పరిజ్ఞానం పొందేందుకు పూర్వపు విద్యార్థి సురేంద్ర (సఖి) జనరల్ నాలెడ్జ్ పుస్తకాలను విద్యార్థులకు అందించారు. ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, నాల్గవ బహుతులను పెద్దలు అందించారు. ఎంపీటీసీ కుమారుడు శివప్రసాద్‌రెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యుడు జానం రామక్రిష్ణ, ఆర్‌జేయూపీ జిల్లా అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు వెంకటసుబ్బయ్య, చింతం జయరామిరెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి, పలువురు వక్తలు పిల్లలనుద్దేశించి ప్రసంగించారు.


జెండా వందనం చేస్తున్న రిటైర్డ్ అసిస్టెంట్ కమిషర్ దామోధర్‌రెడ్డి, ప్రోత్సహక బహుమతి అందిస్తున్న చింతం కాంతమ్మ

స్వాతంత్ర్య యోధులను స్ఫూర్తిగా తీసుకోవాలి

రాయచోటిటౌన్: స్వాతంత్ర్య యోధుల నుంచి విద్యార్థులు స్ఫూర్తిని పొందాలని మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మాసాపేటలోని సుగవాసి రాజారామ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 71వ స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వార్థం లేని సమాజం కోసం విద్యార్థులు జాతీయ నాయకులను ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పాఠశాలలో సాంస్కృతి కార్యక్రమాలకు అనువుగా వేదికను నిర్మిస్తానని ఈ సందర్భంగా ప్రకటించారు. అనంతరం పదో తరగతిలో పదికి పది పాయింట్లు సాధించిన ఏడుగురు విద్యార్థులకు రూ.14 వేల నగదు పంపిణీ చేశారు. ఆర్టీసీలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసే రమణ పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలను వితరణ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మడితాటి నరసింహారెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ సుబ్రమణ్యం, సమన్వయ కమిటీ అధ్యక్షుడు సుగవాసి సుధాకర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


నగదు బహుమతులు అందజేస్తున్న పాలకొండ్రాయుడు

టీడీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలిగా నాగవేణి

● కార్యదర్శిగా రమాదేవి నియామకం

రాయచోటి టౌన్: తెలుగుదేశం పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలిగా నాగవేణి, కార్యదర్శిగా రమాదేవిని నియమించారు. ఇటీవల టీడీపీ జిల్లా కమిటీతో పాటు మండల కమిటీలను, వాటి అనుబంధ కమిటీలను ప్రకటించిన టీడీపీ అధిష్టానం పట్టణ అనుబంధ కమిటీలను మంగళవారం ప్రకటించింది. ఈ సందర్భంగా పట్టణ మహిళా అధ్యక్షురాలిగా నాగవేణి, కార్యదర్శి రమాదేవి, కోశాధికారిగా లక్ష్మీదేవిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేయడమే కాక పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. అలాగే తమ ఎన్నికకు సహకరించిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి రమేష్‌కుమార్‌రెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి జగన్‌మోహన్‌రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ గాజుల ఖాదర్‌బాషా, నియోజకవర్గ కార్యదర్శి అంజద్‌అలీఖాన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.


నాగవేణి రమాదేవి

అభాగ్యులకు చేయూతనివ్వడానికే రక్తదానశిబిరం

చిన్నమండెం: రక్తం అందక ఇబ్బందులు పడుతున్న అభాగ్యులను ఆదుకోవడానికి రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని వైసీపీ నేత రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. 71వ స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురష్కరించుకొని చిన్నమండెం ప్రభుత్వ ఆసుపత్రిలో రాముడు యువసేన వెల్ఫేర్ సొసైటీ, మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 68 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి మధుసూదన్‌రెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ మైనుద్దీన్, జబివుల్లామహమ్మద్‌అలీ, ఖాదర్‌వలీ, సుధాకర్ రెడ్డి, కొండా, రాజు, నాగరాజ, మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, బయారెడ్డి, సురేంద్రారెడ్డి, రహంతుల్లా, రాయచోటి రక్తనిధి సిబ్బంది రఫీ, చంద్రమోహన్, నాగయ్య, ఆరోగ్యవైద్య సిబ్బంది పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న యువకులను పలకరిస్తున్న రాంప్రసాద్ రెడ్డి

మొక్కలతోనే మనుగడ


మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉన్న విద్యార్థులు

చిన్నమండెం: మండలంలోని మల్లూరు ఆదర్శ పాఠశాలలో 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులు మొక్కలు నాటారు. జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులు వనం-మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి సంరక్షించాలని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులకు ఆ పాఠశాల వంట ఏజెన్సీ నిర్వాహకురాలు ఉమామహేశ్వరి 100 భోజనం ప్లేట్లు వితరణగా ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ ఆంజనేయులు, ఉపాధ్యాయులు కృపాకర్ పాయుడు, దామోదర్ రెడ్డి, రెడ్డిరేఖ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ప్లేట్లు అందిస్తున్న దృశ్యం

విద్యార్థులకు పలకలు, నోటు పుస్తకాల పంపిణీ

లక్కిరెడ్డిపల్లె: మండలంలోని పర్వతరెడ్డిగారిపల్లె ప్రాథమిక పాఠశాలలో నీటి సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ జయరాం పేద విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నోటుపుస్తకాలు, పలకలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మంచి భోజనాలు, స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గ్రేడ్

రాయచోటి	
ప్రసాద్	: జయజానకినాయక
గౌతమ్	: నేనేరాజు నేనేమంత్రి
సాయి	: లై
సోనీరాజ్	: జయజానకినాయక
గాలివీడు	
పావని	: బాహుబలి-2

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

రాయచోటి	9985411187
రాయచోటి టౌన్	9441794427
రాయచోటిరూరల్	9676860131
సంబేపల్లె	9703163108
గాలివీడు	9441049010
చిన్నమండెం	8886297090
లక్కిరెడ్డిపల్లె	8897095884
రామాపురం	9441079032

చట్టాలు, విధులను విద్యార్థులు తెలుసుకోవాలి

లక్కిరెడ్డిపల్లె: విద్యార్థి దశ నుంచే చట్టాలు, వాటి విధుల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని లక్కిరెడ్డిపల్లె సివిల్ జడ్జి శ్రీను పేర్కొన్నారు. చట్టాలు, వాటి విధుల గురించి వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనపర్చిన వారికి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం లక్కిరెడ్డిపల్లె జూనియర్ కళాశాలలో విద్యార్థులు రామాంజినేయులు, అంజనమ్మకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చట్టం చేసే విధానం, విద్యార్థుల నైపుణ్యం, సమాజంలో మెలకువలు తెలుసుకుని ఆదర్శంగా నిలవాలన్నారు. కార్యక్రమంలో ఏపీజీ జింకా రెడ్డిశేఖర్, న్యాయవాదులు రామచంద్రారెడ్డి, చెన్నక్రిష్ణయ్య, బాలాజిరెడ్డి, రెడ్డెన్న తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న జడ్జి శ్రీను



చిన్నమండెం సాయి హైస్కూల్ విద్యార్థులు 110 అడుగుల జాతీయ జెండాతో పట్టణ పురవీధులలో విద్యార్థులు ర్యాలీ చేస్తున్న దృశ్యం

స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు



బద్వేలులో పిరమిడ్ విన్యాసాలు చేస్తున్న ఎస్‌బీవీఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు



పోరుమామిళ్ల డిగ్రీకళాశాలలో పిరమిడ్ విన్యాసాలు చేస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు



పోరుమామిళ్ల సెయింట్ ఆంటోనీస్‌స్కూల్లో సాంస్కృతిక కార్యక్రమాలు చేస్తున్న విద్యార్థులు



నృత్యం చేస్తున్న చిన్నారులు

టీడీపీ అభివృద్ధే ధ్యేయం



మాట్లాడుతున్న టీడీపీ జిల్లా నాయకుడు రంతు

కలసపాడు : తెలుగుదేశం పార్టీ అభివృద్ధే ముఖ్యమని ఆపార్టీ జిల్లా నాయకులు రంతు అన్నారు. మంగళవారం కలసపాడులోని టీడీపీ కార్యాలయంలో ఆయన మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో టీడీపీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. మండలంలో ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధికి కృషి చేసి, సీఎం చంద్రబాబు గెలుపును తమ గెలుపుగా భావించాలన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆదేశాల మేరకు ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఏమైనా సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకోవాలి తప్ప బహిరంగంగా విమర్శలకు దిగకూడదన్నారు. కార్యక్రమంలో తెల్లపాడు సర్పంచX ఈశ్వరరెడ్డి, ఎగువసగిలేరు ప్రాజెక్టు అధ్యక్షుడు కొండారెడ్డి, టీడీపీ మండల కార్యకర్తలు వెంకటరామిరెడ్డి, రోశిరెడ్డి, సామీర్, సలీం, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



ప్రత్యేక అలంకరణలో శ్రీకృష్ణుడు

బద్వేలు టౌన్ : స్థానిక నెల్లూరురోడ్డులోని శ్రీకృష్ణమందిరంలో, తెలుగుగంగ కాలనీ అనంతగిరి క్షేత్రంలో శ్రీకృష్ణగీత మందిరంలో, గాండ్లవీధిలోని గోపాలస్వామి ఆలయంలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా స్వామివారికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, గోపూజలు నిర్వహించారు. కృష్ణాష్టమి సందర్భంగా నెల్లూరురోడ్డులోని శ్రీకృష్ణమందిరంలో నేడు నియోజకవర్గస్థాయి వాలీబాల్‌పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటీవారు తెలిపారు. ప్రత్యేక అలంకరణలతో శ్రీకృష్ణుడు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నారు. అనంతరం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



చిన్నికృష్ణుడు, గోపికల వేషధారణల్లో చిన్నారులు

ప్రశాంత జీవనాన్ని గడపండి

బద్వేలు : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ప్రశాంతమైన జీవనాన్ని గడపాలని బద్వేలు సీఐ రెడ్డెప్ప పేర్కొన్నారు. బద్వేలు మండల పరిధిలోని కొత్తచెరువు గ్రామంలో మంగళవారం సాయంత్రం చర్చిఫాదర్ ఆశీర్వాదం, సర్పంచX సుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజలు చిన్నచిన్న విషయాలకు గొడవలకు పాల్పడవద్దన్నారు. ఏదైనా సమస్య వస్తే పోలీసుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. సహజంగా గ్రామాల్లో గ్రూపులు, వర్గాలు ఉంటాయని, అలాంటి వాటి జోలికి వెళ్లకుండా ఏదైనా సమస్య వస్తే పెద్దలతో చర్చించుకొని సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. తగాదాలకు, గొడవలకు వెళ్లి కేసులు పెట్టుకోవడం సరి కాదన్నారు. చట్టాలపైన అవగాహన కలిగి ఉండటం చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హేమాద్రి, స్థానిక నేతలు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరచిన విద్యార్థులకు నగదు బహుమతులు



పోరుమామిళ్లలో జడ్పీహెచ్ఎస్‌లో నగదును అందజేస్తున్న జయరామయ్య

పోరుమామిళ్ల : 10వతరగతి పరీక్షల్లో ప్రతిభ కనపరిచి ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో క్రిష్ణారెడ్డి, జయరామయ్య విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా జిల్లాపరిషత్తు హైస్కూల్లో సింగల్‌రెడ్డి క్రిష్ణారెడ్డి ప్రతి సంవత్సరంలాగే 10వ తరగతి విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు రూ.5వేలు, 3వేలు, 2వేలు వంతున అందజేశారు. ఈ సంవత్సరం నుంచి తమ్మిశెట్టి జయరామయ్య 10వ తరగతిలో మంచి మార్కులు పొందిన విద్యార్థులకు రూ.5వేలు, 3వేలు, 2వేలు వంతున అందించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పద్మనాభరావు, వ్యాయామ ఉపాధ్యాయులు రామసుబ్బయ్య పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు అవార్డులు

పోరుమామిళ్ల : విధి నిర్వహణలో మంచి ఫలితాలు సాధించి ఎర్రచందనం అక్రమరవాణాను నిర్మూలించడంలో, స్మగ్లర్లను పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించినందుకు పోరుమామిళ్ల సీఐ పద్మనాభనX మంత్రి సోమిరెడ్డి చంద్రమోహనX రెడ్డి, ఎస్పీ బాబూజీ సమక్షంలో ప్రసంశాపత్రాన్ని అందుకున్నారు. మంగళవారం కడప పెరేడ్స్‌గ్రౌండ్‌లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సీఐ పద్మనాభనX కు వారు ప్రసంశాపత్రాన్ని అందజేశారు. అలాగే పోరుమామిళ్ల మండలంలోని రంగసముద్రం పంచాయతీ వీఆర్వో సదానందంకు రాజంపేట ఆర్డీఓ వీరబ్రహ్మం ఉత్తమ వీఆర్వోగా ప్రసంశాపత్రాన్ని అందజేశారు. విద్యుత్తుశాఖలో హెల్పర్‌గా పనిచేస్తున్న శివయ్యకూడా ఉత్తమ ప్రసంశాపత్రాన్ని అందుకున్నారు.



మంత్రి చేతులమీదుగా ప్రసంశాపత్రాన్ని అందుకుంటున్న సీఐ పద్మనాభం



వీఆర్వో సదానందంకు ప్రసంశాపత్రాన్ని అందజేస్తున్న ఆర్డీఓ వీరబ్రహ్మం

ఉత్తమలైనX మెనX కు అవార్డు అందజేత

కలసపాడు : కలసపాడు విద్యుత్తుశాఖ లైనX మెనX సుబ్రహ్మణ్యంకు ఉత్తమ లైనX మెనX గా అవార్డును అందుకున్నారు. కడపలో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో విద్యుత్తుశాఖ ఎస్ఈ శివప్రసాదరెడ్డి ఆయనకు మెమెంటోను అందజేశారు. అవార్డు తీసుకోవడం పట్ల కలసపాడు విద్యుత్తుశాఖ కార్యాలయం సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

జమ్మలమడుగు రూరల్ : జమ్మలమడుగులో మంగళవారం మధ్యాహ్నం అధికారులు ఇసుక నియంత్రణకు దాడులు చేశారు. పోలీసులు సుమారు 5 ట్రాక్టర్లను స్టేషన్‌కు తెచ్చారు. అందులో భాగంగా ఆర్డీవో దేవేంద్రారెడ్డి, తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి ఇసుక రీచ్‌ల వద్ద తనిఖీలు చేసి దాడులు చేయాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. ఇప్పటికి ఇసుక రీచ్‌లకు కాలమైందని తెలుస్తోంది. అందులో భాగంగా పోలీసులు ట్రాక్టర్లను పట్టుకుని జరిమానాలు విధించారు. రైతులకు సంబంధించిన వరి పొలాల్లో వరినార్లు వేసేందుకు కూలీలు దొరకడంలేదని, ఇసుక ట్రాక్టర్లకు ఇసుక నింపడానికి వెళుతున్నారని, అందుకోసమే ఈ దాడులు చేస్తున్నట్లు ఇసుక ట్రాక్టర్ల యజమానులు తెలిపారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా


పొట్లదుర్తిలో జెండాను ఎగురవేస్తున్న దృశ్యం


జాతీయ జెండాను ఎగురవేస్తున్న దాల్మియా ఈడీ అనిల్ బజాజ్


జాతీయ జెండాను ఎగురవేస్తున్న రోటరీ సభ్యులు

జమ్మలమడుగు రూరల్ : ఎందరో త్యాగధనుల ఫలితమే స్వాతంత్ర్యం వచ్చిందని తహసీల్దారు చంద్రశేఖ ర్ రెడ్డి జెండా ఎగురవేసి సెల్యూట్ చేశారు. అలాగే అర్బన్ పోలీసు స్టేషన్, రూరల్ పోలీసు స్టేషన్లలో సీఐ ఉమామహేశ్వరరెడ్డి మార్చ్‌పాస్ట్ నిర్వహించి జెండా ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఎంపీపీ అరుణ, పంచాయతీరాజ్ కార్యాలయంలో ఈఈ హరికృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో డీఈ సరస్వతి, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ లక్ష్మిరాజ్యం, చైర్‌పర్సన్ తులసి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సమత దళితX యునైటెడ్ వారు వారి కార్యాలయం వద్ద జెండా ఎగురవేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో మెడికల్ సూపరింటెండెంట్ రామేశ్వరుడు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు జెండా ఎగురవేశారు. జమ్మలమడుగు మండలంలోని ఎస్.ఉప్పలపాడు గ్రామంలో జిల్లా పరిషతX ఉన్నత పాఠశాల ఆవరణలో తుంగభద్ర హెచ్‌ఎల్‌సీ చైర్మన్ ఉప్పలపాడు శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో సీనియర్ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ ఎంపీ మునిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

జమ్మలమడుగు : ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ఆర్డీవో దేవేందర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ హనుమంతు, చల్లపల్లె పాఠశాల విద్యార్థినులు, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

● రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో...

పెద్దముడియం మండలం పెద్దపసుపులలోని 6వ వార్డు మండల పరిషతX ప్రాథమిక పాఠశాలలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగేశ్వరమ్మ, పాఠశాల విద్యాకమిటీ అధ్యక్షురాలు వీరస్వప్న, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటసుబ్బయ్య, రోటరీ సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పొట్లదుర్తిలో ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

ఎర్రగుంట్ల: స్వాతంత్ర్యం కోసం పోరాడిన సమరయోధుల త్యాగాలను నేటితరం విద్యార్థులు, యువత మరవరాదని పొట్లదుర్తి మాజీ సర్పంచి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సీఎంసురేష్‌నాయుడు పేర్కొన్నారు. వేడుకల్లో సర్పంచి ఎన్.వెంకటరంగయ్యాయాదవ్ పతాకావిష్కరణ కావించారు. అనంతరం ఎన్‌సీసీ, గ్రీన్‌కోర్, స్కౌట్ విద్యార్థులు ఇచ్చిన గౌరవవందనాన్ని వారు స్వీకరించారు. ఈ సందర్భంగా సురేష్‌నాయుడు మాట్లాడుతూ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల భవిషత్తు కోసం ఎంత సహాయాన్నైనా చేసేందుకు వెనుకాడమన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన మతసామరస్య, జాతీయ ఐక్యతా, దేశప్రగతి గురించి సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అలరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ఓబులేసు, శిరీష, హెచ్‌ఎం అరుణకిరణ్, ఉపాధ్యాయులు హరిప్రసాద్, గంగిరెడ్డి, మాజీ సర్పంచి ఇల్లూరు బాలముని, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ భువనేశ్వరి, గోపిక్రిష్ణనాయుడు, గుర్రప్ప,పి. వెంకటశివారెడ్డి, సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అలాగే పరోపకారం కోసం ప్రతి ఒక్కరు మానవత్వంతో ఆలోచించి సహకారం అందించాలని వాల్ ఆఫ్ హ్యూమానిటి సభ్యులు మల్లునాగార్జునరెడ్డి తదితరులు కోరారు. ఇంట్లో తమ వద్ద వృధాగా వున్న వస్తువులు, సామగ్రి తదితరం వాటిని సేకరించి అవి అవసరం ఉన్న వారికి ఇవ్వాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని ఎర్రగుంట్లకు చెందిన మల్లునాగార్జునరెడ్డి, మిత్రులు మంగళవారం బస్టాండులో వస్తుసేకరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తమవద్దకు చేర్చిన ఎలాంటి వస్తువులనైనా అవి కావాల్సిన వారు ఇక్కడికి వచ్చి ఉచితంగా తీసుకెళ్లవచ్చునని వారు తెలిపారు. లేనివారికి సహాయం అందించాలనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సూర్యనారాయణరెడ్డి,పద్మనాభయ్య, హరిష్,శివప్రసాద్‌రెడ్డి,రామాంజనేయరెడ్డి,దివాకర్‌రెడ్డి, మల్లుగోపాల్‌రెడ్డి, హరి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి దేశభక్తిని చాటుకోండి-సీఐ

ప్రతి ఒక్కరు ఏదో ఒకచోట మొక్కలు నాటి దేశభక్తిని చాటుకోవాలని ఎర్రగుంట్ల సీఐ పి.శ్రీనివాసులరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఎర్రగుంట్ల ప్రకాష్‌నగర్‌లోని చర్చి వద్ద మంగళవారం సాయంత్రం 'ఆల్ ఇండియా ట్రూక్రిష్టియన్ కౌన్సిల్ ' ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విరివిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ చేసి దేశప్రగతికి తోడ్పడాలన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటితే వర్షాలు బాగా పడటంతో పాటు కాలుష్యం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ అధ్యక్షుడు యోహాన్, ఉపాధ్యక్షుడు జాన్, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

మైలవరంలో..

మైలవరం : మండలంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా అధికారులు జెండా ఎగురవేశారు. దాల్మియా పరిశ్రమలో దాల్మియా ఈడీ అనిల్‌బజాజ్ జెండా ఎగురవేశారు. దాల్మియా సీఎస్‌ఆర్ ఆధ్వర్యంలో చిన్నకొమెర్ల, తలమంచిపట్నం, నవాబుపేట, పెద్దకొమెర్లలో ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. దొమ్మరనంద్యాలలో ఉన్నతపాఠశాలలో రాజుపాళెం ఎఈవో కృష్ణారెడ్డి తన చెల్లెలు సువర్ణ జ్ఞాపకార్థం విద్యార్థులకు విద్యాసామగ్రి, పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు పారితోషికాలు అందించారు. తొర్రివేములలో టీడీపీ మండలాధ్యక్షుడు మల్లెల గుర్విరెడ్డి, వేపరాలలో ఎంపీడీవో నారాయణరెడ్డి, సరస్వతి విద్యామందిరంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దాల్మియా టెక్నికల్ హెడ్ కరుణాకర్‌రావు, పీఆర్‌వో కృష్ణారెడ్డి, దాల్మియా సీఎస్‌ఆర్ విభాగాధిపతి రాజశేఖర్‌రాజు, శ్రీనివాసులు, రూరల్ సీఐ ఉమామహేశ్వర్‌రెడ్డి సర్పంచులు కొండయ్య, పుల్లారెడ్డి, సువర్ణ, తులశమ్మ, హైమావతి, బీజేపీ నాయకులు పాములేటి, ఉపాధ్యాయులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

కొండాపురంలో..

కొండాపురం : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ అమర్‌నాథరెడ్డి, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ ఓబులేసు, ఎంపీడీఓ కార్యాలయంలో మండలాధ్యక్షురాలు అనురాధ, తాళ్లప్రొద్దుటూరు జడ్పీ హైస్కూల్లో సర్పంచు రామసుబ్బారెడ్డి, కమిటీ చైర్మX మల్లికార్జునరెడ్డి, మాజీ నెడ్‌క్యాప్ డైరెక్టర్ మిట్టారామాంజులరెడ్డి తదితరులు జండా ఎగురవేశారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో సీఐ చిన్నపెద్దయ్య, ఎస్‌ఐ శివప్రసాద్‌రెడ్డి, తాళ్లప్రొద్దుటూరులో ఎస్‌ఐ కృష్ణయ్యలు జాతీయపతాకాన్ని ఎగురవేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలలో జాతీయపతాకాన్ని ఎగురవేసి జాతీయ నాయకులకు నివాళులు అర్పించారు.


ఎంపీడీవో కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ అరుణ


జెండా ఎగురవేస్తున్న తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి


దాల్మియాలో పేరెడ్ నిర్వహిస్తున్న దృశ్యం


రూరల్ సీఐ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న సీఐ


జెండా ఎగుర వేస్తున్న ఎంపీపీ కళావతి


పతాకాన్ని ఎగురవేస్తున్న సీఐ చిన్న పెద్దయ్య


జెండా ఎగురవేస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు


విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న కృష్ణారెడ్డి


జాతీయ జెండాకు వందన సమర్పణ చేస్తున్న దేవేంధర్‌రెడ్డి

ముద్దనూరులో..

ముద్దనూరు : మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాలు, పాఠశాలలలో స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. స్వాతంత్రదినోత్సవం సందర్భంగా కొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు ప్రజలు పారితోషకాలు అందించగా, కొందరు స్వీట్లు పంచిపెట్టారు. మండల కేంద్రంలోని తహసీల్ధారు కార్యాలయం వద్ద తహసీల్ధారు రమ, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ కళావతి, సూపరెంటెండెంట్ రమణయ్య, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ వరలక్ష్మి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్‌ఐ నరసింహారెడ్డి, ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీడీపీఓ హైమావతి, పశువైద్య కార్యాలయం వద్ద ఏడీ జహూర్ అహమ్మద్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయం వద్ద సీఐ వాహబ్, యామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతిలో 9.5 శాతం పాయింట్లు సాధించిన చంద్రికకు ఆగ్రామ సర్పంచ్ ఒంటికొమ్ము లక్ష్మికాంతమ్మ రూ.10వేలు పారితోషకం అందజేశారు. ముద్దనూరు బాలుర ఉన్నత పాఠశాలలో పదోతరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రొద్దుటూరు కంటివైద్య నిపుణులు డాక్టర్ రామమునిరెడ్డి రూ.15వేలు అందించారు.

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

కడప ఎర్రముక్కపల్లె: కడప నగరంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు పలుపాఠశాలల్లో అత్యంత ఘనంగా నిర్వహించారు. త్రివర్ణ పతాకం ఎగుర వేసి స్వాతంత్ర్య ఉద్యమంపై విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

శ్రీ భాష్యం పబ్లిక్ స్కూల్‌లో....

నగరంలోని శ్రీ భాష్యం పబ్లిక్ స్కూల్‌లో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.నాగసుబ్బారెడ్డి స్వాతం త్ర్యోద్యమ దేశభక్తులను కొనియాడారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాయిబాబా పాఠశాలలో...

అక్కాయపల్లెలోని సాయిబాబా ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సాయిబాబా విద్యాసంస్థల అధినేత ఎంవీ రామచంద్రారెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎంవీ శ్రీదేవి, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మదర్ ఇండియా హైస్కూల్‌లో...

శంకరాపురంలోని మదర్ ఇండియా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో కరస్పాండెంట్ వై.రామకృష్ణారెడ్డి, పాఠశాల ప్రెసిడెంట్ వై.రామగంగిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు కె.శివకంచిరెడ్డి ప్రసంగించారు. ఒకటవ తరగతి చదువుతున్న విద్యార్థి ఎ.గగన్ దీప్‌రెడ్డి భగవద్గీతలోని 12 శ్లోకాలను 3 నిమిషాల్లో చెప్పడం విశేషం. కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్లూబెల్స్ హైస్కూల్‌లో...

నబీకోటలోని బ్లూబెల్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్ కె.రమణారెడ్డి అమరవీరులైన గాంధీ, అల్లూరి, ఝాన్సీ తదితరుల జీవిత విషయాలను తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుడ్‌బర్డ్ స్కూల్‌లో...

పులివెందుల రోడ్‌లోని గుడ్‌బర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో విద్యాసంస్థల చైర్మన్, కరస్పాండెంట్ లయన్ పి.ఖాశీంఖాన్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేకే అగ్రికల్చరల్ పాలిటెక్నిక్, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్, గుడ్‌బర్డ్ ఇంటర్నేషనల్ స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల్ విద్యాపీఠ్‌లో...

ఎన్జీవో కాలనీలోని గురుకుల్ విద్యాపీఠ్‌లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ ఇంజనీర్ ఎ.వెంకటేశ్వర్లు జెండా ఆవిష్కరించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎ.వీరకుమారి, సీఈవో ఎ.వివేకానంద, ప్రిన్సిపాల్ జోజయ్య నాయుడు, ప్రైమరీ హెడ్‌మాస్టర్ గంగాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వికాస్ హైస్కూల్‌లో...

ఐటీఐ సర్కిల్‌లోని వికాస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా జాతీయ ఉపాధిహామీ కమిటీ సభ్యుడు పి.పీరయ్య విచ్చేసి జెండా వందనం చేశారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ వికాస్ హరిక్రిష్ణ మాట్లాడుతూ ఎందరో గొప్ప మహనీయుల త్యాగఫలం దేశ స్వాతంత్ర్యం అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు హమీద్, శివ, రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో...

హౌసింగ్ బోర్డ్ కాలనీలోని లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పాఠశాల చైర్మన్ చంద్రవౌళిరెడ్డి, డైరెక్టర్ రాజారెడ్డి స్వాతంత్ర్య సమరయోధులు ఏవిధంగా పోరాడారో వివరించారు. ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయురాలు, పాల్గొన్నారు.

స్ప్రింగ్‌బోర్డ్ హైస్కూల్‌లో...

ఎర్రముక్కపల్లెలోని స్ప్రింగ్‌బోర్డ్ హైస్కూల్‌లో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పాఠశాల డైరెక్టర్ కె.రాధ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమం అందరినీ అలరించాయి. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పద్మమానసిక దివ్యాంగుల కేంద్రంలో...

పద్మమానసిక దివ్యాంగుల కేంద్రంలో టీడీపీ సిటీ జనరల్ సెక్రటరీ వికాస్ హరిక్రిష్ణ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకులను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివర్ణపతాకం ఆవిష్కరించారు. అనంతరం వికాస్ హరిక్రిష్ణ మాట్లాడుతూ దివ్యాంగులతో ఈ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.

గ్లోబల్ ఇంజనీర్ కాలేజ్‌లో...

చెన్నూరు: కడప నగరం చెన్నూరు రోడ్‌లోని గ్లోబల్ ఇంజనీర్ కాలేజ్‌లోని స్వాతంత్ర్య వేడకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల చీఫ్ అడ్వయిజర్ కొమ్మా జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలోని రుగ్మతలను సహనం, వ్యక్తిత్వం, నేర్పిరితో జయించవచ్చున్నారు. కళాశాల డీఏవో రామసుబ్బమ్మ మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు.చీఫ్ అడ్వయిజర్స్ వెన్నపూస రామిరెడ్డి, కొమ్మా సోమశేఖర్‌రెడ్డి, డైరెక్టర్ రామ్‌పవన్ రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.


శ్రీభాష్యం పబ్లిక్ స్కూల్‌లో...


సాయిబాబా పాఠశాలలో...


గురుకుల్ విద్యాపీఠ్‌లో సాంస్కృతిక నృత్యం చేస్తున్న విద్యార్థులు


బ్లూబెల్స్ హైస్కూల్‌లో...


గుడ్‌బర్డ్ స్కూల్‌లో...


గురుకుల్ విద్యాపీఠ్‌లో జెండాను ఎగురవేస్తున్న విద్యాసంస్థల చైర్మన్ ఇంజనీర్ ఎ.వెంకటేశ్వర్లు


వికాస్ హైస్కూల్‌లో జెండా వందనం చేస్తున్న వికాస్ హరిక్రిష్ణ


స్ప్రింగ్‌బోర్డ్ హైస్కూల్‌లో...


లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో..


గ్లోబల్ ఇంజనీర్ కాలేజ్‌లో...



దివ్యాంగులకు బెలూన్లను ఇస్తున్న వికాస్ హరిక్రిష్ణ

సహకార శిక్షణ కేంద్రంలో స్వాతంత్ర్య వేడుకలు

కడప, కోటిరెడ్డిసర్కిల్: కడప నగరంలోని సహకార శిక్షణ కేంద్రంలో మంగళవారం 71 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా రాష్ట్ర సహకార యూనియన్ డైరెక్టర్ పివి. శేషారెడ్డి, శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ డాక్టర్ పి.యదుభూషన్‌రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. సహకార శిక్షణ కేంద్రం విద్యాధికారి బీవీ.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

జిల్లా సహకార కేంద్ర బ్యాంక్‌లో...

జిల్లా సహకార కేంద్ర బ్యాంక్‌లో చైర్మన్ జీవీ అనిల్‌కుమార్‌రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేసి వందన సమర్పణ చేశారు.


డీసీసీబీలో...
సహకార శిక్షణకేంద్రంలో

చంద్రన్న బీమాను సద్వినియోగం చేసుకోవాలి

పులివెందుల టౌన్: రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని టీడీపీ పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాష పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల్లో చంద్రన్న బీమా పథకం ఒకటన్నారు. అందులో సభ్యత్వం నమోదు చేసుకునేందుకు 16వ తేదీ నుంచి పేర్లు నమోదు చేసుకోవచ్చునన్నారు. 18 ఏళ్ల నుంచి 60 ఏళ్లు నిండిన వారంతా చంద్రన్న బీమాలో సభ్యత్వం తీసుకోవచ్చున్నారు. సాధారణ మరణానికి రూ. 2లక్షలు వస్తుందన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 5లక్షలు ఇస్తుందన్నారు.

సమష్టి కృషితోనే దేశాభివృద్ధి

మహానుభావుల త్యాగాల ఫలాలను మనం అనుభవిస్తున్నాం
శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మX సతీష్‌రెడ్డి

వేంపల్లె: దేశాభివృద్ధికి సమష్టిగా కృషిచేయాలని శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మX సతీష్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎందరో మహానుభావుల ప్రాణత్యాగాల ఫలితంగా మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని ఆ ఫలాలను సద్వినియోగమయ్యేలా ప్రతి ఒక్కరూ నీతినిజాయితీగా వ్యవహరించాలని ఆయన సూచించారు. నారాయణ స్కూల్ కరస్పాండెంట్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ ర్యాలీలో సతీష్‌రెడ్డి పాల్గొన్నారు. ముఖ్యనాయకులు, మహనీయుల వేషధారణల్లో ఉన్న నారాయణ స్కూల్ విద్యార్థులను సతీష్‌రెడ్డి అభినందించారు. భరతమాత వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దేశభక్తికి సంబంధించి నృత్యాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. స్థానిక జడ్పీ బాలికల హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు పూర్తిచేసుకున్నా మన దేశంలో ఎన్నో సహజ వనరులు



మహనీయుల వేషధారణలో ఉన్న చిన్నారులను అభినందిస్తున్న సతీష్‌రెడ్డి

ఉన్నాయని, ముఖ్యంగా యువశక్తి ఉందని వాటిని సద్వినియోగం చేసుకుంటే అభివృద్ధి వైపు పయనిస్తామన్నారు. కార్యక్రమంలో నీటిసంఘం అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, మాజీ గ్రంథాలయ ఛైర్మX మునిరెడ్డి, పసుపులేటి బాబు, నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్లు కోటిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైనికుల రక్షణతోనే దేశ భద్రత

వేంపల్లెలో మాజీ సైనిక అధికారులకు ఘనసన్మానం



మాజీ సైనికాధికారులను సన్మానిస్తున్న ఉషాకిరణ్ హైస్కూల్ కరస్పాండెంట్ రమణారెడ్డి, చిత్రంలో ఎస్ఐలు

వేంపల్లె: సైనికులు దేశసరిహద్దుల్లో నిరంతరం పహారాకాస్తున్నందువల్లే దేశ ప్రజలు సురక్షితంగా జీవించగలుగుతున్నారని, ఇది దేశ రక్షణలో ప్రాణాలర్పించిన సైనికుల భిక్షగా భావించాలని ఉషాకిరణ్ హైస్కూల్ కరస్పాండెంట్ రమణారెడ్డి, ఎస్ఐలు నరేంద్రకుమార్, చలపతి పేర్కొన్నారు. స్థానిక ఉషాకిరణ్ హైస్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని మాజీ సైనికాధికారులు బాలం వెంకటసుబ్బయ్య, ఎం మోహX రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఎం రెడ్డయ్యరెడ్డి, వై వెంకటసుబ్బయ్య, వై అనిల్‌కుమార్‌ను శాలువ, పూలమాలలతో సత్కరించారు. జాతీయజెండా ఆవిష్కరణ అనంతరం ఎస్ఐలు మాజీ సైనికాధికారులు మాట్లాడారు. సత్కార సభను నిర్వహించిన కరస్పాండెంట్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

భక్తులతో కిటకిటలాడిన గండి క్షేత్రం

చక్రాయపేట: శ్రావణ మాస ఉత్సవాల్లో గండికి భక్తులు రావడం ఆనవాయితీ. కానీ స్వాతంత్ర్య దినోత్సవం మంగళవారం గండి క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. ఎన్నడూ లేని విధంగా గండికి భక్తులు రావడం విశేషం. స్వాతంత్ర్య దినోత్సవం, మంగళవారం సెలవు దినం కావడంతో గండి క్షేత్రానికి భక్తులు విశేషంగా వచ్చారు. సర్వదర్శనం, వీఐపీ, ఆకుపూజలు స్వామివారికి నిర్వహించారు. గండిలో మంగళవారం ఆకుపూజ చేస్తే అష్ట ఐశ్వర్యాలు లభిస్తాయని భక్తుల ప్రగాఢ నమ్మకం.

ఆంజనేయస్వామికి ఆకుపూజ అంటే చాలా ఇష్టం. అందుకు వందల మంది భక్తులు ఆకు పూజలు నిర్వహించారు. టికెట్ల ద్వారా రూ. 1.50లక్షల వచ్చినట్లు తెలిసింది. ఛైర్మX రాజారావు, ఏసీ గురుప్రసాద్ భక్తులకు అసౌకర్యాలు కలగకుండా పర్యవేక్షించారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

పులివెందుల టౌన్: పట్టణంలో మంగళవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబకపల్లె రోడ్డులో ఉన్న ప్రశాంతి నగర్‌లో వెంకటసుబ్బయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఉదయం రాధాకృష్ణుల విగ్రహాలకు విశేష పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు ఉట్టికొట్టే కార్యక్రమం ఎంతో ఆనందంగా నిర్వహించారు. ఉట్టికొట్టేందుకు యువకులు,చిన్నారులు పోటీపడ్డారు.

గ్రామోత్సవం

శ్రీకృష్ణాష్టమి సందర్భంగా మంగళవారం



శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణల్లో చిన్నారులు

కృష్ణుని గ్రామోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. ప్రత్యేక వాహనంలో శ్రీకృష్ణుని ఉంచి స్వామివారిని ముగ్ధమనోహర రూపంలో అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. చక్కభజన, కోలాటం ప్రజలను ఆకట్టుకుంది. ఈ గ్రామోత్సవం పులివెందుల పురవీధుల్లో నిర్వహించారు.

పాఠ్యపుస్తకాల కొనుగోలుకు రూ. 50 వేలు ఆర్థిక సాయం



సింహాద్రిపురం: కోవరంగుట్టపల్లె వాసి దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి (వాసు) పాఠశాల విద్యార్థుల పాఠ్యపుస్తకాల కొనుగోలుకు రూ. 50వేలు వితరణ అందించారు. శ్రీనివాసరెడ్డి భార్య మాధవి జ్ఞాపకార్థం ఈ వితరణ అందజేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో స్థిరపడినా చదివిన పాఠశాలకు ఆర్థిక సాయం అందించడం ఆనందదాయకమన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, మాజీ ఎంపీటీసీ సునీల్‌కుమార్‌రెడ్డి, విశ్రాంత పీఈటీ కొండారెడ్డి, రొటేరియX నాగేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సంపద వనరులపై నేడు శిక్షణ

లింగాల: బుధవారం సింహాద్రిపురం ఎంపీడీఓ కార్యాలయం వద్ద సంపద వనరులపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఒకరోజు శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఆదినారాయణ తెలిపారు. ఈ శిక్షణకు ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీడీఓ, తహసీల్దార్, ఏఓ, ఎంఈఓ, పశువైద్యాధికారి, ఐసీడీఎస్, ఉపాధి ఏపీఓ, వెలుగు ఏపీఎం తదితరులు శిక్షణ ఇస్తారన్నారు. అధికారులు హాజరవాలని కోరారు.

నంద్యాల ప్రచారంలో వైసీపీ నేతలు

లింగాల: నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో లింగాల మండల వైసీపీ నేతలు పాల్గొన్నారు. ఎంపీపీ సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ, ఎంపీటీసీలు, సర్పంచులు దాదాపు 20 మంది వెళ్లారు. వైసీపీ అభ్యర్థి శిల్పా మోహX రెడ్డికి ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ తెలిపారు.

అర్హులందరికీ పక్కా గృహాలు : సతీష్‌రెడ్డి



సమస్యలను తెలుసుకుంటున్న సతీష్‌రెడ్డి

వేంపల్లె: అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కాగృహాలు మంజూరు చేస్తామని శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మX సతీష్‌రెడ్డి పేర్కొన్నారు. వెలమవారిపల్లెను సందర్శించిన ఆయన గ్రామస్థులతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పక్కాగృహాలు, పింఛన్లు ఇతర వాటికి సంబంధించి సతీష్‌రెడ్డికి వినతిపత్రాలు అందించారు. టీడీపీ మైనార్టీ సెల్ మాజీ కార్యదర్శి షబ్బీర్, బాలస్వామిరెడ్డి, రామచంద్రారెడ్డి, ఉపసర్పంచు శ్రీనివాసులరెడ్డి, ఎద్దల రామాంజనేయరెడ్డి, వెంకటస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

20న గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటు

పులివెందుల టౌన్: స్థానిక మిట్టమల్లేశ్వరస్వామి కళ్యాణ మండపంలో 20వ తేదీ సాయంత్రం 4 గంటలకు గణేష్ ఉత్సవ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు దినేష్‌గుప్త తెలిపారు. మంగళవారం స్థానిక మిట్టమల్లేశ్వరస్వామి కళ్యాణమండపంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి నిమజ్జన ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలనే అభిప్రాయంతో ఉన్నారన్నారు. వివిధ ప్రజాసంఘాలు, ప్రముఖులు, భక్తిసంఘాలు, అన్ని ప్రాంతాల వినాయక విగ్రహాల కమిటీలతో సమావేశం నిర్వహిస్తారన్నారు. గతంలో మాదిరి కాకుండా నిమజ్జన యాత్రను ఒకే రోజు జరిపితే అందులో విశేష సంఖ్యలో ప్రజలు పాల్గొనవచ్చన్నారు. సమావేశానికి మున్సిపాలిటీ, విద్యుతX , ఫైర్, పోలీస్ విభాగాలకు సంబంధించిన అధికారులను ఆహ్వానిస్తారన్నారు. టీడీపీ శిక్షణా శిబిర రాయలసీమ డైరెక్టర్ రామగోపాల్‌రెడ్డి, పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

నంద్యాలలో వైసీపీ గెలుపునకు ఢోకా లేదు

మాజీ మంత్రి వివేకా ● రోజాకు ఘనస్వాగతం



ఎంపీపీ రవికుమార్‌రెడ్డి, నాయకులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి వైఎస్ వివేక

వేంపల్లె: నంద్యాలలో వైసీపీ విజయానికి ఢోకా లేదని మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి పేర్కొన్నారు. వేంపల్లె ఎంపీపీ మాచిరెడ్డి రవికుమార్‌రెడ్డి ఇంట్లో జరుగుతున్న వివాహ వేడుకలో మంగళవారం సాయంత్రం పాల్గొన్నారు. వైఎస్ వివేకానందరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ నంద్యాల ఎన్నికల కోసం వైఎస్ జగX కష్టపడి పనిచేస్తున్నారని, ఎవరెన్ని కుట్రలు, ప్రలోభాలు పన్నినా వైసీపీ అభ్యర్థి గెలిచితీరుతారన్నారు. స్థానిక నేతలు మండల కన్వీనర్ చంద్ర ఓబుళరెడ్డి, ఆర్ఎల్వీ ప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీలు కొత్తూరు రెడ్డయ్య, టోపీవల్లి, ఎంఎస్ హబీబ్, చంద్రశేఖర్, వెంకటేశX ,మైనార్టీ మండల కన్వీనర్ మునీర్ తదితరులు పాల్గొన్నారు.

రోజాకు ఘనస్వాగతం

వేంపల్లెలో రోజకు వైసీపీ నేతలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక నేతలు, కార్యకర్తలు ఆమెను కలిశారు. నంద్యాల రాజకీయాలపై కాసేపు చర్చించారు. కార్యక్రమానికి వైఎస్ అవినాష్‌రెడ్డి హాజరయ్యారు.

అదుపుతప్పి ఐచర్ బోల్తా

తొండూరు: మిరపకాయల లోడుతో వెళ్తున్న ఐచర్ వాహనం బోల్తాపడింది. వివరాల్లోకెళితే.... పులివెందుల నుంచి గుంటూరుకు పచ్చిమిరపకాయల లోడుతో వెళ్తున్న ఐచర్ వాహనం మల్లేల దర్గా సమీప క్రాస్ వద్ద అదుపుతప్పింది. దీంతో వాహనం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ నరసింహారెడ్డికి స్వల్పగాయాలయ్యాయి.

ద్విచక్రవాహనం స్వాధీనం

ఖాజీపేట : గుర్తు తెలియని ఓ ద్విచక్రవాహనాన్ని కేసీ కాలువలో పడేసి వుండడంతో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మండల పరిధిలోని రావులపల్లె దారిలోని కేసీ కాలువలో నంబర్ ప్లేట్‌లేని హీరో హోండా సీడీ 100 ద్విచక్ర వాహనాన్ని పడవేసి కనిపించకుండా ముళ్ల కంప వేశారు. ఈసమాచారం ఖాజీపేట పోలీసులకు అందడంతో వారు వెళ్లి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. వాహనాన్ని ఎందుకు దాచిపెట్టారనే విషయంపై ఆరా తీస్తున్నారు. ఎర్రచందన స్మగ్లర్లు ఇలా చేశారా, లేక వాహనానికి సంబంధించిన వ్యక్తులను ఏదైనా చేసి గుర్తు పట్టకుండా దాచి వుంచరా అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

వాడవాడల మువ్వన్నెల జెండా రెపరెపలు

మైదుకూరు : 71వ స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం మైదుకూరులో ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండా ఎగురవేశారు. పట్టణంలోని తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు నాగేశ్వరరావు, మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ రంగసింహ, కమిషనరు కృష్ణారెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద అభివృద్ధి కమిటీ చైర్మన్ గుండంరాజు సుబ్బయ్య, సొసైటీ కార్యాలయం వద్ద చైర్మన్ చీకిరి చిన్న వెంకటసుబ్బయ్య, పోలీస్ స్టేషన్ వద్ద డీయస్పీ శ్రీనివాసులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనాలు సమర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలను నెమరేసుకున్నారు. పలు చోట్ల మహాత్మగాంధీ చిత్రపటం ఉంచి నివాళి అర్పించారు. అలాగే శాంతినికేతన్, ఏవీఆర్, వేదవ్యాస, శ్రీసాయి, సెయింట్‌జోసెఫ్, సెయింట్ జాన్, లిగోరి, వాసవీ తదితర పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం స్వాతంత్ర్య పోరాటవీరుల వేషధారణలతో విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



మైదుకూరులో మున్సిపల్ కార్యాలయం వద్ద గాంధీ చిత్రపటానికి నివాళి



మైదుకూరులో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద జెండావందనం చేస్తున్న నాయకులు



ఖాజీపేటలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ గుజ్జల సుమలత, అధికారులు



గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాకం రామక్రిష్ణయ్య

పలు పాఠశాలల్లో మొక్కలు నాటారు.

తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ నాయకుడు రెడ్యం వెంకట సుబ్బారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈసందర్భంగా విద్యార్థులచేత జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, యస్‌యమ్ షరీఫ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బీపీ సుధాకర్‌రెడ్డి, వైస్ చైర్మెన్ సయ్యద్ గౌస్‌పీర్, మున్సిపల్ చైర్మన్ రంగసింహ, లక్ష్మిమాధవరాయ ఆలయచైర్మన్ ఆకులకృష్ణయ్య, నాయకులు కటారు కృష్ణ, రంతుమియా, గుండంరాజు సుబ్బయ్య, శాంతినగర్ ప్రసాద్, చెంచురామయ్య, కోనా సుబ్బారావు, పిచ్చపాటి, అమీర్, తదితరులు పాల్గొన్నారు.

ఖాజీపేట మండలంలో...

ఖాజీపేట: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. విద్యార్థులు జాతీయ నేతలు వేషధారణలో పురవీధుల్లో జాతీయ జెండా పట్టుకుని ప్రదర్శన నిర్వహించారు. మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ గుజ్జల సుమలత, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె.వి.శివరామయ్య, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ యం.రంగారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే పలు కార్యాలయాలలో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో జెండాను ఆవిష్కరించారు. పత్తూరు ప్రాథమిక పాఠశాల, బీరం శ్రీధర్‌రెడ్డి పాఠశాలలో విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బస్టాండు కూడలిలోని గాంధీ, పొట్టి శ్రీరాముల విగ్రహాలకు ఆర్యవైశ్యుల మండలాధ్యక్షుడు మాకం రామక్రిష్ణయ్యతో పాటు ఆర్యవైశ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

విద్యార్థులకు చేయూత: మండల పరిధిలోని దుంపలగట్టు దళితవాడలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆ గ్రామ సర్పంచ్ రెడ్యం అరుణాదేవి ఆంగ్ల మాధ్యమం పాఠ్య పుస్తకాల వితరణగా అందచేశారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆ పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా కేసీ కెనాల్ ప్రాజెక్టు ఉపాధ్యక్షుడు రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు.

మైదుకూరు మండలంలో...

మైదుకూరు రూరల్ : మైదుకూరు మండలంలో స్వాతంత్ర్య వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని జీ.వి.సత్రం, వనిపెంట, లెక్కలవారిపల్లె, శెట్టివారిపల్లె హైస్కూల్, ప్రాథమిక పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. జీవీసత్రం హైస్కూల్‌లో టీడీపీ నాయకుడు నేట్లపల్లి.మల్లిఖార్జున్ యాదవ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. వనిపెంట అటవీశాఖ కార్యాలయంలో డిప్యూటీ రేంజర్ ఎల్.త్యాగరాజు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బాలచెన్నయ్యల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక సెయింట్ జోసఫ్ హైస్కూల్‌లో విద్యార్థులు చేసిన విన్యాసాలు అలరించాయి. కార్యక్రమంలో హెడ్‌మిస్ మేరీ బెర్తా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చాపాడు మండలంలో..

చాపాడు : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం ఎంపీపీ వెంకటలక్ష్మమ్మ, ఉపమండలాధ్యక్షుడు సానా నరసింహారెడ్డి, జడ్పీటీసీ బాలనరసింహారెడ్డి, పలువురు అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంఈవో సుబ్బరామయ్య, ఎంపీడీవో రామదాసు, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు పుల్లారెడ్డి, పోలీసు స్టేషన్‌లో ఎఎస్‌ఐ సురేష్, రైతు సేవా సహకార సొసైటీలో సీఈవో జాన్సన్, గ్రంథాలయంలో లైబ్రేరియన్ శివశంకర్‌రెడ్డి, పశువైద్యశాలలో పశువైద్య అధికారిణి గీతాప్రియ, కస్తూరిబా పాఠశాలలో ఎస్‌వో మల్లేశ్వరి, విజేత, వివేకానంద, చాపాడు, చియ్యపాడు, లక్ష్మిపేట జిల్లా పరిషత్ పాఠశాలలో కరస్పాండెంట్లు మురళీమోహన్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, హెడ్మాస్టర్ నరసింహశాస్త్రిలు జెండాలను ఎగురవేశారు. సీబీఐటీ, వీబీఐటీ కాలేజీల్లో కరస్పాండెంట్ జయచంద్రారెడ్డి, ప్రిన్సిపాళ్లు పాండురంగన్ రవి, శ్రీనివాసులరెడ్డిలు కూడా జెండాలను ఎగురవేశారు. లక్ష్మిపేట జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు 1989 పూర్వపు విద్యార్థులు సీబీఎస్ఈ సిలబస్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు.

మువ్వన్నెల జెండా ఎగరని కార్యాలయాలు : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చాపాడులోని మండల వ్యవసాయాధికారి కార్యాలయంలోనూ, వెదురూరులోని పశువైద్యశాలలోనూ మువ్వన్నెల జాతీయ జెండాలను మంగళవారం ఏవో సురేష్‌బాబు, పశువైద్య అధికారి లక్ష్మయ్య ఎగురవేయలేదు. మండలంలోని అన్ని కార్యాలయాల్లో అధికారులు సంబరాలు ఘనంగా చేస్తుంటే వీరు మాత్రం విధులకు హాజరుకాలేదు. ఈ ఇద్దరి అధికారులు స్వాతంత్ర్య దినోత్సవాల్లో పాల్గొనకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పలువురు విమర్శిస్తున్నారు.

బి.మఠం మండలంలో...

బ్రహ్మంగారిమఠం : బ్రహ్మంగారిమఠంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ స్థాయిల అధికారులు తమ కార్యాలయాల వద్ద జెండాలను ఆవిష్కరించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ చక్రవర్తి, ఈఓపీఆర్డీ రాంచంద్రారెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో దామోదర్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్ లో ఎస్‌ఐ నాగరాజు, వ్యవసాయ కార్యాలయంలో బి.మల్లికార్జున, వెలుగు కార్యాలయంలో అధ్యక్షురాలు ఎం.రోశమ్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మేరి సుజాత, అంగన్వాడీ సూపర్‌వైజర్ సరళ ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల విద్యార్థిని విద్యార్థులచేత జాతీయపతాకాన్ని పురవీధులగుండా ర్యాలీ నిర్వహించి, మఠం ఐదురోడ్ల కూడలిలో మానవహారం ఏర్పర్చారు. బాలికల వసతిగృహంలో వార్డన్ బాలమ్మ, ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో వార్డన్ దిలీఫ్ బాష, బాలుడు, వెంకటేశ్వర్లు నాయక్, శ్యాంసన్ , కందిమల్లాయపల్లె ప్రాథమిక పాఠశాలల్లో ఎంఈఓ పుల్లయ్య, ప్రధానోపాధ్యాయులు సిద్దయ్య, సరస్వతమ్మ, బసవపురం పాఠశాలల్లో హెచ్ ఎం ఎన్ వి రమణయ్య, జడ్పీపాఠశాలలో ఎంపీపీ చక్రవర్తి, విద్యుత్తుకార్యాలయంలో ఏవి వెంకటమహేష్, అలాగే ప్రైవేటు పాఠశాలలు దీప్తి, వరుణ్ పాఠశాలల్లో ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రామయ్య, పాఠశాల కమిటీ చైర్మన్ దస్తగిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యశాఖ కార్యాలయంలో ఎగరని జాతీయ జెండా: బ్రహ్మంసాగర్ సమీపంలో ఉన్న మత్స్యశాఖ కార్యాలయంలో మంగళవారం జాతీయ జెండా ఎగురవేయలేదు. కార్యాలయంలో ఉన్న సిబ్బంది స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనలేదు. గతంలో కూడా ఈకార్యాలయం స్వాతంత్ర్య వేడుకలు జరపలేదని ఆరోపణలు ఉన్నాయి. వచ్చే రిపబ్లిక్‌డే రోజు అయినా మత్స్యశాఖకార్యాలయంలో జెండా ఎగురుతుందా అని స్థానిక మత్స్యసంఘం నాయకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాస్థాయి అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

దువ్వూరు మండలంలో..

దువ్వూరు : స్వాతంత్ర్య ఉద్యమంలో ఎందరో మహానుభావులు సాధించిన త్యాగఫలమే నేడు భారతదేశం స్వేచ్ఛాయుతంగా మనుగడ సాధిస్తుందని తహసీల్దారు రవిశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. దువ్వూరు పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ విద్యాసాగర్ జెండా వందనం గావించారు. మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ కానాల చంద్రావతమ్మ జెండావందనం చేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను కొనియాడారు. దువ్వూరులోని షిరిడిసాయి వివేకానంద హైస్కూలు, గుడిపాడులోని గురుశంకరాచార్య హైస్కూలులో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. మండలంలోని 23 గ్రామ పంచాయతీల్లో ఆయా గ్రామ సర్పంచులు జెండా వందనం గావించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చాపాడులో జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ వెంకటలక్షుమ్మ



దువ్వూరులో జెండా వందనం చేస్తున్న తహసీల్దారు



జెండాను ఆవిష్కరిస్తున్న హెడ్‌మిస్ మేరీ బెర్తా





చాపాడులో జెండా ఎగరని పశువైద్యశాల, వ్యవసాయ అధికారి కార్యాలయాలు



జెండాను ఆవిష్కరిస్తున్న రెడ్యం అరుణాదేవి, ప్రక్కన రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి

కృష్ణాష్టమి వేడుకలు

పెద్దముడియం : మండల పరిధిలోని పెద్దపసుపుల గ్రామంలో శ్రీకృష్ణాష్టమి పండుగ కన్నుల పండువగా జరిగింది. గ్రామంలోని శ్రీకృష్ణ ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం అందంగా తీర్చిదిద్దిన పల్లకిలో స్వామివారిని గ్రామంలోని ప్రధాన వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవాయిద్యాలు, చెక్కభజనల నడుమ స్వామివారి గ్రామోత్సవం సందడిగా సాగింది. గ్రామస్థులు ఏర్పాటు చేసిన చెక్కభజన కోలాహలంతో సందడి నెలకొంది. వీధుల్లో జరిగిన గ్రామోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారికి పూజలు నిర్వహించారు.

ప్రతిభకు భారీ పురస్కారం

ఎర్రగుంట్ల: పాఠశాలల్లో 2016-2017 విద్యా సంవత్సరంలో పదవతరగతిలో మంచి ప్రతిభ కనపరచిన విద్యార్థులకు దాతలు ప్రోత్సాహం వెల్లివిరిసింది. ముఖ్యంగా తగరతిలో మొదటి మూడుస్తానాలు పొందిన విద్యార్థుల తోపాటు ఆయా సబ్జెక్టుల్లో పదికిపది గ్రేడు సాధించిన విద్యార్థులను ఆయా గ్రామాల్లో వారు నగదు పురస్కాలను స్వాతంత్ర్య దినోత్సవం మంగళవారం ఇచ్చి వారి విద్యాభివృద్ధికి బాసటగా నిలిచారు.

● **పోట్లదుర్తిలో...** పదిలో ప్రథమస్థానం నాగహరిచందన, ద్వితీయ స్థానంలో ఉమాదేవి,చరిత, గురుచరణ్, తృతీవస్థానంలో యు. తిరుమలదేవిలు నిలిచారు. వీరికి సీఎంసురేష్‌నాయుడు రూ.26వేలు, సి.సత్యనారాయణ, 10,116, రెండవ స్థానానికి 7116, మూడవ స్తానానికి రూ.5116, సర్పంచి వెంకటరంగయ్యయాదవ్ రూ.5,016, మాజీ సర్పంచి బాలముని, జోజిరెడ్డి (టీచర్), శివయ్యనాయుడు, సుబ్బమ్మ, ప్రభాకర్‌రెడ్డి, పివీశివారెడ్డి, టి.రామ్మోహన్‌నాయుడు, ఏ.సత్యనారాయణ, శశికళ, సీ.గుర్రప్పలు రూ.2016లు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఇచ్చారు. ఈ డబ్బును చదువునిమిత్తం మాత్రమే కర్చు చేసుకోవాలని సురేష్‌నాయుడు విద్యార్థులకు సూచించారు.

● ఎర్రగుంట్లలో బాలుర ఉన్నతపాఠశాలలో 9.7జీపీఏ సాధించిన లావణ్యకు పాఠశాల పూర్వవిద్యార్థి యర్రంరెడ్డి ఈశ్వరప్రసాద్‌రెడ్డి రూ.10,116 ప్రోత్సాహక బహుమతిని ఇచ్చారు. అలాగే చిలమకూరు, మరికొన్ని పాఠశాలల్లో బారీగానే విద్యార్థుల చదువుల కోసం దాతలు నగదు ప్రోత్సాహకాలను ఇచ్చారు.



విద్యార్థులకు బహుమతులను అందిస్తున్న సీఎం సురేష్‌నాయుడు

ఎర్రగుంట్ల పోస్టాఫీసు వద్ద ఎగరని జాతీయ జెండా

● జోరుగా చాటుగా మద్యం అమ్మకాలు

ఎర్రగుంట : స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు విధిగా ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద జరపాలన్న నిబందనలను కేంద్ర ప్రభుత్వ సంస్థలే తుంగలో తొక్కుతున్నాయి. ఎర్రగుంట్ల ప్రొద్దుటూరు రోడ్డులోని మెయిన్ బ్రాంచ్ పోస్టాఫీసు వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరపలేదు. నిత్యం కిటకిటలాడే ఈ కార్యాలయం మంగళవారం బోసిపోయింది. కనీసం అధికారులు కాని, సిబ్బందికాని తొంగి చూడలేదు. ఉదయం నుంచి ఎవ్వరూ ఇటు వైపు రాలేదని స్థానికులు తెలిపారు.

● పంద్రాగస్టు రోజున మద్యం అమ్మకూడదనే నిబందనకు తూట్లు పొడిచారు. ముందస్తుగా చేసుకున్న ఏర్పాట్లలో భాగంగా విచ్చలవిడిగా అమ్మారు.

వేసిన సీళ్లు అలాగే వున్నా పక్కదారిలో మద్యాన్ని చాటుమాటుగా మద్యం ప్రియులకు చేరవేశారు. దీనిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు.



పోస్టాఫీసు వద్ద స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కనిపించని జాతీయజెండా

స్వాతంత్ర్య స్ఫూర్తితో చట్టం కోసం పోరాడుదాం



ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

కొండాపురం : స్వాతంత్ర్య స్ఫూర్తితో కార్మిక చట్టం కోసం పోరాడుదామని బిల్డింగ్ కనX స్ట్రక్షనX వర్కర్స్ యూనియనX రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య తెలిపారు. మంగళవారం కొండాపురంలో కార్మికుల నూతనంగా నిర్మించిన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. 1996లో కార్మిక సంక్షేమ చట్టం ఆమోదించబడిందన్నారు. దీనిని అమలుచేయుటకు ఆంధ్రప్రదేశX లో 2009 వరకు వివిధ పోరాటాలు సాగించడం జరిగిందన్నారు. చట్టాన్ని ఉల్లంఘించకుండా తిరిగి పోరాటాలు సాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సం దర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నాయకులంతా కలిసి కొండాపురం భారీగా ర్యాలీ ని ర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, కార్యదర్శి మనోహర్‌బాబు, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగన్న, కొం డాపురం మండల అధ్యక్షురాలు అనురాధ, తహసీల్దార్ ప్రభాకర్‌రెడ్డి, ఉపసర్పంచు విశ్వనాథరెడ్డి, ఎంఈఓ ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

మంచి జీవితాన్ని గడపండి



సమావేశంలో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి శిరీష్

జమ్మలమడుగు రూరల్ : ప్రతి ఒక్కరూ అనవసరమైన గొడవలకు వెళ్లకుండా మంచి జీవితాన్ని గడపాలని జమ్మలమడుగు జూనియర్ సివిల్ జడ్జి శిరీష్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని సబ్‌జైలును ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రిమాండ్ ఖైదీలతో మాట్లాడి సమస్యలు ఉంటే చెప్పాలని అడిగారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రిమాండ్ ఖైదీలు ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని, ఘర్షణలకు పాల్పడి కేసుల్లో ఇసుక్కోరాదన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌జైలు అధికారులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

సినిమాగ్రేడ్

జమ్మలమడుగు

టీపీఆర్:	జయజనకి నాయక
టీఎస్ఆర్:	ఫిదా
సాయిరాం :	నేనే రాజు నేనే మంత్రి

విద్యుత్ రంగంలో ఏపీ జెన్‌కో ముందంజ

ఎర్రగుంట్ల: విద్యుత్‌రంగంలో ఏపీ జెన్‌కో ముందంజలో ఉందని ఆర్టీపీపీ సీఈ జి.శ్రీరాములు పేర్కొన్నారు 71స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆర్టీపీపీ పవర్‌హౌస్‌నందు కాలనీ క్రీడామైదానంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఈ జి.శ్రీరాములు పాల్గొని జాతీయపతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతస్వాతంత్ర్య సమపార్జన ఎందరో మహానుభావులు, సమరయోధులు త్యాగాలను మరువరాదన్నారు. నేటి భారతప్రధాని అభివృద్ధికి మేకిన్‌ఇండియా, స్వచ్ఛభారత్ వంటి అనేక కార్యక్రమాలతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారన్నారు. ప్రస్తుతం రాష్ట్ర విద్యుదుత్పత్తిలో అగ్రగామిగా ఉండి థర్మల్, జలవిద్యుత్‌పాటు సోలార్ పవర్ ప్లాంట్లు కూడా రాష్ట్రంలో నెలకొల్పి తద్వారా వినియోగదారులకు అతితక్కువ ధరకు అందేందుకు సంకల్పించింది. ఆర్టీపీపీ ఈసంవత్సరం గ్రీన్‌టెక్ ఫౌండేషన్ ద్వారా సిల్వర్ అవార్డును, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక శాఖ ద్వారా సీఎం చేతులమీదుగా ఉత్తమ యాజమాన్య నిర్వహణ అవార్డును కూడా పొందమన్నారు. 600 మెగావాట్లు త్వరలో సీఓడీ జరపనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు కృషిచేసి సంస్థను పురోభివృద్ధిలోకి తీసుకురావాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన వారికి బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎన్.నాగమణి, ఎస్ఈలు సివిల్ సర్కిల్ 2 విజయసారధి, నరసింహారావు, దేవేంద్రనాయక్, జగన్నాథ్, రామసుబ్బారెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, సీనియర్ సంక్షేమాధికారి జి. తిరుమలరావు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.



ఆర్టీపీపీలో జెండా వందనం చేస్తున్న సీఈ శ్రీరాములు, ఎంపీటీసీ నాగమణి, ఇతర అధికారులు

●ఎర్రగుంట్ల నగరపంచాయతీ కార్యాలయంలో ఛైర్మన్ ముసలయ్య జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. కౌన్సిలర్స్, మేనేజర్, ఇతర అధికారులు పాల్గొన్నారు. తహసీల్దార్ మహేశ్వరరెడ్డి, ఎంపీడీవో శివకుమారి తమ కార్యాలయాల్లో పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ వెంకటనాయుడు, పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవవందనాన్ని స్వీకరించారు. ఐసీయల్, జువారి ఇతర కార్మాగారాల్లోను పేరేడ్ నిర్వహించి స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోను జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిలమకూరులో జరిగిన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో ఎంఈవో బాలశౌరమ్మ, సర్పంచి లిల్లిప్రభావతి, ఎంపీటీసీలు ముస్తఫా, ప్రతాప్‌లు పాల్గొన్నారు.

వినూత్నరీతిలో గాంధీ 3డీ బొమ్మ ఆవిష్కరణ

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల బాలుర ఉన్నత పాఠశాలలో ఆర్ట్ మాస్టర్‌గా పనిచేస్తున్న యోహాన్ 3డీ ఆర్ట్ ఎఫెక్ట్‌తో వేసిన గాంధీజీ బొమ్మను నగరపంచాయతీ ఛైర్మన్ ముసలయ్య, హెచ్‌ఎం వసుంధరాదేవిలు మంగళవారం ఆవిష్కరించారు. అయితే దీనికి ఓ ప్రత్యేక వుంది. పెన్సిల్, పెన్నుతో కాకుండా స్టిక్కర్‌తో వేశాడు. ఇంతవరకు ఎక్కడా వేయలేదని యోహాన్ తెలిపారు. ఆ బొమ్మకు పాలాభిషేకం చేశారు.

అయితే ఒక చుక్క పాలు కూడా వృధా కాకుండా, తిరిగి వెనుక అమర్చిన పైపు ద్వారా ఒక పాత్రలోకి వెళతాయి. 3డీ ఎఫెక్ట్‌లో పాలు తగ్గేకొద్ది గాంధీ చిత్రపటం కనిపిస్తుంది. ఆర్ట్ మాస్టర్ యోహాన్ ప్రతి స్వాతంత్ర్య దినోత్సవానికి ఏదోఒక వినూత్న ప్రయత్నం చేస్తున్నాడు. గత సంవత్సరం గాంధీ బొమ్మను టేబుల్ టెన్నిస్ బాల్స్‌తో వేసి అందరిని ఆకట్టుకున్నాడు. ఈసారి వినూత్నరీతిలో 3డీ ఎఫెక్ట్‌తో బొమ్మను వేసి, దానికి పాలాభిషేకం చేసి పాలను వృధాచేయకుండా వాటిని తిరిగి ఉపయోగించుకునేలా దీన్ని తయారు చేయడం గమనార్హం. ఆయన్ను, ఛైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



3డీ బొమ్మను ఆవిష్కరిస్తున్న ఛైర్మన్

ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేయాలి



పెండ్లిమర్రి: రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పింపి ధరలస్థిరీకరణ నిధి ఏర్పాటు చేయాలని ఏపీ రైతుసంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి, రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కారపురెడ్డిపల్లె గ్రామంలో వారం రోజుల క్రితం పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న రైతు మిట్టా ప్రతాప్‌రెడ్డి కుటుంబాన్ని మంగళవారం వారు పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

కమలాపురం రూరల్	9618839425
వల్లూరు	7989554548
పెండ్లిమర్రి	9550811311
వీఎన్ పల్లె	9490987063
సీకే దిన్నె	9866078351
చెన్నూరు	9966813830

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కమలాపురం రూరల్: మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రామమోహన్, పోలీసుస్టేషన్ లో ఎస్ఐ మహ్మద్‌రఫీ, సబ్‌జైలులో జైలర్ మహ్మద్ యూనుస్, మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ సులేఖ సుబ్రమణ్యం, ఎంపీడీవో త్రిమూర్తిరెడ్డి, నాగరాజు, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో ఇబ్రహీం తదితరులు జెండాను ఆవిష్కరించారు. అలాగే ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్ఎం రత్నం, బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ మాధవీలత, డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ రాజగోపాల్‌రెడ్డి, సూర్య పాఠశాలలో ఎంఈవో ఇబ్రహీంతో కలిసి కరస్పాండెంట్ టీవీ సుబ్బారెడ్డి జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం పలు పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

గ్రామస్థాయి క్రీడలను ప్రోత్సహించాలి

గ్రామస్థాయి నుంచే క్రీడలను ప్రోత్సహించాలని చదిపిరాళ్ల సర్పంచ్ జయసుబ్బారెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎంపీపీ పాఠశాలలో జెండాను ఎగురవేసి మాట్లాడారు. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం అన్నారు. అనంతరం క్రీడలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం నరేంద్రబాబు, మాజీసర్పంచ్ శ్రీను, ఓబులేసు, ప్రజలు పాల్గొన్నారు.

వల్లూరులో...: తెల్లదొరల కంబంధ హస్తాల నుంచి భారతీయులను విముక్తి కలిగించటానికి జరిగిన పోరాటాల్లో ఎందరో వీరులు, మహానేతలు ప్రాణాలు సైతం త్యాగం చేసి సాధించిపెట్టిన స్వాతంత్ర్యపు ఫలాలే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అన్ని ఎంపీపీ పిచ్చిమ్మ, డిప్యూటీ తసీల్దార్ ప్రసాద్, ఎస్ఐ భాస్కర్‌రెడ్డి కొనియాడారు. 71వ స్వాతంత్ర్యపు వేడుకలను పురష్కరించుకుని మంగళవారం మండలపరిధిలో ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలలు, ప్రవేట్ పాఠశాలల్లో త్రివర్ణపతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన క్రీడా, వక్తృత్వ, వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కస్తూర్భాగాంధీ బాలికల గురుకుల పాఠశాలలో ఎస్ఐ పుస్తకాల పంపిణీ చేశారు.

వీరపునాయునిపల్లెలో...: 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలంలో సోమవారం ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ జండా రెపరెపలాడింది. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బ్రహ్మానందరెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరులో...: మండలంలో మంగళవారం 71 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఎస్ఐ వినోద్‌కుమార్, ఎంపీపీ బాలమ్మ, మండల ఉపాధ్యక్షుడు కె.విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీడీవో హహబూబ్‌బీ, ఎంఈవో క్రిష్ణమూర్తి, ఈవోఆర్‌డీ పరమేశ్వరరెడ్డి, సర్పంచ్‌లు రాజేశ్వరి, బాషు, పద్మావతి, రమణమ్మ, మహేశ్వరమ్మ, విజయలక్ష్మీ, లక్షుమ్మ, లావణ్య, కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీకేదిన్నెలో...: ఎందరో అమరవీరుల పోరాట ఫలితమే నేటి స్వాతంత్ర్యమని జడ్పీటీసీ సభ్యురాలు పి.వెంకటసుబ్బమ్మ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మండలాధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డితో కలిసి జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కన్నతల్లిని, జన్మభూమిని మరువకూడదన్నారు. ఎంపీపీ సుబ్బారెడ్డి, ఎంపీడీవో రామచంద్రారెడ్డి, ఎంఈవో నాగమునిరెడ్డి, ఎంపీటీసీ అమ్మణి స్వాతంత్ర్య దినోత్సవ ఆవశ్యకతను వివరించారు. తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి శ్రీనివాసులు, వ్యవసాయ కార్యాలయంలో ఏవో సుమంత్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే రాయచోటిరోడ్డులో గల అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల కోశాధికారి చొప్పా ఎల్లారెడ్డి, ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ సందేశం వినిపించారు. స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో డాక్టర్ వీరయ్య, వ్యవసాయ పరిశోధన కేంద్రంలో డాక్టర్ కరుణసాగర్, డాట్ సెంటర్‌లో డాక్టర్ అంకయ్యకుమార్, తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా అధికారులు జెండాను ఎగురవేశారు.

పెండ్లిమర్రిలో...: మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అనురాధ, జడ్పీటీసీ భాస్కర్, ఎంపీడీవో మల్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆంజనేయులు, పోలీసుస్టేషన్ లో ఎస్ఐరోషన్, ఇతర కార్యాలయాల్లో అధికారులు జెండా ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు.



జెండా వందనం చేస్తున్న కమలాపురం ఎంఈవో ఇబ్రహీం, సూర్య స్కూలు కరస్పాండెంట్ సుబ్బారెడ్డి



జెండా వందనం చేస్తున్న ఎంపీపీ





వల్లూరులో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ పిచ్చమ్మ, తదితరులు.. వేదాస్ స్కూలులో విజేతలకు బహుమతులందిస్తున్న దృశ్యం





చెన్నూరు పోలీసుస్టేషన్, సీకే దిన్నె ఎంపీడీవో కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న అధికారులు



కమలాపురం సూర్య హైస్కూలు విద్యార్థులు నృత్యం చేస్తున్న దృశ్యం

కాలసర్ప దోష నివృత్తికి ప్రత్యేక హోమాలు



కమలాపురం రూరల్: మండల పరిధిలోని రామాపురక్షేత్రంలో వెలసిన శ్రీమోక్ష నారాయణస్వామి, శ్రీసుబ్రమణ్యంస్వామి ఆలయంలో కాలసర్పదోష నివారణకు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. అలాగే ఇక్కడి దేవతా మూర్తులకు నిత్య కల్యాణాలు నిర్వహిస్తుండడం మంచిశుభప్రదమని, అందువల్ల ఈ ఆలయంలో కాలసర్ప, నాగ, కుజ దోష నివృత్తికి ప్రత్యేక హోమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నివారణ హోమాలలో పెళ్లి కాని యువతీయువకులు పాల్గొని పూజలు నిరహిస్తే మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం. కార్యక్రమంలో మానస పీఠం వ్యవస్థాపకుడు చెన్నూరు గిరిస్వామి, మాచిరామశర్మ, వేద పాఠశాల అధ్యాపకుడు రాధాక్రిష్ణ శర్మ, తదితరులు పాల్గొన్నారు.



హోమాలు నిర్వహిస్తున్న దృశ్యం

వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

చెన్నూరు/కమలాపురం రూరల్: క్రిష్ణాష్టమి వేడుకలు మండలంలో వైభవంగా జరిగాయి. సీతారామ సంకీర్తనాక్షేత్రంలోని రాధాక్రిష్ణ భజన మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ ఆ దేవదేవుని లీలలు అనంతమని, నిత్యం శ్రీక్రిష్ణుని స్మరణ సర్వపాపనివారణ అన్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. అలాగే కమలాపురం మండలం సూర్య కిడ్స్ ప్లే స్కూలులో గోకులాష్టమి వేడుకలను చిన్నారులు ఘనంగా జరుపుకున్నారు.





చెన్నూరులో పూజలందుకుంటున్నరాధాకృష్ణులు, వేషధారణలో ఉన్న చిన్నారులతో కరస్పాండెంట్ సుబ్బారెడ్డి

అలరించిన వేణుగోపాలస్వామి కల్యాణం

సీకేదిన్నె: మండలంలోని ఊటుకూరు వద్ద ఉన్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణమహోత్సవం భక్తులను అలరించింది. క్రిష్ణాష్టమి సందర్భంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 10 గంటలకు రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కల్యాణం భక్తుల సమక్షంలో కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. సాయంత్రం స్వామివారి ఊరేగింపును వీధులలో నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు శంకర్, గోపాల్ భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

సినిమా గైడ్

కమలాపురం	
ప్రదీప్	: నేనే రాజు నేనే మంత్రి
చెన్నూరు	
కృష్ణ	: లై

తొండూరులో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

తొండూరు: తొండూరులో స్వాతంత్ర్య దినోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ శ్రీనివాసులు జెండాను ఆవిష్కరించి జాతీయ పతాకానికి గౌరవ వందనం చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కనకదుర్గయ్య, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ జయప్రద, ఎంపీడీఓ మల్లీశ్వరి ఆధ్వర్యంలో జండాను ఎగురవేశారు. అలాగే అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. జాతీయపతాకానికి గౌరవ వందనం చేశారు.

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు కనువిందు చేశాయి. 71వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, కార్యాల యాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. పలుమండలాల్లో అధికారులకు ఉత్తమ సేవాపతకాలను అందించారు. ఇందులో భాగంగా కొందరికి మండల, మరికొందరికి జిల్లా, ఇంకొందరికి రాష్ట్ర స్థాయిల్లోనూ ఉత్తమ సేవాపతకాలను అందించారు. వివరాల్లోకెళితే...

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



పులివెందుల టీడీపీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న సతీష్‌రెడ్డి

పులివెందుల టౌన్: ఎందరో మహాత్ముల త్యాగఫలమే స్వతంత్ర దినమని వారిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ సతీష్‌రెడ్డి పేర్కొన్నారు. టీడీపీ కార్యాలయంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవాల్లో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాలను నేటి యువతరం మరచిపోకూడదన్నారు. వైఎస్ రాజారెడ్డి భవనం వద్ద మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డిల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జెండా ఆవిష్కరించి గాంధీజీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తాలూకా ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి జెండాను ఆవిష్కరించారు. బీజేపీ కార్యాలయంలో జిల్లా మాజీ అధ్యక్షుడు శశిభూషణ్‌రెడ్డి జండాను ఆవిష్కరించారు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎల్వీ ప్రసాద్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ అక్రంబాష, ఎంపీపీ కుళాయమ్మ, జడ్పీటీసీ వెంగముని ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. పులివెందుల సీఐ ప్రసాద్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాలను నిర్వహించారు డీఎస్పీ కార్యాలయంలో కూడా జెండాను ఎగురవేశారు. సబ్ జైల్ సూపరింటెండెంట్ కరీముల్లా ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఆర్టీఏ కార్యాలయంలో ఎంవీఐ ప్రసాద్ ఆధ్వర్యంలో జండా ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉర్దూ పాఠశాలలో ఎస్ఐ రవి జాతీయ పతాకాన్ని ఎగురవేసి మొక్కలు నాటారు. వెంకటప్ప మెమోరియల్ పాఠశాల, స్వామివివేకానంద పాఠశాల, నలంద, భాష్యం, ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ గోవిందరాజులు, విద్యుత్ శాఖ కార్యాలయంలో డీఈ నాగరాజు, ఈఆర్వో కార్యాలయంలో ఈఈ రవీంద్రప్రసాద్, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏఓ మధుసూధన్ రెడ్డి, ఏడీఏ కార్యాలయంలో, ఐసీడీఎస్, ప్రభుత్వ హాస్టళ్లలో జండాను ఎగురవేశారు. నల్లపురెడ్డిపల్లె జడ్పీ హైస్కూల్లో 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. పులివెందుల జూనియర్ సివిల్ జడ్జికోర్టు మెజిస్ట్రేట్ కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా చేశారు. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో అభివృద్ధి కమిటీ ఛైర్మన్ హేమాద్రిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ అశోక్‌కుమార్, డాక్టర్లు పాల్గొన్నారు.

వేంపల్లెలో...

వేంపల్లె: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో మువ్వన్నెల జండా రెపరెపలాడింది. ఎంపీడీఓ కార్యాలయం, వెలుగు కార్యాలయంలో జాతీయ జెండాను మండలాధ్యక్షుడు రవికుమార్‌రెడ్డి ఎగురవేశా రు. ఎంపీడీఓ వెంకటరమణయ్య, ఏపీఎం ఖాదర్‌వల్లి, ఎంపీటీసీ పాల్గొన్నారు. జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో జడ్పీటీసీ సభ్యుడు షబ్బీర్ వల్లి జాతీయ జండాను ఎగురవేశారు. హెచ్ఎం నారాయణ, వెంకటేశం శెట్టి పాల్గొన్నారు. వేంపల్లె పంచాయతీ కార్యాలయంలో సర్పంచు విష్ణువర్ధన్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. స్థానిక జడ్పీ ఉర్దూ హైస్కూల్ వేడుకల్లో పాల్గొన్నారు. ఉపసర్పంచు మునీర్, ఈఓ నాగభూషణంరెడ్డి, వార్డుసభ్యులు గౌస్ బాష, బిడాలమిట్ట వల్లి, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి శేషారెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక చైతన్య హైస్కూల్లో స్వాతంత్ర్యదినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి వేడుక నిర్వహించారు. గుర్రాలపై ఝాన్సీ లక్ష్మీభాయి, శివాజీ వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా అలరించాయి. పోలీస్‌స్టేషన్ లో ఎస్ఐలు నరేంద్రకుమార్, చలపతి జెండాను ఎగురవేయగా, లైబ్రరీలో లైబ్రేరియన్ అబ్దుల్ షకూర్, విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద డీఈ నాగరాజు, ఏడీఈ శ్రీకాంత్ , ఏఈ శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో స్వాత్రంత్ర దినోత్సవాలు జరిగాయి. శ్రీనివాస హైస్కూల్లో కరస్పాండెంట్ కేశవులు, రాఘవేంద్ర హైస్కూల్లో కరస్పాండెంట్ బోగరాజు, భారతి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వీరాంజనేయులు ఆధ్వర్యంలో జెండా వేడుక జరిగింది. లిటిల్ ఫ్లవర్ స్కూల్లో మాజీ జడ్పీటీసీ సభ్యులు డాక్టర్ బాష, స్వామి వివేకానంద హైస్కూల్లో కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి, దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి, అక్షర జూనియర్ కళాశాల కరస్పాండెంట్ భారతి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాలు జరిగాయి. ఆమ్‌ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో నాలుగు రోడ్ల కూడలిలో శాంతి కపోతాన్ని రంతుల్లా, బాబావల్లి ఎగురవేశారు. బీజేపీ నేతలు అంజన్ కుమార్, శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు.

ట్రిపుల్‌ఐటీలో....

ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్‌ఐటీల్లో స్వాతంత్ర్య దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్లు భగవన్నారాయణ, బసవరావు, మాజీ డైరెక్టర్ విశ్వనాథరెడ్డి, పరిపాలనా అధికారులు అమరేంద్రకుమార్ సంద్ర, మెహబూబ్ జిలాని ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. వ్యాసరచన, వకృత్వ, క్విజ్, డిబేట్ పోటీ విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. వేంపల్లె జడ్పీ బాలికల హైస్కూల్ విద్యార్థులు వంద అడుగుల జెండాతో ర్యాలీ నిర్వహించారు

కుమ్మరాంపల్లెలో...

కుమ్మరాంపల్లె ప్రాథమిక పాఠశాలలో మహిళల ఆధ్వర్యంలో జెండా వందనం జరిగింది. గ్రామ సర్పంచు కొండ్రెడ్డి భారతి భాస్కర్‌రెడ్డి, హెచ్ఎం కవిత, ఉపాధ్యాయురాలు రెడ్డిమాలతి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

సింహాద్రిపురంలో...

సింహాద్రిపురం: క్విట్ ఇండియా ఉద్యమం ప్రజలకు స్ఫూర్తి కావాలని ఉపసర్పంచు రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సింహాద్రిపురంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, పంచాయతీ కార్యాలయం, శ్రీవివేకానంద హైస్కూల్లో పతాకావిష్కరణగావించారు. హిమకుంట్ల జడ్పీ హైస్కూల్లో జడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి పతాకావిష్కరణ చేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో సర్పంచు లక్ష్మిపద్మజ, ఎంపీడీఓ కృష్ణమూర్తి జెండా వందనం చేశారు. బలపనూరు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో భరతమాత వేషధారణలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. రావులకొలను పాఠశాలలో విద్యార్థులకు నగదు బహుమతు లు పంపిణీ చేశారు. సింహాద్రిపురం జడ్పీ హైస్కూల్లో 2017లో 10లో టాపర్‌గా నిలిచిన కీర్తిరజితకు విశ్రాంత ఉపాధ్యాయుడు రవీంద్రనాథరెడ్డి నగదు బహుమతిని ప్రధానోపాధ్యాయుడు చిట్టిబాబు ద్వారా అందజేశారు. సింహాద్రిపురం అరబిందో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేరీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ చేశారు. వైకొత్తపల్లె ప్రాథమిక పాఠశాలలో బొమ్మిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేట్లు, ఫ్యాన్లు వితరణ చేశారు.

లింగాలలో...

లింగాల: లింగాల పోలీస్‌స్టేషన్ సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మెమెంటోలు ప్రదానం చేశారు. ఎస్ఐ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ లింగాల ఏఎస్ఐ విష్ణు మోహన్ రెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ ఇనయ్‌తుల్లా, కానిస్టేబుల్ రఫి, హోంగార్డు రమణ, ఏఆర్ కానిస్టేబుల్ పవన్ కు ఉత్తమ అవార్డులు లభించాయన్నారు. వీరికి తహసీల్దార్ ఖాసీం ఖాన్ మెమెంటోలు అందించారు. లింగాల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఖాసీంఖాన్ , ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ సుబ్బారెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జూనియర్ కళాశాల, వెలుగు కార్యాలయం, వ్యవసాయ కార్యాలయం, సొసైటీ, వెటర్నరీ హాస్పిటల్, మండల పాఠశాలల్లో, జెండాను ఎగురవేశారు.



జాతీయజెండా ఎగురవేస్తున్న సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డి

చక్రాయపేటలో...

చక్రాయపేట: మహనీయుల త్యాగాలతోనే మనకు స్వాతంత్ర్య లభించిందని, దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందని వక్తలు తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయం లో ఎంపీడీఓ విజయవమ్మ, తహసీల్దార్ కార్యాలయంలో డీటీ రెడ్డన్న, పోలీస్‌స్టేషన్ లో ఎస్ఐ గోవిందరెడ్డి, ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓ రవీంద్రనాయక్, పాఠశాలల వద్ద హెచ్ఎంలు వరలక్ష్మి, వెంకటేశ్వర్లు, భాస్కర్, బీసీ హాస్టల్ ఎదుట రఘురామరాజు, కస్తూర్బా పాఠశాల లో, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రంథాలయంలో బీజేపీ ఉపాధ్యక్షుడు రామచంద్రారెడ్డి జెండా ఆవిష్కరించారు.

వేములలో....

వేముల: స్వాతంత్ర్య దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఉషారాణి, ఎంపీడీఓ శివరాంప్రసాద్ రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చిన్నయ్య, పోలీస్‌స్టేషన్ లో ఎస్ఐ మధుసూధన్ రెడ్డి, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏఓ శ్రీవాణి, పీహెచ్ సీలో డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, ఎస్ఓ కెసిఎ పాఠశాలలో హెచ్ఎం సావిత్రమ్మ, ఏపీజీ బ్యాంకులో మేనేజర్ సుబ్బారావు, తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జండాను ఎగురవేశారు.



వేషధారణలతో గుర్రాలపై ర్యాలీగా చైతన్య హైస్కూల్ విద్యార్థులు, ట్రిపుల్‌ఐటీలో మాట్లాడుతున్న డైరెక్టర్లు, పోలీసుకు మెమెంటో అందిస్తున్న తహసీల్దార్, ఎస్ఐ, పులివెందుల వైఎస్ రాజారెడ్డి కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న వైఎస్ వివేకానందరెడ్డి, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న జడ్జి కిషోర్‌కుమార్, జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ సుబ్బారెడ్డి